# మనం

## అనంతపురం / శ్రీ సత్యసాయి జిల్లా

బుధవారం - 9 - జూలై - 2025 : పేజీలు 16


## పండ్ల మొక్కల పెంపకం పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోండి

○ ఈ పథకంతో రైతులు ఆర్థిక అభివృద్ధి సాధించవచ్చు ○ ఎంపి అంబికా లక్ష్మీనారాయణ



**గుత్తి జులై 8 మనం న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకంలో భాగంగా ప్రవేశపెట్టిన పండ్ల మొక్కల పెంపకం కార్యక్రమం రైతులు సద్వినియోగం చేసుకొని ఆర్థిక అభివృద్ధి సాధించాలని అనంతపురం పార్లమెంటు సభ్యుడు అంబికా లక్ష్మీనారాయణ కోరాడు. మంగళవారం గుత్తి మండల పరిధిలోని కరిడికొండ గ్రామంలో

మిగతా 2లో

# రూ.10 కోట్లు మింగిన పాల్ నాయక్

- ✦ పోలీసులకు ఫిర్యాదులు వెళ్లకుండా లోలోపల బాధితులతో కాళ్ళ బేరం
- ✦ జైలుకెళ్ళి బెయిల్ పై వస్తానని చట్టాలపై నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తున్న రైల్వే బుకింగ్ ఆఫీసర్ పాల్ నాయక్
- ✦ మీటింగులు పెట్టుకుని మనంపై విషం కక్కుతున్న మెటాఫోర్స్ బ్యాచ్

*మెటాఫోర్స్ పేరుతో మోసాలకు పాల్పడుతున్న వ్యక్తులు బయటపడడం కోసం గుమికూడుతున్నారు. తప్పులను కప్పిపుచ్చుకోవడానికి 'మనం' పై విషం కక్కుతున్నారు. తనకు సంబంధమే లేదు, తాను కాయిన్స్ మాత్రమే కానిపెట్టుకున్నానని 'మనం'తో చెప్పిన ఈనయుతుల్లా మెటాఫోర్స్ సభ్యులకు దిశా నిర్దేశం చేసిన రికార్డింగ్ ఒకటి మంగళవారం బయటకు వచ్చింది. ఇదిలా ఉండగా గుంతకల్లులో రైల్వే బుకింగ్ ఆఫీసర్‌గా పని చేస్తున్న పాల్ నాయక్ దాదాపు పది కోట్లు మింగేసినట్లు మంగళవారం ఆరోపణలు బయటికి వచ్చాయి. ఇంత పెద్ద మొత్తం మింగేసిన ఆయన జైలుకైనా వెళ్లడానికి సిద్ధంగా ఉన్నానని పరోక్షంగా తప్పును ఒప్పుకున్నట్లు సమాచారం.*

**అనంతపురం జులై 8 మనంన్యూస్ :** గుంతకల్లులోరైల్వేబుకింగ్ ఆఫీసర్ గా పని చేస్తున్న పాల్ నాయక్ దాదాపు పది కోట్ల రూపాయలు మింగేసినట్లు తెలిసింది. మింగేసిన ఈ సొమ్ములో మరి కొంతమందికి వాటా ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. రైల్వే బుకింగ్ ఆఫీసర్ గా పని చేస్తున్న పాల్ నాయక్ అతని బృందం పెద్ద ఎత్తున మెటా ఫోర్స్ చెప్పి ప్రజలను దోచుకుంటుంది. ఈ ముఠా కసాపురం రోడ్డులో ఒక కార్యాలయాన్ని ఏర్పాటు చేసి అందులో మోటివేషన్ క్లాసెస్ పేరుతో నిరుద్యోగులను ఆకర్షిస్తుంది. పాల్ నాయక్ తో పాటు రైల్వే ఉద్యోగులు వసంత కుమార్, ఎర్రిస్వామి మెటా ఫోర్స్ పేరుతో

మిగతా 2లో



## వైయస్సార్ మానస పుత్రిక ఆరోగ్య శ్రీ, 108 పథకాలు

➲ వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి
➲ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో

108, 104 సిబ్బందికి దుస్తులు పంపిణీ



**అనంతపురం, జులై 08 మనంన్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, దివంగత నేత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకుని నగరంలోని ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి, జిల్లా టాస్క్ ఫోర్స్ సభ్యులు రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో 108, 104 సిబ్బందికి దుస్తుల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమానికిముఖ్యఅతిథిగా వైసీపీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి హాజరై దుస్తులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే, జిల్లా అధ్యక్షులు అనంత వెంకట్రామిరెడ్డి మాట్లాడుతూ.. వైయస్ రాజశేఖర్ రెడ్డి ఆలోచనలో మెదిలిన ఒక మహత్తరమైన కార్యక్రమమే ఆరోగ్య శ్రీ పథకం అన్నారు. పేదవాడు గుండె పదిలంగా ఉండడానికి,

మిగతా 2లో

## కొత్త చెరువు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి



**కొత్త చెరువు జులై 08 మనంన్యూస్ :** పుట్టపర్తి నియోజకవర్గం కొత్తచెరువు మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన మెగా పేరెంట్స్ టీచర్స్ సమావేశానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు ప్రత్యేకంగా విచ్చేస్తున్న సందర్భంగా ఈ పర్యటనను విజయవంతం చేయాలని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి నియోజకవర్గ ప్రజలకు పిలుపు నిచ్చారు. ముఖ్యమంత్రి పర్యటన

మిగతా 2లో



# నిషేధిత భూమి.. యథేచ్ఛగా రిజిస్ట్రేషన్

⇨ కాసులకు కక్కుర్తి పడిన అధికారులు ⇨ కాపాడేందుకు ప్రయత్నించిన తహసిల్దార్‌కు పెద్ద మొత్తంలో ముడుపులు

**అనంతపురం జులై 8 మనంన్యూస్ :** గుత్తిమండలం కరిడికొండ రెవెన్యూ పరిధిలో సర్వే నెంబర్ 138లో రెవిన్యూ రికార్డుల ప్రకారం నిషేధిత భూమి ఉంది. ఈ సర్వే నెంబర్ లో దాదాపు50సంవత్సరాలక్రితం బలహీన వర్గాలకు ప్రభుత్వం భూమి పంపిణీ చేసింది. ఈ నిషేధిత భూమినిగుత్తికిచెందిన ఒక వ్యాపారి గతంలోకొనుగోలుచేశాడు.ఆ వ్యాపారి నుంచి ముడుపులు తీసుకున్న అప్పటి సబ్ రిజిస్టర్ నిషేధిత భూమిని రిజిస్ట్రేషన్ చేశాడు. ఈ రిజిస్ట్రేషన్ ను రద్దు చేయాలని ఇటీవల గుత్తి నుంచి బదిలీపై వెళ్లిన తాసిల్దార్ కు ఫిర్యాదులు అందాయి. ప్రభుత్వం పంపిణీ చేసిన భూమిని మొదటి విడత విక్రయిస్తే తిరిగి ప్రభుత్వం నుంచి భూమి పొందిన వారికే అప్పగించాల్సి ఉండగా తహసిల్దార్ ఈ భూమిని కొనుగోలు చేసిన వారికి అనుకూలంగా వ్యవహరించాడు. కొనుగోలు చేసిన వ్యక్తులకు నోటీసులు అందించి జాగ్రత్త ఇప్పుడు ఎందుకు అవకాశం కల్పించాడు. ఈ విధంగా చేసినందుకుగాను తహసిల్దార్ కు పెద్ద మొత్తంలో ముడుపులు అందినట్లు తెలిసింది. సబ్ రిజిస్టర్ కూడా ఈ భూమి రిజిస్ట్రేషన్ చేసినందుకు పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకున్నట్లు సమాచారం. ప్రభుత్వం బలహీన వర్గాలకు అందించిన భూమిని అగ్రవర్ణాలకు చెందిన వ్యక్తులు కొనుగోలు చేయకుండా చూడాలని పలువురు డిమాండ్ చేస్తున్నారు.ఈ రిజిస్ట్రేషన్ చెల్లకుండా తిరిగి ప్రభుత్వం ద్వారా భూమి పొందిన వారికే భూమ్మీద దక్కే విధంగా చేయాలని కోరుతున్నారు. నిషేధిత భూమిని రిజిస్ట్రేషన్ చేసిన

మిగతా 2లో



గుత్తి మండలం కరిడికొండ రెవిన్యూలోని నిషేధిత భూమిని గతంలో పని చేసిన సబ్ రిజిస్టర్ రిజిస్ట్రేషన్ చేసిన విషయం ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. రిజిస్ట్రేషన్ చేయకూడని ఈ భూమిని రిజిస్ట్రేషన్ చేసినందుకు గత రిజిస్ట్రార్కు పెద్ద ఎత్తున ముడుపులు అందినట్లు సమాచారం. అయితే ఇటీవల గుత్తి నుంచి బదిలీపై వెళ్లిన తహశీల్దార్ హయాంలో ఈ మెసేజ్ తో భూమిపై ఫిర్యాదులు అందాయి. ఫిర్యాదుల మేరకు తగిన చర్యలు తీసుకోవాల్సిన తహసిల్దార్ భూమిని కొనుగోలు చేసిన వ్యక్తులతో పెద్ద మొత్తంలో ముడుపులు తీసుకుని కొనుగోలుదారులకు అనుకూలంగా వ్యవహరించినట్లు సమాచారం.

# నిషేధిత భూమి.. యథేచ్ఛగా రిజిస్ట్రేషన్

గత సబ్ రిజిస్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. పేదల భూములను కొనుగోలు చేసిన వ్యక్తులకు తగిన గుణపాఠం జరగాలంటే ప్రభుత్వం ఈ భూమిని తిరిగి లబ్ధిదారులకే ఇవ్వాలని కొందరు డిమాండ్ చేస్తున్నారు. కొనుగోలుదారులకు అనుకూలంగా వ్యవహరించిన అధికారులపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# రూ.10 కోట్లు మింగిన పాల్ నాయక్

గుంతకల్లు తోపాటు పరిసర గ్రామాల వేల మందిని మెటా ఫోర్స్ పేరుతో మోసగించి దోచుకున్నారు. వీరితోపాటు సురేష్, శ్రీధర్ కూడా పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారు. గుత్తి, గుంతకల్లు, ఉరవకొండ, బళ్లారి ప్రాంతాల్లో పాల్ నాయక్ పెద్ద ఎత్తున మోసాలకు పాల్పడినట్లు తెలిసింది. మనం కథనంతో ముఠా మోసాలు వెలుగులోకి రావడంతో ముఠా సభ్యులంతా ఒకటయ్యారు. మీటింగులు పెట్టుకుని ఏ విధంగా బయటపడాలనే దానిపై ఆలోచనచేస్తున్నారు. మనం పై అసత్య ఆరోపణలు చేసి విషం కక్కుతున్నారు. వీరి వాయిస్ రికార్డింగ్ ఒకటి మంగళవారం బయటకు వచ్చింది. ఇప్పటివరకు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేయలేదు, తమకు ఏమి కాదు అనే ధీమా ముఠా సభ్యుల వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా గుంతకల్లుకు చెందిన పాల్ నాయక్ పోలీసులకు ఫిర్యాదులు వెళ్లకుండా బాధితులతోమంతనాలుసాగిస్తున్నట్లుసమాచారం. తాను జైలుకు వెళ్లడానికైనా సిద్ధంగా ఉన్నానని పాల్ నాయక్ ప్రచారం చేసుకుంటున్నట్లు తెలిసింది.

# కొత్త చెరువు ముఖ్యమంత్రి చంద్రబాబు పర్యటనను విజయవంతం చేయండి

సందర్భంగా జిల్లా కలెక్టర్ టీఎస్ చేతన్ , జిల్లా ఎస్పీ రత్న , మాజీమంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలిసి కొత్తచెరువు ప్రభుత్వం జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు.కొత్తచెరువు ప్రభుత్వ బాలురు ,ప్రభుత్వ బాలికల పాఠశాల , జూనియర్ కళాశాల , డిగ్రీ కళాశాలలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జులై 11న నిర్వహించే మెగా పేరెంట్స్ సమావేశాన్ని విజయవంతం చేసే విధంగా కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు సహకరించాలని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. ఈ సమావేశానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మాత్రమే హాజరుకావాలని కోరారు. ఇందుకు నియోజకవర్గంలోని కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత తొలిసారిగా కొత్తచెరువు ప్రాంతానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గారికి రాష్ట్ర విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ బాబు గారికి ఘనంగా స్వాగతం పలకాలనీ నియోజకవర్గ ప్రజలకు పిలుపునిచ్చారు. కొత్త చెరువు ప్రభుత్వ జూనియర్ కళాశాల డిగ్రీ కళాశాల మైదానంలో నిర్వహించే మెగా పేరెంట్స్ సమావేశానికి విద్యార్థులు తల్లిదండ్రులు ఉపాధ్యాయులు మాత్రమే హాజరుకావాలని కోరారు . మన నియోజకవర్గానికి విచ్చేస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు , రాష్ట్ర మంత్రి నారా లోకేష్ కు భారీ ఎత్తున ప్రజలు తరలివచ్చి నీరాజనాలు పలుకుదామని మాజీ మంత్రి పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి చంద్రబాబు , మంత్రి నారా లోకేష్ బాబు ను కలవాలని ఎంతోమంది కార్యకర్తలు అభిమానులు కోరుతున్నారని , అయితే ప్రభుత్వపరంగా ఇది విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులతో నిర్వహించే కార్యక్రమని అందుకు నియోజకవర్గంలోని టిడిపి బిజెపి జనసేన కార్యకర్తలు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. పార్టీ అధినేత చంద్రబాబును మరియు జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ బాబు ప్రత్యేకంగా కలిసేందుకు మరోసారి ఆహ్వానిస్తామని అందుకు ప్రతి ఒక్కరు సహకరించాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి కార్యకర్తలను ప్రత్యేకంగా కోరారు.

# ఎర్రగుంటలో ఘనంగా పీర్ల పండుగ వేడుకలు

**పెనుగొండ /పరిగి జులై 08 (మనం న్యూస్)** : శ్రీ సత్య సాయి జిల్లా పెనుగొండ నియోజకవర్గం ఎర్రగుంట గ్రామంలో కులమతాలకతీతంగా ఆఖరి రోజు పీర్ల పండుగను ఘనంగా జరుపుకున్నారు. ప్రతి సంవత్సరం లాగే జరిగే విధంగా ఈ సంవత్సరం కూడా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఆఖరి దినం కావడంతో ఎంతో భక్తి శ్రద్ధలతో పిర్లను గ్రామ వీధుల గుండా ఊరేగింపుచేశారు.తప్పెట్లకుఅడుగులుకలిపినయువకులు, ఎంతో ఉత్సాహంగా పాల్గొన్న యువత, తిలకించడానికి భారీగా తరలివచ్చిన ప్రజలు. చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద ఎత్తున భక్తులు తిలకించడానికి వచ్చి తమ భక్తిని చాటుకున్నారు.భక్తితో పీర్లను మోసుకుంటూ అగ్నిగుండంలో నడుస్తూ భక్తులుభక్తినిచాటుకున్నారు, ఈ కార్యక్రమంలో కుల మతాలకతీతంగా గ్రామ ప్రజలు, రాజకీయ పార్టీలకతీతంగా నాయకులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# పండ్ల మొక్కల పెంపకం పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోండి

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా ఏర్పాటు చేసిన పండ్ల మొక్కలు నాటే కార్యక్రమంలో ఎంపీ ముఖ్యఅతిథిగా పాల్గొన్నాడు. ఈయనతోపాటు కార్యక్రమానికి అనంతపురం జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వెంకట శివుడు, గుమ్మనూరు ఈశ్వర్ లు పాల్గొన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ఒకేరోజు లక్షలాది ఎకరాల్లో ఉద్యానవనాలు ఏర్పాటు చేయడం, దాదాపు లక్ష మంది ఉపాధి హామీ కూలీలు పాల్గొనడం ఎంతో గర్వకారణంగా ఉందని, ఈ పథకం ద్వారా ఇప్పటివరకు రాష్ట్రవ్యాప్తంగా 42 లక్షల పని దినాలు కల్పించగలిగామని, ప్రతి రైతన్నకు ఎకరానికి రూ.90,000 నుండి రూ.1,10,000 వరకు విలువైన పండ్ల మొక్కల వనరులు లభిస్తున్నాయని,ఎన్డీయే కూటమి ప్రభుత్వం కేంద్రంలో, రాష్ట్రంలో ఉన్నది కనుక ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు



నాయకత్వంలో కేంద్రం నుండి సమర్థవంతమైన సహకారం అందిస్తూ, అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని తెలియజేశాడు. హంద్రీ–నీవా ప్రాజెక్ట్ అభివృద్ధికి రూ.3,800 కోట్లు మంజూరు చేయడం ద్వారా అనంతపురం జిల్లా తాగునీటి, సాగునీటి అవసరాలు తీర్చే దిశగా ముందడుగులు వేస్తున్నామని, డ్రిప్ ఇరిగేషన్ వ్యవస్థలో దేశంలో రెండో స్థానంలో నిలిచిన అనంతపురం జిల్లా, ఇప్పుడు హార్టికల్చర్‌లో రాష్ట్రానికి గర్వకారణంగా నిలుస్తోంది. అరటి వంటి పండ్లను విదేశాలకు ఎగుమతి చేసే స్థాయికి చేరుకున్నాం. రాబోయే రోజుల్లో మిగతా పంటలను కూడా అంతర్జాతీయ మార్కెట్లకు తీసుకెళ్లేలా ప్రణాళికలు రూపొందిస్తున్నాం.ప్రతి రైతన్నకు వృద్ధి,ఆదాయం లక్ష్యంగా పనిచేస్తున్న తెలుగుదేశం ప్రభుత్వం, మామిడి రైతులకు కనీస మద్దతు ధరగారూ.4ఇవ్వడంద్వారారైతులపక్షాన నిలిచింది. మన అనంతపురాన్ని హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దడమే మా లక్ష్యం. ఇది కేవలం నినాదం కాదు,రైతన్నలతోకలిసినడిచే ప్రగతిపథం అన్నాడు. అనంతరం శ్రీ లక్ష్మి నరసింహా స్వామి దేవస్థానం లో స్వామి వారిని దర్శించుకోవడం జరిగింది.

# వైయస్సార్ మానస పుత్రిక ఆరోగ్య శ్రీ, 108 పథకాలు

పేదవాళ్ల ఆర్థిక సామాజిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని పెద్ద పెద్ద జబ్బులు వస్తే ఆర్థికంగా చితికిపోతారని గుర్తించి ఒక డాక్టర్‌గా.. ఒక ముఖ్యమంత్రిగా ఈ పథకాన్ని ప్రవేశపెట్టారన్నారు. యావత్ దేశాన్ని ఒక్కసారి ఆలోచింపజేసిన వ్యక్తి వైయస్సార్ అన్నారు. ఆయన పెట్టిన 108, ఆరోగ్యశ్రీ సంస్థలలో పనిచేస్తున్న సిబ్బందికి మహానేత వైఎస్ఆర్ జయంతిని పురస్కరించుకొని దుస్తులు పంపిణీ చేయడం సంతోషకరమంటూ.. రమేష్ గౌడ్‌ను అభినందించారు.

**కుయ్.. కుయ్..అంటే, ఇప్పటికీ గుర్తొచ్చేది రాజన్న : రమేష్ గౌడ్**

ప్రమాదంలో గాయపడిన వారిని.. అత్యవసర వైద్యం అవసరమైన వారిని ఆసుపత్రులకు తరలించేలా 108 అంబులెన్స్ సర్వీస్‌ను దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖరరెడ్డి తీసుకొచ్చార



న్నారు. ఎక్కడ 108 వాహనం కుయ్.. కుయ్.. అంటూ వెళ్లినా ప్రతి ఒక్కరికీ గుర్తొచ్చేది మహానేత రాజన్నే అని వైయస్సార్ రాష్ట్ర కార్యదర్శి బిసి టాస్క్ ఫోర్స్ సభ్యులు రమేష్ గౌడ్ కొనియాడారు. అదేవిధంగా పేదరికంతో ఏ ఒక్కరూ ఉన్నత చదువులకు దూరం కాకూడదనే ఫీజు రీఎంబర్స్‌మెంట్ పథకాన్ని రూపకల్పన చేశారన్నారు. దీంతో లక్షలాది నిరుపేద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీతో పాటు ఆర్థిక ఇబ్బందులకు సతమతమవుతున్న అగ్రవర్ణ విద్యార్థులు సైతం ఉన్నత చదువులు చదివి దేశ విదేశాల్లో ఉద్యోగాలు చేస్తుడడం వైఎస్ఆర్ చలువేనన్నారు. కరవుకు నిలయమైన అనంతపురం ఉమ్మడి జిల్లాలోని రైతాంగానికి భరోసా కల్పిస్తూ.. హంద్రీనీవా కాలువ ద్వారా సాగు, తాగునీరు అందించిన ఘనత వైఎస్ఆర్ దేనన్నారు. కష్టాల కడలిలో ఉన్న రైతులకు రుణమాఫీ, ఉచిత విద్యుత్ పథకాలతో బాసటగా నిలిచిన వ్యక్తి వైఎస్ఆర్ అని గుర్తు చేశారు. కార్యక్రమంలో వైసీపీ సీనియర్ నాయకులు అనంత చంద్రారెడ్డి, మేయర్ మహమ్మద్ వసీం, డిప్యూటి మేయర్ వాసంతి సాహిత్య, రాష్ట్ర రజక కార్పొరేషన్ మాజీ చైర్మన్ మీసాల రంగన్న, నగర పార్టీ అధ్యక్షుడు చింతా సోమశేఖర్ రెడ్డి, జిల్లా అనుబంధ సంఘాల అధ్యక్షులు శ్రీదేవి, ఎద్దుల అమర్నాథ్ రెడ్డి, రాష్ట్ర అనుబంధ విభాగాల నాయకులు కృష్ణవేణి, నాయకులు హిద్దు, నరేంద్ర, లబ్బే రాఘవ, బెస్త వెంకటేశ్‌తోపాటు పార్టీ శ్రేణులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# చంద్రబాబు బాబు పాలనలో రాష్ట్ర ప్రజలందరు సంతోషంగా వున్నారు

## అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ



**గుత్తి రూరల్ జులై 08 (మనం న్యూస్)** : సుపరిపాలనలో తొలి అడుగు ఏడవ రోజు మంగళవారం గుంతకల్లు నియోజకవర్గం గుత్తి పట్టణం లోని 12,13 వ వార్డుల నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా జిల్లా అధ్యక్షులు వెంకటశివుడు యాదవ్, అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ,గుంతకల్లు నియోజకవర్గం శాసన సభ్యులు గుమ్మనూరు జయరాం తనయుడు యువనేత పామిడి, గుత్తి ఇంచార్జ్ గుమ్మనూరు ఈశ్వర్ హాజరవడం జరిగింది. ఈసందర్భంగా ముగ్గురు నాయకులు ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం ఇప్పటివరకు అమలు పరచిన సంక్షేమ పథకాలను వార్డు ప్రజలకు వివరించారు. చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి అయ్యాక 3ఉచిత గ్యాస్ సిలిండర్లు, తల్లికి వందనం, వృద్ధులకు పెన్షన్స్ వంటివి క్రమం తప్పకుండ ఇచ్చారని నాయకులు తెలిపారు.తల్లికి వందనం పథకం ద్వారా ఇంట్లో ఎంతమంది చదివే పిల్లలు ఉంటే అంతమందికి వారి తల్లుల ఖాతాలో డబ్బులు జమ చేసారని తెలిపారు. చంద్రబాబు నాయుడు పాలనలో అన్ని కులాలకు అన్ని మతాలకు, పార్టీ లకు అతీతంగా సంక్షేమ పథకాలు అందిస్తున్నారని కాబట్టి మళ్ళీ ఆయన్ని ప్రజలు ఆశీర్వదించాలని ఈసందర్భంగా నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో గుత్తి పట్టణ టిడిపి అధ్యక్షుడు ఎం.కే చౌదరి, డాక్టర్ హిమబిందు, నాయి బ్రాహ్మణ అధ్యక్షుడు రామకృష్ణ, చికెన్ సీనా, పవన్, మాజీ కౌన్సిలర్ కళ్యాణి, జక్కలచెరువు ప్రతాప్, శ్రీకాంత్ చౌదరి, తొండపాడు మద్దిలేటి, అనగానదొడ్డి తిమ్మప్ప, రామకృష్ణ, మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# డ్రగ్స్ జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దు

## జిల్లా వ్యాప్తంగా పోలీసుల సూచనలు – ప్రభుత్వ కళాశాలలు, పాఠశాలల్లో డ్రగ్స్ వాడకం దుష్పరిణామాలపై అవగాహన సదస్సులు



**అనంతపురం జులై 08 మనంన్యూస్ప్రతినిధి :** డ్రగ్స్ జోలికెళ్లి జీవితాలు నాశనం చేసుకోవద్దని విద్యార్థులకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న పలు ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల్లో డ్రగ్స్ వాడకం, వాటి దుష్పరిణామాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈసందర్భంగా ఆయా పోలీసు అధికారులు మాట్లాడుతూ చాలా మంది తెలియకుండానే డ్రగ్స్‌కు బానిసలుగా మారుతుండటం మనం చూస్తున్నామన్నారు. డ్రగ్స్ వాడకం వల్ల ఎన్నో అనారోగ్య సమస్యలు తలెత్తి చివరకు జీవితమే లేకుండా చేస్తాయన్నారు. డ్రగ్స్ నియంత్రణపై ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. సమాజంలో ఉన్న డ్రగ్స్ మాఫియాను నిర్మూలించడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. డ్రగ్స్ పై ప్రత్యేక నిఘా కొనసాగుతోందని, పట్టుబడినా, సంబంధమున్నా ఎంతటి వారినైనా వదిలి పెట్టేదిలేదన్నారు. కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలల సిబ్బంది, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.



# ఏడాది కాలంలోనే రూ.118 కోట్లతో నగరంలో అభివృద్ధి పనులు చేశాం

– ఇంకా నాలుగేళ్లలో మరింత అభివృద్ధి చేసి చూపిస్తాం – సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో అనంత ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్



**అనంతపురం, జులై 08 మనంన్యూస్‌ప్రతినిధి :** తొలి ఏడాదిలోనే అనంతపురం అర్బన్ నియోజక వర్గంలో 118 కోట్లతో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. నగరంలోని 27వ డివిజన్ పరిధిలో అశోక్ నగర్ లో ఆయన మంగళవారం సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ముందస్తు సమాచారం ఇవ్వకుండా, ఆకస్మికంగా ఆయన నేరుగా స్థానిక నాయకులు నిర్వహిస్తున్న ఇంటింటికీ టీడీపీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారితో కలిసి ఇంటింటికి వెళుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. కాలనీలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కూడా తెలుసుకున్నారు. ప్రజల నుంచి ఎమ్మెల్యే దగ్గుపాటికి మంచి స్పందన కనిపించింది. సంక్షేమ పథకాలపై కూడా హర్షం వ్యక్తమైంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ ఏడాది కాలంలోనే ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ముందుకు సాగుతున్నామన్నారు. ఏపీకి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఒక బ్రాండ్ అని ఆయనపై నమ్మకంతోనే లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వస్తున్నాయన్నారు. మంత్రి నారా లోకేష్ దావోస్ పర్యటన తర్వాత 9.50 లక్షల కోట్ల రూపాయల పెట్టుబడులు వచ్చాయన్నారు. 8.5లక్షల ఉద్యోగాలు వచ్చాయన్నారు. గత ఐదేళ్లలో రాజధాని ఏది అంటే చెప్పుకునే పరిస్థితి కూడా లేకుండా చేశారన్నారు. కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు వచ్చిన తర్వాత అమరావతి వేగం పుంజుకుందని 2029కల్లా రాజధాని పూర్తి చేస్తారన్నారు. అలాగే పోలవరం పనులు కూడా 2027 కు పూర్తిచేసే విధంగా ముందుకు సాగుతున్నారన్నారు. అనంతపురం జిల్లాలో గతంలో కియా పరిశ్రమ రావడం వల్ల.. దాని అనుబంధంగా పెద్ద ఎత్తున ఆటోమొబైల్ పరిశ్రమలు వచ్చాయన్నారు. ఇప్పుడు సోలార్, ఇతర రంగాల్లో కూడా పెద్ద ఎత్తున పెట్టుబడులు వస్తున్నాయని దగ్గుపాటి అన్నారు. ఒక అనంతపురం జిల్లాకే పదివేల కోట్ల రూపాయలు పెట్టుబడులు వచ్చే అవకాశం ఉందన్నారు. హంద్రీనీవా ప్రాజెక్టు గతంలో 1800 క్యూసెక్కులు ఉండగా 3500 క్యూసెక్కులకు పెంచుతున్నారన్నారు. జిల్లాలో సాగు, తాగునీటి సమస్య తీర్చే



విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిధులు కేటాయించారని ఎమ్మెల్యే అన్నారు. నగరంలో 750 కోట్లతో అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణం చేస్తామన్నారు. నడిమి వంక, మరువ వంక ప్రొటెక్షన్ వాల్స్ నిర్మాణం కూడా రు.90 కోట్లతో చేపట్టినట్లు తెలిపారు. అక్టోబర్ 2 నాటికి డంపింగ్ యార్డ్ ను నగరానికి దూరంగా తరలిస్తామన్నారు. అలాగే ప్రస్తుతం ఉన్న డంపింగ్ యార్డ్ లో చెత్త లేకుండా చేస్తామని స్పష్టం చేశారు. 10 నుంచి 15ఏళ్లుగా ఉన్న రోడ్ల సమస్యకు కూడా పరిష్కారం చూపించమన్నారు. తొలి ఏడాదిలోనే ఇంత అభివృద్ధి జరిగితే వచ్చే నాలుగేళ్లలో ముఖ్యమంత్రి చంద్రబాబు సహకారంతో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని దగ్గుపాటి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడు సోమిశెట్టి వెంకటేశ్వర్లు, నియోజకవర్గం పరిశీలకులు లక్ష్మీనారాయణ, 27వ డివిజన్ ఇంచార్జ్ సరిపూటి శ్రీకాంత్, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఈ రహదారిలో బస్సు ప్రయాణానికి విసుగెత్తిపోతున్న ప్రజలు

నాలుగు కిలోమీటర్లు, 25 నిమిషాలు బస్సు ప్రయాణం



**కుందుర్పి,జూలై 08,మనంన్యూస్:** మండల పరిధిలోని నిజవల్లి, మలయానూర్ ప్రధాన రహదారి సుమారు నాలుగు కిలోమీటర్లు ఉంటుంది. నిజవల్లి నుంచి వెళ్లే ప్రతి బస్సు కూడా ఈ రహదారిగుండనే ప్రయాణించాలా అయితే ఈ రహదారికి ఇప్పటివరకు ఒక్కసారి కూడా తారు రోడ్డు వేయలేదు. మట్టి రోడ్డుమీదనే బస్సులు ప్రయాణిస్తాయి. ఈ రోడ్డు చినుకు పడితే మొత్తం చిత్తడిగా మారిపోతుంది. ఈ రోడ్డు బురద బురదగా మారితే బస్సులు నిజవల్లి గ్రామానికి బంద్ అవుతాయి. నాలుగు కిలోమీటర్ల ఈ రహదారిలో బస్సు ప్రయాణానికి సుమారు 25 నిమిషాల సమయం పడుతుంది. దీనికి కారణం రోడ్డుమొత్తంగుంతలమయం,ఇప్పటివరకురకరకాలప్రభుత్వాలు మారినప్పటికీను ఈ నిజవల్లి ప్రధాన రహదారికి తారు రోడ్డు మోక్షం జరగలేదు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు పర్యవేక్షణ చేసి ఈ నిజవల్లి ప్రధాన రహదారికి తారు రోడ్డు వేయాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# అపర భగీరథుడు డాక్టర్ వైయస్ఆర్

డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రి సాకే శైలజనాథ్



**శింగనమల జులై 8 మనం న్యూస్ :** శింగనమల మండల కేంద్రంలోని వైయస్సార్ సర్కిల్ నందు దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్‌రెడ్డి 76వజయంతివేడుకలను మహానేత విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించిన మాజీ మంత్రి సాకే శైలజనాథ్ అనంతరం కేక్ కట్ చేసి జయంతి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన మాట్లాడుతూ బడుగు బలహీన మైనారిటీ వర్గాల ఆశాజ్యోతి పేదల పాలిట పెన్నిధి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజాశేఖర్ రెడ్డి అని కొనియాడారు,మహానేత వైయస్ఆర్ ఆశయ సాధన కోసం ఆయన కుమారుడు జగన్మోహన్ రెడ్డి స్థాపించిన వైసిపి పార్టీ మాజీ మంత్రి సాకే శైలజనాథ్ ఆధ్వర్యంలో స్వర్గీయ వైయస్సార్ కు నివాళులర్పించడంజరిగింది.వైయస్సార్ ప్రవేశపెట్టిన అనేక సంక్షేమ పథకాలు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇప్పటికీ కొనసాగించడం జరుగుతుందని అన్నారు.ప్రతి ఒక్కరూ ఆయనను ఆదర్శంగా తీసుకోవాలన్నారు రాజన్న కలలను సాకార దిశగా జగన్‌ముఖ్యమంత్రి చేసేవిధంగా పార్టీ నాయకులు, కార్యకర్తలుకృషిచేయాలనికోరారు.వైసీపీ అభివృద్ధికి పాటుపడుతున్న నాయకులకు కార్యకర్తలకు అభినందనలు తెలియజేశారు. నియోజకవర్గంలోని పార్టీకార్యకర్తల కు, నాయకులకు ఏ కష్టమొచ్చినా అండగా ఉంటానని హామీ ఇచ్చారు, అనంతరం ప్రభుత్వ హాస్పిటల్ నందు వృద్ధులకు బ్రెడ్ పండ్లు అందజేశారు.ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి తరిమెల వంశి గోకుల్ రెడ్డి , మండల మాజీ సహకార బ్యాంకు చైర్మన్ బొమ్మన శ్రీరాంరెడ్డి , జెడ్పిటిసి సభ్యులు కంచిరెడ్డి భాస్కర్‌రెడ్డి,మండలకన్వీనర్‌పూలప్రసాద్, అంజలిరెడ్డి, ఎన్వి నారాయణ ఎం బంగారు అలీ భాష వీరాంజనేయులు, చాగంటి గురుమూర్తి రెడ్డి గొల్ల రెడ్డి శెట్టిపల్లి నరసింహారెడ్డి రాధాకృష్ణారెడ్డి నాగవర్ధన్‌రెడ్డినరసింహులుయాదవ్ మహిళా నాయకురాలుశకుంతలమ్మ,శివమ్మ,సర్పంచులు ఎంపీటీసీలు, వైఎస్ఆర్సిపి ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు,అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు



# జమ్ములబండలో ఘనంగా డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు

– వైసీపీ మండల ప్రధాన కార్యదర్శి పాండురంగప్ప



**గుడిబండ,జులై 08,మనంన్యూస్:** గుడిబండ మండలం,పంచాయతీ కేంద్రమైన జమ్ములబండలో మంగళవారం దివంగత మహానేత,అపార భగీరథుడు,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు గుడి బండ మండలం వైఎస్ఆర్సీపీ ప్రధాన కార్యదర్శి పాండురంగప్ప తెలిపారు. ప్రధాన కార్యదర్శి పాండు ఆధ్వర్యంలో వైసీపీ శ్రేణులు జమ్ములబండ వైఎస్ఆర్ సర్కిల్‌లో గల రాజన్న విగ్రహంనకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.కేక్ కట్ చేసి ప్రజలకు స్వీట్లు పంచి పెట్టారు.ఈ సందర్బంగా పాండు మాట్లాడుతూ రైతన్నలకు ఉచిత విద్యుత్, రైతు రుణమాఫీ, రాజీవ్ ఆరోగ్యశ్రీ,పీజు రిమెంబర్స్ మెంట్ తదితర ఎన్నో సంక్షేమ పథకాలతో పేదల గుండెల్లో గూడు కట్టుకున్న మరణం లేని మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలని అయన కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ డీలర్ పుట్టలింగప్ప,నాయకులు ఈరన్న,నాగరాజు, నాగభూషణ తదితరులు,కార్యకర్తలు, అభిమానులు ప్రజలు పాల్గొన్నారు.

# కష్టజీవులకు నూతన వస్త్రాలతో సత్కారం

– మంచి మనసు చాటుకున్న జనసేన పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు లాయర్ కుంటిమద్దిరెడ్డి వారి జయరాం రెడ్డి



**అనంతపురం జూలై 8 మనం న్యూస్ :** అనంతపురం ఉమ్మడి జిల్లా రామగిరి మండలం కుంటిమద్ది లో జనసేన పార్టీ అనంతరం జిల్లా ఉపాధ్యక్షుడు లాయర్ కుంటిమద్ది రెడ్డి వారి జయరాం రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో 25 రోజుల నుండి అల్లనేరేడు హార్వెస్టింగ్ చేసిన వ్యవసాయ కూలీలకు మంగళవారం నూతన వస్త్రాలు పసుపు కుంకుమతో ఘనంగా సత్కరించారు. కష్టజీవులను ఆత్మీయులుగా భావించి లాయర్ కుంటిమద్ది రెడ్డి వారిజయరాం రెడ్డి, ఆయన సోదరుడు కుంటిమద్ది రెడ్డివారి శివారెడ్డి, ఆయన కుమారుడు రెడ్డివారి లిఖిత్ ఠాగూర్ ఈ కార్యక్రమాన్ని సహృదయంతో ఏర్పాటు చేశారు. వీరు సత్కారాన్ని స్వీకరించిన కష్టజీవులు మిక్కిలి ఆనందంతో నిండు మనసుతో వీరిని ఆశీర్వదించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ అనంతపురం జిల్లా ఉపాధ్యక్షుడు లాయర్ కుంటిమద్ది రెడ్డి వారి జయరాం రెడ్డి మాట్లాడుతూ తమ తాత కీర్తిశేషులు కుంటిమద్ది రెడ్డివారి వారధి రెడ్డి కుంటిమద్ది (విశ్రాంత విఆర్ఓ) వీరి భార్య (అవ్వ) కుంటిమద్ది రెడ్డివారి సంజీవమ్మ మరియు తన తండ్రి తండ్రి కీర్తిశేషులు కుంటిమద్ది రెడ్డివారి రంగారెడ్డి, తల్లి జయమ్మని స్మరించుకుంటూ వారి స్ఫూర్తితో తమ కుటుంబ సభ్యులతో సమానంగా కష్టపడి పని చేసి కష్టసుఖాలకు ఓర్చుకొని తమకు పూర్తి సహాయ సహకారాలు అందించిన తమ ఊరి అక్కచెల్లెమ్మలకు, అన్నదమ్ములకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లుపేర్కొన్నారు.ఈసందర్భంగా భోజనం ఏర్పాట్లు చేశారు. అక్క చెల్లెమ్మలకు పసుపు కుంకం,గాజులు, చీరను అన్నదమ్ములకు పంచ, షర్టును వితరణగా అందజేసి వారిని ఘనంగా గౌరవించి,సన్మానించడంతమకుటుంబ సభ్యులం దరికీ అమితమైన ఆనందాన్ని కలిగించిందని జయరాం రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో జయరామిరెడ్డి కుటుంబ సభ్యులందరూ ఆనందంతో ఉత్సాహంగా పాలుపంచుకున్నారు.



# మాదక ద్రవ్యాల మీద అవగాహన కార్యక్రమం

**కళ్యాణదుర్గం జులై 8 మనం న్యూస్ :** కళ్యాణదుర్గం పట్టణంలోని ప్రభుత్వ జూనియర్‌కళాశాలలోకళ్యాణదుర్గం డిఎస్పి రవిబాబు డ్రగ్స్ మాదక ద్రవ్యాలు బాల్యవివాహాలుసైబర్‌క్రైమ్‌మీదకళాశాలవిద్యార్థులకు అవగాహన కల్పించారు అలాగే మాదక ద్రవ్యాలు కు బానిసలు కావడం వల్ల కలిగే అనర్ధాలు శక్తి యాప్‌వినియోగంపైనకూడా ప్రసంగించారు ఈ కార్యక్రమంలో కళ్యాణదుర్గం పట్టణ సిఐ యువరాజు కళాశాల ప్రిన్సిపాల్ మరియు సిబ్బంది పాల్గొన్నారు



## రాప్తాడులో వైకాపా నాయకులు సంబరాలు



**రాప్తాడు, జూలై 8,మనంన్యూస్:** రాప్తాడు నియోజకవర్గ కేంద్రంలో మండల వైకాపా నాయకులు మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా రాప్తాడులో విగ్రహానికి పూల మాలలు వేసి సంబ రాలునిర్వహించారు. కేక్ కోసి పలువురికి అందించారు. నాయకులు ఏర్పాటు చేసినరక్తదానంశిబిరంలోయువకులుహాజరైరక్తదానం చేశారు. కార్యక్రమంలో వైకాపా కన్వీనర్ వెంకటేశు, చిన్నారెడ్డి, సత్యనారాయణ రెడ్డి, రామాంజనే యులు,కేశవరెడ్డి,రామిరెడ్డి,లింగారెడ్డి,సుధీర్‌రెడ్డి, చంద్రమోహన్, సోమశేఖర రెడ్డి, సర్పంచు గురు,శేఖర్, ఉషారాణి, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# రైతన్నల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే చంద్రన్న ధ్యేయం

– ఉపాధిహామీ పథకం ద్వారా పండ్లతోటలు పెంపకంకు శ్రీకారం





**అమరాపురం,జులై 08,మనంన్యూస్:** రైతన్నల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు ధ్యేయమని ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండలి సభ్యులు ఎంఎస్ రాజు తెలిపారు.మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన ఉద్యా నవన పండ్ల తోటలు పెంపకం పనులకు శ్రీకారం చుట్టారు. అమరాపురం మండలం,పంచా యతీ కేంద్రమైన హలుకురు గ్రామానికి చెందిన రైతు ఎస్.హేమంత రాజు పొలంలో మంగళవారం ఎమ్మెల్యేతో పాటు స్థానిక సర్పంచ్ హనుమక్క, ఎంపి బికె పార్థసారథి,మాజీ ఎమ్మెల్సీ తిప్పే స్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి,ఉపాధి హామీ పథకం ఏపిడి శివానందనాయక్,ఎంపీడీఓ రామారావు,ఏపిఓ శివన్న,ఇంజనీర్ జగదీశ్, తది తరులతోకలసిపండ్లతోటలు పెంపకంలో భాగంగా దానిమ్మ మొక్కలు పెట్టి నీరుపోసి మొక్కలు పెట్టేందుకుపనులుప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్న విషయం తెల్సిందేనన్నారు. ఉపాధిహామీ పథకం ద్వారా హార్టికల్చర్ వివిధ పండ్లతోటలు పెంపకానికి ప్రభుత్వం 5ఎకరములు లోపల భూములు ఉన్న రైతులకు ఈ పథకం ఎంతగానో దోహదపడుతుం దన్నారు.కావున రైతులు ఇలాంటి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో మండలవ్యవసాయశాఖఅధికారి మంజునాథ్, హార్టికల్చర్ అధికారి ఉపాధి హామీపథకం బి ఎఫ్ టి,టెక్నీకల్‌అసిస్టెంట్లు,ఫీల్డ్‌అసిస్టెంట్లు, సిబ్బంది, మాజీ జడ్పీటీసీ కె.నరసింహమూర్తి, హలుకురు మాజీ సర్పంచ్ నాగమ్మ ప్రకాష్, మండల కన్వీనర్ ఇ.క్రిష్ణమూర్తి,బిజెపి జిల్లా నాయకుడు ఎన్ ఆర్ హనుమంతరాయప్ప,మాజీ మండల కన్వీనర్లు శివరుద్రప్ప,గణేష్‌బీసీసెల్‌నాయకుడు మారుతి ప్రసాద్,టిడిపి క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్,కో కన్వీనర్ మంజు తారక్ తదితరులు పాల్గొన్నారు.



## రత్నగిరిలో సుపరిపాలన తొలి అడుగుకు అనూహ్య స్పందన

– రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ పాండురంగప్ప



**రొళ్ల,జులై 08,మనంన్యూస్:** సిఎం చంద్రబాబు ఆదేశాలమేరకు నిర్వహిస్తున్న సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా రొళ్ల మండలం, పంచాయతీ కేంద్రమైన రత్నగిరి పంచాయతీ బూత్ నంబర్ 123 లో మంగళవారం సుపరి పాలన తొలి అడుగు నిర్వహించినట్లు రాష్ట్ర కుంచిటి వక్కలిగా సాధికారత కన్వీనర్ విఎం పాండు రంగప్ప తెలిపారు.మండల కన్వీనర్ జికె ఈరన్న, మాజీ మండల కన్వీనర్ దాసిరెడ్డి తదితరులు, పార్టీ శ్రేణులు కలసి ఇంటింటా వెళ్లి కరపత్రాలు పంపిణి చేసారు.ఈ కార్యక్రమంలో క్లస్టర్ ఇంచార్జ్ మారుతి ప్రసాద్, నియోజకవర్గ కోఆర్డినేటర్ రామకృష్ణ, రొళ్ల కొండ యూనిట్ ఇన్చార్జ్ వెంకటేష్, సీనియర్ టిడిపి నాయకులు, గ్రామపంచాయతీ నాయకులు బూత్ ఇంచార్జ్లు,కో కన్వీనర్లు, బూత్ ఇంచార్జ్ లు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నీలకంఠాపురంలో ఘనంగా మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు

– కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి





**మడకశిర,జులై 08,మనంన్యూస్:** నీలకంఠాపురంలోని ఎల్‌వి ప్రసాద్ కంటి అస్పత్రి ఆవరణంలో మంగళవారం ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి, మరపురాని, మరణంలేని మహానేత,అపారభగీరథుడు డాక్టర్ వైఎస్ రాజ శేఖర్‌రెడ్డి76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించినట్లు కాంగ్రెస్ వర్కింగ్ కమిటి కమిటీ సభ్యులు రఘువీరారెడ్డి తెలిపారు.పెద్ద ఎత్తున ఏర్పాటుచేసినకేక్‌కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ రైతన్నలకు ఉచిత విద్యుత్,ఫీజు రిమెంబర్స్ మెంట్, రుణ మాపి, విద్యార్థులకు ఉచిత విద్య,రాజీవ్ ఆరోగ్యశ్రీ తదితర ఎన్నో సంక్షేమ పథకాలతో ప్రజల గుండెల్లో స్థిరస్థాయిగా నిలిచి పోయిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి సేవలను అయన కొని యాడారు.ఈ కార్యక్రమంలో ఎల్ వి ప్రసాద్ కంటి అస్పత్రి సిబ్బంది,గ్రామస్తులు,అధిక సంఖ్యలో ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## దివంగత మహానేత వైఎస్ఆర్ ఆశయాలసాధనకోసం కలసికట్టుగా పాటు పాడుదాం

– ఘనంగా రాజన్న జయంతి వేడుకలు – వైఎస్ఆర్సీపీ రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలుకురు కాంతరాజు



**అమరాపురం,జులై 08,మనంన్యూస్:** దివంగత మహనేత,అపార భగీరథుడు మరణంలేని ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల సాధనకోసం మనమందరం కలసికట్టుగా పాటుపడుదామని వైఎస్ఆర్సీపీ బీసీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు,హలుకురు కాంతారాజు తెలిపారు.మండల కేంద్ర మైన అమరాపురం పట్టణంలో వైసీపీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పార్టీ శ్రేణులు వైఎస్ఆర్ సర్కిల్ చేరుకుని వైఎస్ఆర్ విగ్రహంనకు పూలహారంవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్భంగా కాంతరాజు మాట్లాడుతూ రాజన్న రాజ్యంలో రైతులు,మహిళలు, విద్యార్థులు, యువకులు, కార్మికులు,అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రతిఒక్కరి గుండెలో రాజన్న గూడుకట్టుకుని మరణంలేని మహానేత గా వైఎస్ఆర్ చరిత్రలో పదిలంగా మిగిలిపోయారని రాజన్న సేవలను కాంతారాజు కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ఈరన్న, అమరాపురం సర్పంచ్ వాగేష్,అగళి మండలం ఇనగలూరు సర్పంచ్ నట రాజు,తదితరులు మండలంలోని ప్రజా ప్రతినిదులు, పార్టీ ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## శ్రీ ఒడిసలమ్మకు ఆషాడమాస ప్రత్యేకపూజలు



**మడకశిర,జులై 08,మనంన్యూస్ :** మడకశిర పట్టణంలో వెలసిన శ్రీ ఒడిసిలమ్మ అమ్మవారికి మంగళవారం ఆషాడ మాసం వేపాకు,తమలపాకు అలంకరణలతోప్రత్యేకపూజలు నిర్వహిం చినట్లు దేవాలయం పూజారప్ప తెలి పారు.ఉదయంఅమ్మవారికి అనంతపు రం వాసులు శ్రీమతి శ్రీ లక్ష్మీ ప్రభావతి నరసింహామూర్తి వీరి కుమార్తె భవాని, కుమారుడుహేమంత్‌కుమార్ కుటుంబ ంచేఆషాడమాసంసందర్భంగా అమ్మ వారికి వేపాకు, తమలాపాకుతో విశేష అలంకరణ,ప్రత్యేకపూజలు జరిపి మహా మంగళారతి, తీర్థ ప్రసాద వినియోగ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగాఅధికసంఖ్యలో మహిళ లు,భక్తులుఅమ్మవారినిదర్శనం చేసుకుని అమ్మవారి కృపకు పాత్రులు అయ్యారు.

# రాప్తాడులో 10న తల్లిదండ్రుల సమావేశం



**రాప్తాడు, జులై 8,మనం న్యూస్:** రాప్తాడు ఆదర్శ పాఠశాలలో జులై 10 న తల్లిదండ్రుల సమావేశం నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ అంజలి దేవి తెలిపారు.మంగళవారం రాప్తాడులో అధికారులు, తల్లిదండ్రులకు ఆహ్వానం పలికారు. ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఆదర్శ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించేందుకు తల్లిదండ్రులు హాజరై సలహాలు సూచనలు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో ఆదర్శ పాఠశాల చైర్మన్ నాగరత్న, శేషాద్రి, ఉపా ధ్యాయులు శ్రీరాములు, శివానంద, మల్లికార్జున, పాల్గొన్నారు.

# ప్రజా సంక్షేమమే కూటమి ప్రభుత్వ ధ్యేయం

– సుపరిపాలన తొలిఅడుగులో ఎమ్మెల్యే రాజు ఎంపి పార్థలు



**అమరాపురం,జులై 08,మనంన్యూస్:** ప్రజా సంక్షేమమే ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వ ద్యేయమని ఎమ్మెల్యే,టీటీడీ పాలకమండళి సభ్యులు ఎంఎస్ రాజు,ఎంపి బీకే పార్థసారథిలు తెలిపారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు,సిఎం నారా చందబాబు నాయుడు ఆదేశాలమేరకు ఎంతగానో ప్రతిష్టత్మాకంగా నిర్వహిస్తున్న సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలో మంగళవారం ఎమ్మెల్యే,ఎంపి,మాజీ ఎమ్మెల్సీ తిప్పేస్వామి,రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ మూర్తి తదితరులతో కలసి ఇంటింటా వెళ్లి కరపత్రాలను పంపిణి చేసారు.ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు శాసనసభ్యులు దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని అయన హామీ ఇచ్చారు. ఈ





కార్యక్రమంలోమండలకన్వీనర్ ఇ.క్రిష్ణమూర్తి,మాజీ జడ్పీటీసీ కె.నరసింహమూర్తి, మాజీ కన్వీనర్ శివరుద్రప్ప,టిడిపి యువ నాయకులు శివకుమార్( కెఎన్ ఎం),సురేష్ కుమార్ సూరి (కె ఎన్ఎం), బీసీ సెల్ నాయకుడు మారుతి ప్రసాద్,మైనార్టీ సెల్ నాయకుడు దాదాపీర్, తెలుగుదేశం పార్టీ క్లస్టర్ కన్వీనర్ నవీన్ కుమార్,కో కన్వీనర్ మంజు తారక్, బూత్, క్లస్టర్,యూనిట్ ఇంచార్జీలు, నాయకులు కార్యకర్తలు,ప్రజలు పాల్గొన్నారు.

# “ఐ.ఐ.టి. రూర్కీలో ధర్మవరం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులకు శిక్షణ





**ధర్మవరం జులై 08 మనంన్యూస్ :** ధర్మవరం ప్రభుత్వ కె. హెచ్. డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ బి.గోపాల్ నాయక్, భౌతిక శాస్త అధ్యాపకురాలు ఎస్. పావనీ లకు ఐఐటి రూర్కి లో యుజిసి–మాలవ్య మిషన్ బోధనా శిక్షణ కార్యక్రమం జరిగింది.భారత ప్రభుత్వం అధ్వర్యంలో ఉత్తరాఖండ్ లోని ఐఐటి రూర్కీ లో జరిగిన ఐదు రోజుల కార్యక్రమానికి వీరు హాజరై వచ్చిన సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.ప్రభాకర్ రెడ్డి అభినందనలు తెలిపారు. ఈ సందర్బంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ జూన్ 28 నుండి జూలై 2 వరకు “భవిష్యత్ నాయకత్వాన్ని పెంపొందించడం” అనే అంశం జరిగిన కార్యక్రమానికీ ఆంధ్ర ప్రదేశ్ నుంచి ఇద్దరు అధ్యాపకులు మాత్రమే ఎంపిక కావటం, శిక్షణ కార్యక్రమాన్ని పూర్తిచేసుకోని రావడం తమ కళాశాలకు గర్వకారణమన్నారు. కార్యక్రమంలో భవిష్యత్ నాయకత్వాన్ని పెంపొందించడంలో భాగంగా విద్య, ఉపాధి, వ్యాపార, వాణిజ్య రంగాలలో యువత,విద్యార్థులకుఎలాతర్ఫీదుఇవ్వాలోవివిధ అంశాల విషయ నిపుణులతో తరగతులు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఐఐటి రూర్కీలో శిక్షణ పొందిందిన అధ్యాపకులు డా.బి.గోపాల్ నాయక్, ఎస్.పావని లకు తోటి అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు శుభాకాంక్షలు తెలియజేసారు.

# అపర భగీరథుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి



- సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచాయి
- పేద ప్రజల గుండెల్లో వెలుగులు నింపిన నాయకుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి
- బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరితపించిన నాయకుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి
- బెలుగుప్ప వైయస్సార్ సిపి బిసి సెల్ రాష్ట్ర నాయకులు శ్రీనివాసులు, మండల కన్వీనర్ చిన్న మచ్చన్న

**బెలుగుప్ప జూలై 8 మనం న్యూస్ :** ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి అపర భగీరథుడని వైయస్సార్ రాజశేఖర్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు ప్రజల గుండెల్లో శాశ్వతంగా నిలిచిపోయాయని రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు శ్రీనివాసులు అదేవిధంగా మండల కన్వీనర్ చిన్న మచ్చన్న బెలుగుప్ప మండల పిఎసిఎస్ అధ్యక్షులు శివ లింగప్పలు పేర్కొన్నారు. రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదినోత్సవ సందర్భంగా బెలుగుప్ప మండల కేంద్రంలో రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా జయంతి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా బెలుగుప్ప పిఎసిఎస్ అతిథులు కురుబ శివలింగప్ప, ఆవులన్న పిఎసిఎస్ ఎలాగోలా వంక శ్రీనివాసులు, శ్రీరంగపురం సర్పంచ్ భర్త మారుతి రెడ్డి, అంకంపల్లి సర్పంచ్ రుద్రానంద,నక్కలపల్లి సర్పంచ్ రామిరెడ్డి, హనుమ రెడ్డిపల్లి సర్పంచ్ భర్త ఎర్రి స్వామి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం పరితపించి పేద ప్రజలకు సుపరిపాలన అందించిన మహానేత వైఎస్ఆర్ రాజశేఖర్ రెడ్డి అని వారు పేర్కొన్నారు. రాష్ట్రంలో మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ తెప్పించి ది రాజశేఖర్ రెడ్డి ననే వారు తెలిపారు. ఆపదలో ఉన్న వారి ఆరోగ్యం కోసం 108, 104 కుయ్, కూయ్ అంటూ ప్రతి గ్రామంలో పేదల చెంతన ప్రత్యక్షం అవుతు న్నాయంటే వైఎస్ రాజశేఖర్ రెడ్డి చలువేననివారుపేర్కొన్నారు. తెలుగుజాతి ఉన్నంత వరకుకాలచరిత్రలో రాజశేఖర్ రెడ్డి నిలిచిపోతారని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్సిపి నాయకులు బెలుగుప్ప మండల మాజీ సర్పంచ్ జక్కన్న గారి రమేష్ రెడ్డి, తిమ్మారెడ్డి, వైయస్సార్ పార్టీ సీనియర్ నాయకులు చెక్కె తిప్పేస్వామి, గురు స్వామి, ఆవులన్న వేణుగోపాల్, ఎర్రగుడి నరిగన్న, బెలుగుప్ప పూల ప్రసాద్, అమ్మల దీన్నే బాబు రెడ్డి, టైలర్ నరసింహారెడ్డి, అదేవిధంగా వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు



# 10న అమరాపురంలో జరిగే గురుపౌర్ణమి వేడుకలను జయప్రదం చేయండి



**అమరాపురం,జులై 08,మనంన్యూస్:** ఇదే నెల 10న గురువారం మండల కేంద్రమైన అమరాపురం పట్టణంలో శ్రీ షిర్డి సాయి సేవా సమితి ఆధ్వర్యంలో నిర్వహించే గురు పౌర్ణమి వేడుకలను విజయవంతం చేయాల్సిందిగా దేవాలయం ప్రధాన అర్చకులు హరీష్ భట్టర్ తెలిపారు.గురువారం ఉదయం సుప్రభాతసేవా,కాగాడాహారతి,పంచా మృతభిషేకం,శ్రీ షిర్డి సాయి పల్లకి సేవా, శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం,లక్షర్చనలు,మధ్యాహ్నంహారతి,సాయంకాలంహారతి,బాబాఅఖండభజన,షేజ్ హారతి, మహా మంగళ హారతి,తీర్థ ప్రసాద వినియోగం కార్యక్రమా లను నిర్వహించడంజరుగుతుందన్నారు.కావునమండలంలోనిబాబాభక్తులు అధిక సంఖ్యలోపాల్గొనిబాబా వారి కృపకు పాత్రులు కావాల్సిందిగా హరీష్ భట్టర్ కోరారు.

# ఉపాధి హామీ అంటే కేవలం కూలి పనులకు వెళ్లడం మాత్రమే కాదు

ఉపాధి హామీ కింద వచ్చే అన్నింటిని సద్వినియోగం చేసుకోవాలి – పండ్ల మొక్కల పంపిణీలో ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపు





**అనంతపురం జులై 08 మనం న్యూస్ ప్రతినిధి :** ఉపాధి హామీ పథకం అంటే కేవలం కూలి పనులకు వెళ్లడం మాత్రమే కాదని, అందులో చాలా రకాలుఉన్నాయని,వాటన్నింటినీ రైతులు సద్వినియోగం చేసుకోవాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత పిలుపునిచ్చారు. ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకం కార్యక్రమాన్ని మంగళవారం ఆమె ప్రారంభించారు. రామగిరి మండలం చెర్లోపల్లి గ్రామంలో కోడూరు రాకేష్ అనే రైతుకు చెందిన నాలుగు ఎకరాల పొలంలో 280 చెట్లు నాటారు. ఈ కార్యక్రమంలో అధికారులు స్థానిక టిడిపి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సునీత మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం రైతులకు ఒక వరం లాంటిదన్నారు. గత ప్రభుత్వంలో ఉపాధి హామీ పథకం కింద ఏవైనా పనులు ఇవ్వాలంటే వారు టిడిపి వారా.. వైసిపి వారా అని చూసేవారని ఆమె విమర్శలు చేశారు. కానీ తమ ప్రభుత్వం పార్టీలు చూడకుండా రైతులకు పథకాలు అందిస్తోందన్నారు.ప్రస్తుతం రామగిరి, చెన్నేకొత్తపల్లి, కనగానపల్లి మండలాల్లో 900 ఎకరాల్లో, అనంతపురం రూరల్, ఆత్మకూరు, రాప్తాడు మండలాల్లో 850ఎకరాల్లో పండ్ల తోటల పెంపకం మంజూరైందన్నారు. ఒక్కో మొక్క 64 రూపాయలు చొప్పున రవాణా ఖర్చులతో సహా ప్రభుత్వం భరిస్తుందన్నారు. దీనిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు. ప్రస్తుతం మామిడి, చీని వంటి మొక్కలను ప్రభుత్వం అందిస్తోందన్నారు. రైతులు ఈ మొక్కలుకాకుండామరేవైనా ఎక్కువ ధరకు వెచ్చించైనా కొనుగోలు చేసి వాటిని నాటాలన్నారు. ఈ మొక్కలను సొంత బిడ్డల్లా పెంచితే.. అవి రేపు మిమ్మల్ని పోషిస్తాయని ఎమ్మెల్యే సునీత సూచించారు. ఉపాధి హామీ పథకం కింద వచ్చే అన్నింటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె పిలుపునిచ్చారు.

# వైయస్సార్ జయంతి వేడుకలు

అన్నదానం చేసిన బీసీ సెల్ నగర కార్యదర్శి బోనాల హరికృష్ణ

**అనంతపురము క్రైమ్ జులై 8 మనంన్యూస్ :** దివంగత మహానేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పురస్కరించుకొని ఈరోజు నార్పల మండల కేంద్రంలోని సత్యసాయి అనాధ ఆశ్రమం నందు కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం నగర కార్యదర్శి బోనాల హరికృష్ణ . అనంతరం ఆశ్రమం లోని చిన్న పిల్లలకి అన్నదానం చేశారు. హరికృష్ణ మాట్లాడుతూ చిన్న పిల్లల మధ్య వైయస్సార్ జయంతిని జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని, రాష్ట్రంలో సంక్షేమం అంటే గుర్తొచ్చేది మొదట వైయస్ రాజశేఖర్ రెడ్డి అని తెలిపారు. పేద పిల్లలకు ఫీజు రియంబర్స్మెంట్ కల్పించి ఉన్నత విద్యను అభ్యసించే విధంగా చేశారని, 108 అంటే గుర్తుకు వచ్చేది వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనంతపురం నగర ఎస్టీ సెల్ అధ్యక్షులు గుజ్జులశివయ్య,సాయికృష్ణ,భాను, యుగంధర్, హర్ష తదితరులు పాల్గొన్నారు.



# అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో అనంతలో మెగా జాబ్ మేళా

### ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ

**అనంతపురం జులై 08 మనంన్యూస్ప్రతినిధి** : అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 12 వ తేదీ ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నగరంలోని ఆర్ కన్వెన్షన్ హాల్ లో మెగా జాబ్ మేళా కార్యక్రమం నిర్వహించనున్నట్లు అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణతెలిపారు. ఈ జాబ్ మేళాలో 750కుపైగా ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందన్నారు. ఐటీ, బ్యాంకింగ్, ఫార్మా, హెల్త్ కేర్, ఇంటర్నేషనల్ చాట్బోట్ ప్రాసెస్ విభాగాల్లో ఉద్యోగాలు న్నాయా న్నారు. జీతం రు. 20,000 నుంచి రు. 40,000 వరకు ఉంటుందన్నారు. అర్హతలు:.. బి. టెక్,బి. ఇ,ఈ. సి. ఈ, ఈ. ఈ. ఈ, మెకానికల్ అండ్ సివిల్, ఎం. బి. ఏ డిగ్రీ, ఐ. టి. ఐ,డిప్లొమలున్నవారు అర్హులన్నారు. ఈ జబ్ మేళాలో ప్రముఖ సంస్థలైన ఐటీ అండ్ బీపీవో రంగంలోనిటెక్ మహీంద్రా, కార్పొరేషన్ వన్,క్యూ కనెక్ట్, క్యాడమ్స్, పోకర్ణ గ్రూపు ఉత్పత్తి, మౌలిక సదుపాయాల అభివృద్ధి రంగంలో టాటా ఎలక్ట్రానిక్స్, ఫోస్కన్, రీత్విక్ ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్, బొందడ గ్రూపు అఫ్ ఇంజనీరింగ్, శ్రీ సిటీ కంపెనీస్,బ్యాంకింగ్ రంగంలోఐసీఐసీఐ, హెచ్. డి. ఎఫ్. సి, ముతూట్ ఫైనాన్స్ఫార్మా అండ్ హెల్త్ కేర్ రంగంలోహేటరో డ్రగ్స్, కవలెంట్ లాబ్స్, అపోలో హాస్పిటల్స్, మేడప్లస్ సంస్థలు ఈ అవకాశాలను కల్పిస్తాయన్నారు. అభ్యర్థుల కెరీర్ మార్గాన్ని మెరుగు పరచు కునేందుకు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీ కోరారు.. రిజిస్ట్రేషన్ కొరకు క్యూ అర్ కోడ్ను స్కాన్ చేసి ఫారమ్ భర్తీ చేయవలసిందిగా కోరారు. ఇంటర్వ్యూకి వచ్చే వారు రెస్యూమ్,తమ డిగ్రీ సర్టిఫికెట్స్, ఆధార్ కార్డు, పాస్పోర్ట్ సైజు ఫొటోలు తీసుకురావలెనన్నారు..మరిన్నివివరాలకు92470 90111,96763 76855 నెంబర్లను సంప్రదించాలని ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ కోరారు.

# ఈనెల 10న ట్రాఫిక్ ఆంక్షలు



**పుట్టపర్తి జూలై 8 మనం న్యూస్ :** ఈనెల 10న గురువారం, ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టినట్లు పోలీసు వారు విజ్ఞప్తి చేశారు. ధర్మవరం వైపు నుండి వచ్చే వాహనాలు కేసాపురం వద్ద నుండి మైలసముద్రం ,నారేపల్లి ,బుచ్చయ్య గారిపల్లి, కర్ణాటక నాగేపల్లి మీదుగా పుట్టపర్తి చేరుకోవాలని. పెనుగొండ నుండి వచ్చే వాహనాలు సాయి నగర్ క్రాస్ నుండి, జగరాజు పల్లి, జగరాజు పల్లి క్రాస్ ,బడే నాయక్ తాండ, బీడుపల్లి, బ్రాహ్మణపల్లి గణేష్ సర్కిల్ చిత్రావతి బైపాస్ మీదుగా పుట్టపర్తికి వెళ్లాలని, గోరంట్ల వైపు నుండి వచ్చే వాహనాలు కూడా జగరాజు పల్లి క్రాస్ నుండి బడే నాయక్ తాండ బీడిపల్లి బ్రాహ్మణపల్లి వైపు చిత్రావతి బైపాస్ కర్ణాటక నాగేపల్లి వైపు వెళ్లాలన్నారు. ముదిగుబ్బ వైపు నుండి వచ్చే వాహనాలు నాగనంద ఆశ్రమం నుంచి, జాన్కంపల్లి కర్ణాటక నాగేపల్లి, వైపు వెళ్లాలన్నారు. కదిరి వైపు నుండి వచ్చే వాహనాలు కూడా కర్ణాటక నాగేపల్లి వైపు వెళ్లాలన్నారు. తాత్కాలికంగా కర్ణాటక నాగేపల్లి చిత్రావతి బ్రిడ్జి దగ్గర బస్టాండ్ ఏర్పాటు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి పర్యటన ముగిసే వరకు ఈ విషయాన్ని వాహనదారులు అందరూ గమనించి సహకరించ వలసిందిగా పోలీసు వారు విజ్ఞప్తి చేశారు.

## పేద చిన్నారులకు పెన్నులు- పుస్తకాల పంపిణీ

**హిందూపురం జూలై 08 (మనం న్యూస్)** :రైతు బాంధవుడు విద్యాప్రదాత మాజీ ముఖ్యమంత్రి కీర్తిశేషులు వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా లేపాక్షి వైస్ ఎంపీపీ అంజన్ రెడ్డి సహకారంతో లైఫ్ వరల్డ్ ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో హిందూపురం నందు డిబి కాలనీలో గల బాలిక సదనంలో ఉన్న పేద విద్యార్థు సమక్షంలో మంగళవారం కేక్ కట్ చేసి పిల్లలకు నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిల్లో స్కెచ్ పెన్ లు మరియు స్టేషనరీ ,మిఠాయిలు, పంచిపెట్టి వైయస్సార్ జయంతిని ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో మింటూ, శ్యాంబాబు, వైసీపీ జిల్లా కార్యదర్శి శ్రీనివాసులురెడ్డి, శేషు, మంజు రామ్ , చందన్,సౌరవ్, హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.



# జన హృదయ విజేత,సంక్షేమ ప్రదాత... అపర భగీరథుడు

### డాక్టర్ వైయస్ రాజశేఖరరెడ్డి76వ జయంతి సందర్భంగా ఘనంగా నివాళులర్పించిన పెనుకొండ మండల ప్రజా ప్రతినిధులు, వైసీపీ నాయకులు

**పెనుకొండ జులై 8 మనం న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతిని పెనుకొండలో ఘనంగా నిర్వహించారు. శ్రీ సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు, పెనుకొండ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి ఉషశ్రీ చరణ్ ఆదేశాలు మేరకు వైయస్సార్సీపి వాల్మీకి విభాగం రాష్ట్ర అధ్యక్షుడు పొగాకు రామచంద్ర ఆధ్వర్యంలో మంగళవారం పెనుకొండ పట్టణ కేంద్రంలోని మడకశిర రోడ్డు నందు గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ ను కట్ చేసి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పొగాకు రామచంద్ర మాట్లాడుతూ... మరపురాని మహానేత,అపర భగీరథుడు ,మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి అని, జలయజ్ఞంతో హంద్రీనీవా ద్వారా ప్రజల దాహార్తిని తీర్చాడని, ఆరోగ్యశ్రీ, 108 వాహనాలను తీసుకువచ్చి పేద ప్రజల ఆరోగ్యానికి భద్రత కల్పించి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహానేతగా మిగిలిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి,పట్టణ కన్వీనర్ బోయ నరసింహ, మాజీ సింగల్ విండో అధ్యక్షులు సల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి, కృష్ణారెడ్డి, ముకుంద రెడ్డి, వైస్ చైర్మన్ సునీల్, కౌన్సిలర్ లు తయుబ్, కొండలరాయుడు,రాజారెడ్డి,శంకరరెడ్డి, మల్లిరెడ్డి,ఎంపిటిసి లు,సర్పంచులు,అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# మడకశిరలో బి ఎల్ఓలకు శిక్షణ తరగతులు ప్రారంభం




### తహసీల్దార్ హసీనా సుల్తాన్

**మడకశిర,జులై 08,మనంన్యూస్:** భారత ఎన్నికల కమిషన్ వారి ఆదేశాలమేరకు మడకశిర నియోజకవర్గంలోని బిఎల్ఓ లకు శిక్షణ తరగతులను ప్రారంభించినట్లు మడకశిర ఇంచార్జి తహసీల్దార్ హసీనా సుల్తాన్ తెలిపారు. ఈ సందర్బంగా ఆమె మాగ్లాడుతూఅసెంబ్లీ నియోజక వర్గములలో భారత ఎన్నికల సంఘం ఇండియా ఇంటర్నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ డెమోక్రసీ అండ్ ఎలక్షన్ మేనేజ్మెంట్ ఆదేశాల మేరకు బూత్ లెవెల్ ఆఫీసర్లకుఎన్నికల జాబితా నిర్వహణ, ( ఎలక్టోరల్ మేనేజ్మెంట్)శిక్షణకార్యక్రమములు నిర్వహిస్తున్న విషయం తెల్పిందేనన్నారు. ఈ కార్యక్రమంలో 156-మడకశిర అసెంబ్లీ నియోజకవర్గంలో ఇదే నెల 8,9,10,11, 15వ తేదీలలో, బ్యాచ్ కి 50 మంది చొప్పున, 5 బ్యాచ్ ల ప్రకారము 156-మడకశిర అసెంబ్లీ నియోజక వర్గ సంబంధిత బూత్ లెవెల్ ఆఫీసర్లకు తహసీల్దార్ వారి కార్యాలయము మడకశిర నందు శిక్షణా కార్యక్రమం నిర్వహించహించ నున్నందున నియోజక వర్గం లోని 5 మండలాలకు చెందిన బి ఎల్ ఓ లు శిక్షణ తరగతులకు తప్పకుండా హాజరు కావాల్సి ఒదిగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల విభాగం సీనియర్ అసిస్టెంట్ ఎచ్. ఎస్. రామ కృష్ణ,బి ఎల్ ఓ లు,తదితరులు పాల్గొన్నారు.



# పండ్ల తోటల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోండి

**రాయదుర్గం జూలై 8 మనంన్యూస్:** మెట్ట భూముల్లో పండ్ల తోటల పెంపకాన్నీ పేద రైతులుసద్వినియోగంచేసుకోవాలని శాసనసభ్యులు కాలవ శ్రీనివాసులు సూచించారు. రాయదుర్గం రూరల్ మండల పరిధిలోని ఆవులదట్ల గ్రామంలో మంగళవారం జాతీయ ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకం కార్యక్రమాన్ని లాంచనంగా ఆయన ప్రారంభించారు. వైకాపా పాలనలో ఆగిపోయిన పండ్ల మొక్కల పెంపకాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందన్నారు. కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాల అమలుపై వైకాపా శ్రద్ధ పెట్టకుండా పక్కదారి పట్టించిన ఫలితంగా అనేక పథకాలు పడకేసాయని ఆరోపించారు. చంద్రబాబు



చతురతతో 18శాఖలను అనుసంధానంచేసి వేలకోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేపట్టారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో పవన్ కళ్యాణ్ గ్రామాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి పనులు వేగం పుంజుకున్నాయన్నారు. ఉపాధి నిధుల ద్వారా గోకులం షెడ్లు నిర్మాణం, సిమెంట్ రహదారులు నిర్మించుకొన్నామన్నారు. ఇదే విధంగా ప్రస్తుతం మెట్ట భూముల్లో పండ్ల తోటల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. పేద రైతులకు ఉచితంగా పండ్ల మొక్కలతో పాటు నిర్వహణ ఖర్చుల కింద ఎకరాలు మూడు సంవత్సరాలకు రూ. లక్షచొప్పునమంజూరుచేస్తున్నట్లు వివరించారు. రాయదుర్గం నియోజకవర్గంలో 500 ఎకరాల్లో వివిధ రకాల పండ్ల తోటలు పెంచాలని నిర్ణయించగా, ఇప్పటికే 200 ఎకరాల్లో రైతులు ముందుకు వచ్చారన్నారు. అర్హులైన పేద రైతుల ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల కవినర్ కురుబ హనుమంతు,సర్పంచ్ వన్నూరుస్వామి, వీరేశ్ స్వామి,సోము,విజయ కుమార్ పాల్గొన్నారు.

## రైతులు పండ్ల తోటలు విరివిగా సాగు చేయాలి

**రాప్తాడు, జూలై 8, మనం న్యూస్:** గ్రామీణ రైతులు విరివిగా పండ్ల తోటలు సాగు చేయాలని తెదేపా కన్వీనర్ పంపు కొండప్ప, సర్పంచ్ సాకే తిరుపాలు,ఏపీఓ సావిత్రి పిలుపునిచ్చారు. మంగళవారం రామినేపల్లిలో 'పండ్ల తోటలు సాగు' కార్యక్రమంలో రైతు శ్యామల వ్యవసాయ పొలంలో చీనీ మొక్కలను నాటారు. నాయకులు, అధికారులు మాట్లాడుతూ బోరు బావులు ఉన్న రైతులు విరివిగా పండ్ల తోటలను సాగు చేసి ఆదాయం తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఉపాధి హామీ ఈసీ మురళి, వాటర్ షెడ్డు చైర్మన్ ఓబులయ్య,డీలర్ లక్ష్మీనారాయణ, రాము రామలింగయ్య, ఫీల్డ్ అసిస్టెంట్లు శివ నాగభూషణ, రామా నాయుడు, రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి



**బొమ్మనహల్ జూలై 8 మనంన్యూస్** : దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా మండల వ్యాప్తంగా నిర్వహించారు. ఈ మేరకు మండల కేంద్రంలోను, ఆయా గ్రామాలలో దివంగత నేత వైయస్‌రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించి కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేదవాడు గొప్పవాడు కావాలి రైతు రాజు కావాలని కలలు గని వాటిని సహకారం చేసిన గొప్ప నాయకుడు దివంగత ముఖ్యమంత్రి వైస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు.ఫీజు రీఎంబర్స్మెంట్,ఆరోగ్యశ్రీ,108, ఉచిత గృహాలు వంటి సంచలనాత్మకైన సంక్షేమ కార్యక్రమాలను అమలు చేసి అన్ని సామాజిక వర్గాలకు ముఖ్యమంత్రి స్థానంలో ఉండి న్యాయం చేసిన ఘనత ఆయనకే దక్కుతుందని అన్నారు.కార్యక్రమంలో వైసీపీ పార్టీ సీనియర్ నాయకులు వన్నాల్లి రామాంజినేయులు, కృష్ణ సింగెపల్లి,నేమకల్లు సర్పంచ్, మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్ లు, వైసీపీ నాయకులు పాల్గొన్నారు.

## పరిగి నారాయణరెడ్డి కుటుంబీకులను ఎమ్మెల్యే పరామర్శ

**చెన్నేకొత్తపల్లి జూలై 8 మనంన్యూస్:** మండలంలోని పులేటిపల్లి గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు పరిగి నారాయణరెడ్డి (జీపు నారాయణరెడ్డి) గత శుక్రవారం మృతి చెందిన విషయం విధితమే. విషయం తెలుసుకున్న రాప్తాడు శాసన సభ్యురాలు పరిటాల సునీతమ్మ స్వయంగా పులేటిపల్లి గ్రామానికి విచ్చేసి పరిగి నారాయణరెడ్డి కుటుంబీకులను పరామర్శించారు.పరిగినారాయణరెడ్డితెలుగుదేశంపార్టీలో చాలా సంవత్సరాలుగా పనిచేశారని నారాయణ రెడ్డి మృతి తో తెలుగుదేశం పార్టీకి తీరని లోటుఅనిఎమ్మెల్యేపరిటాలసునీతమ్మ తెలిపారు. తెలుగుదేశం పార్టీ ఎల్లవేళలా ఈకుటుంబానికితోడుగాఉంటుందని ఎవరు అధైర్యపడవద్దు అంటూ భరోసానుఇచ్చారు.కార్యక్రమంలోమండలనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## జిల్లా వ్యాప్తంగా పొగాకు ఉత్పత్తులపై పోలీసుల ప్రత్యేక డ్రైవ్

**అనంతపురం జులై 08 మనంన్యూస్ ప్రతినిధి** : రాష్ట్ర డిజిపి హరీష్ గుప్తా ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు మంగళవారం నగరంలోని విద్యాసంస్థలకుసమీపంలోఉన్నవ్యాపార సముదాయాలు, బడ్డీలు, దుకాణాలు, టీ కేఫ్ లు, తదితరములలో నిషేధిత పొగాకు ఉత్పత్తుల కట్టడిలో భాగంగా పోలీసులు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. ముఖ్యంగా గంజాయితో తయారు చేసి అక్రమంగా విక్రయించే చాక్లెట్లు, చుట్టలుపై నిఘా వేసి లోతుగా తనిఖీ చేశారు. పిల్లల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని 2003 పొగాకు నియంత్రణ చట్టం నిబంధనల మేరకు వాటిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పవని పోలీసులు హెచ్చరించారు.విద్యా సంస్థల పరిసరాల్లో పొగాకు ఉత్పత్తులు విక్రయించడం లేదనే బోర్డులు ఏర్పాటు చేయాలని వ్యాపారులకు సూచించారు.



# రాజన్న సేవలు.. చిరస్మరణీయం

- నాటి కార్యక్రమాలు ఎన్నో రాష్ట్రాలకు ఆదర్శం
- జగనన్నతోనే ఆ పథకాల అమలు సాధ్యం
- వైయస్సార్ జయంతి సభలో వక్తలు స్పష్టం
- కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలను నిలువునా మోసం చేసిందని విమర్శ



**అనంతపురం రూరల్, జూలై 8, మనంన్యూస్** : పేదల పెన్నిధిగా ఘనతకెక్కిన దివంగత నేత.. మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్ర చరిత్రలోనే చిరస్మరణీయులుగా నిలిచిపోయారని పలువురు వక్తలు స్పష్టం చేశారు. మండల కేంద్రమైన నార్పలలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రత్యేక కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఆ సందర్భంగా వైయస్సార్ విగ్రహానికి పూలమాలలతో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రాజశేఖర్ రెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకొని భారీ కేకును కట్ చేశారు. ఈ సందర్భంగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సింగనమల అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ సాకే శైలజనాథ్, మండల పార్టీ కన్వీనర్ ఖాదర్ వలీ ఖాన్, పార్టీ సీనియర్ నేత నార్పల సత్యనారాయణ రెడ్డి తదితరులు ప్రసంగించారు. స్వతంత్ర భారతావనిలో ఇప్పటివరకు ఏ ముఖ్యమంత్రి చేపట్టని విధంగా వైద్యం, విద్యారంగాలలో విన్నూత పథకాలను డాక్టర్ ముఖ్యమంత్రిగా డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి చేపట్టారన్నారు. ప్రధానంగా బడుగు బలహీన వర్గాల సంక్షేమమే పరమావధిగా ఆయన చేపట్టిన అమలు చేసిన కార్యక్రమాలు అజరామరమైనవన్నారు. నిరుపేద కుటుంబాలకు సంపూర్ణ ఆరోగ్య రక్షణ నిచ్చే ఆరోగ్య శ్రీ, బడుగు, బలహీన వర్గాలకు చెందిన నిరుపేద విద్యార్థులు చదువుకునేందుకు ఫీజు రియంబర్స్మెంట్ లాంటి పథకాలు దేశంలోనే ఏ ముఖ్యమంత్రి చేపట్టలేదని ఈ సందర్భంగా వైఎస్సార్సీపీ నేతలు గుర్తు చేశారు. రాష్ట్రంలో ఎన్నో సాగునీటి ప్రాజెక్టులను నిర్మించిన అపర భగీరథుడు రాజన్న ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపో యాడన్నారు. నాడు రాజన్న అమలు చేసిన ఆ పథకాల ఫలితాలు నేడు ఎం తోమంది జీవన విధానంలో మార్పులు తెచ్చాయన్నారు. అలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు, ప్రజాహిత కార్యక్రమాలు కొనసాగాలంటే రాష్ట్రంలో తిరిగి రాజన్న కుమారుడు జగనన్నతోనే సాధ్యమవుతుందన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలు వైయస్ జగన్మోహన్ రెడ్డిని తిరిగి అధికారంలోకి తెచ్చుకోవాలని పార్టీ నేతలు పిలుపునిచ్చారు. నేడు రాష్ట్రంలో కూటమి ప్రభుత్వ నేతృత్వంలో రెడ్ బుక్కు పేరుతో రాక్షస పాలన కొనసాగుతోందని వైసీపీ నేతలు తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా మహిళలకు రక్షణ కరువైందని వారు ఆందోళన వ్యక్తం చేశారు. సూపర్ సిక్స్ పేరుతో రాష్ట్ర ప్రజలను కూటమి ప్రభుత్వం నిలువునా మోసం చేసిందనివారన్నారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వ నేతలకు బుద్ధి చెప్పేందుకై రాష్ట్రప్రజలుఎదురుచూస్తున్నారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నేతలు పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ కన్వీనర్ రఘు నాథరెడ్డి, పార్టీ యువనేతలు ప్రసాద్, సోహైల్‌తన్వీర్,రామాంజనేయులు,అమీర్‌బాషలతోపాటుమండల నలుమూలల నుంచి వచ్చిన పెద్ద సంఖ్యలో వైయస్సార్సీపి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మడకశిరలో రెండవరోజు ఉత్సాహంగా సుపరిపాలన తొలిఅడుగు

– ఎమ్మెల్యే సతీ మణి ఎంఎస్ ఉమాదేవి రాజు





**మడకశిర,జులై 08,మనంన్యూస్:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు నిర్వహిస్తున్న సుపరి పాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మడకశిర పట్టణంలో రెండవ రోజైన మంగళవారం ఎమ్మెల్యే ఎఎస్ రాజు సతీమణి శ్రీమతిఎంఎస్ఉమాదేవిఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. మడకశిర పట్టణంలోని 3వ వార్డులో ఉమాదేవి పార్టీ శ్రేణులు,కౌన్సిలర్ల తో కలసి ఇంటింటి ప్రచారం కార్యక్ర మాన్ని చేపట్టారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మహిళలకు కరపత్రాలు అందించి వివరించారు. ప్రతి మహిళను, కనిపించిన పట్టణ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ ఆమె కార్యక్రమాన్ని చురుగ్గా నిర్వహించారు. మహిళలను మీకు సంక్షేమ పథకాలు అందుతున్నాయా? అభివృద్ధి కార్యక్రమాలు జరుగుతున్నాయా? ఇంకా ఏమైనా అవసరాలు ఉన్నాయా? మౌలిక సదుపాయాలు సవ్యంగా అందుతున్నాయా? వంటి విషయాలపై మహిళలను ఆమె అడిగి తెలుసుకున్నారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను ఎమ్మెల్యేతో చెప్పి పరిష్కరిస్తామని మహిళలకు ఆమె హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ వెంకట లక్ష్మమ్మ, మాజీ మున్సిపల్ చైర్మన్ రాధ, కౌన్సిలర్లు నరసింహారాజా, శ్రీనివాసులు, పట్టణ అధ్యక్షులు నాగరాజు, ప్రధాన కార్య దర్శి తిమ్మరాజు, క్లస్టర్ ఇంచార్జిలు, బూత్ ఇంచార్జిలు, నాయకులు, మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గుడిబండలో ఘనంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**గుడిబండ,జులై 08,మనంన్యూస్:** మండల కేంద్రమైన గుడిబండలో మంగళవారం వైసీపీ ఆధ్వర్యంలో దివంగత మహానేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సిఎం డాక్టర్ వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. వైయస్సార్ సర్కిల్ లో గల రాజన్న విగ్రహంనకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులుఅర్పించారు.కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. నందుజిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్ గారి ఆధ్వర్యంలో ఘనంగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు నిర్వహించారు. ఉమ్మడి మాజీ ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి గారి విగ్రహానికి పూలమాలతో నివాళులర్పించిన అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు,ఈ సందర్భంగా మండల కన్వీనర్ డిఎల్ యంజేరగౌడ,మాజీ జడ్పీటీసీ జిబి శివకుమార్‌లు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్ రెడ్డి చేసినటువంటి సేవలు పేదలకు ఇళ్లు ,108 , ఆరోగ్యశ్రీ సేవలను, తీసుకువచ్చిన ఘనత రాజశేఖర్ రెడ్డికే దక్కిందని పెద్దాయన సేవలను వారుకొనియాడారు.ఈకార్యక్రమంలో వైఎస్ఆర్సిపి మండల ఉపాధ్యక్షుడు మందలపల్లి సర్పంచ్ అశ్వత్, మాజీ డీలర్ కరేగౌడ్, మండల సోషల్ మీడియా కన్వీనర్ రామచంద్ర,నాయకులు రంగ ధామప్ప ,తిమ్మన, రాయుడు, శ్రీధర్ స్వామి, మూర్తి,ఈడిగమంజునాథ్,సర్పంచులు, ఎంపీటీసీలు వైఎస్ఆర్సిపి ముఖ్య నాయకులు, కార్యకర్తలు, మహిళలు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు



# అంతరాష్ట్ర దొంగ అరెస్టు..

– ఆరు తులాల బంగారు గాజులు, 12 సెల్ ఫోన్లు, రెండు లాప్ టాప్ లు, ఒక స్కూటీ స్వాధీనం



**అనంతపురం జులై 08 మనం న్యూస్ ప్రతినిధి** : ఇళ్లలోకి ప్రవేశించి బంగారు నగలు,సెల్ ఫోన్లు,ల్యాప్ టాప్‌లు దొంగతనం చేసే అంతరాష్ట్ర దొంగను మంగళవారం అనంతపురం పోలీసులు అరెస్టు చేశారు. నగరంలోని విజయనగర్ కాలనీలోని ఓ అనాథ శరణాలయంలో ఉంటున్న విక్కిఅలియాస్ షామీర్ డబ్బు కోసం దొంగతనాలకు అలవాటు పడ్డాడు. అతడు దొంగలించిన సెల్ ఫోన్లను కమలనగర్‌లోని ఫరూఖ్ మొబైల్ షాప్ యజమాని ఫరూఖ్ ఖాన్ కొనుగోలు చేసాడు.షాపు యాజమానిని అదుపులోకి తీసుకొని విచారించగా నేరస్తుడి ఆచూకీ లభ్యమయ్యింది.జిల్లా ఎస్పీ పి. జగదీశ్ ఆదేశాల మేరకు అనంతపురం అర్బన్ డి.ఎస్.పి వి.శ్రీనివాస్ ఆధ్వర్యములో అనంతపురం సీసీఎస్ పోలీస్ స్టేషన్ సి.ఐలు వలి భాష, జయపాల్ రెడ్డి, అనంతపురం టూ టౌన్ సిఐ శ్రీకాంత్, యస్.ఐ. రుషేంద్ర బాబు లు టీం గా ఏర్పడి అనంతపురం టూ టౌన్,వన్ టౌన్ పరిది లలోనే కాక గోవా లో కూడా దొంగతనాలు చేసిన సలీమ్ కుమారుడు మాదిరి కర్రి విక్కీ అలియాస్ షామీర్ (20) తన సొంత ఊరు అయిన గుజరాత్ రాష్ట్రంలోని రాంనగర్ సూరత్ నుండి తన అరేళ్ళ వయస్సులోనే గుజరాత్ నుంచి పారిపోయి వచ్చి అనంతపురము విజయనగర్ కాలనీలో గల అనాథ శరణాలయం లో వుంటూ రాజేంద్ర మున్సిపల్ స్కూల్ లో 9 వ తరగతి వరకు చదివాడు. చిల్లర దొంగతనాలు చేస్తూ రాత్రి సమయాలలో ఇళ్ళలోకి ప్రవేశించి దొంగతనాలు చేసాడు. ఈ క్రమంలో కర్రీ విక్కి అనంతపురం టూ టౌన్ పరిది లో 2024 నవంబర్‌లో విద్యుత్ నగర్ సర్కిల్‌లో గల ఓ ఇంటిలోకి వారం వ్యవధిలో రెండు సార్లు ప్రవేశించి రెండు బంగారు గాజులు, కొంత నగదు దొంగలించి పారిపోయాడు.అదేవిధంగా అనంతపురం వన్ టౌన్ పరిదిలో జూన్ నెలలో యమహా పాసినో స్కూటీను దొంగలించాడు. అదేవిధంగా జూన్ నెలలోనే గోవాలో ఐ ఫోన్, ఆపిల్ ల్యాప్ ట్యాప్ ను దొంగతనం చేసాడు.పోలీసులు వీటితో పాటు విక్కి అలియాస్ షామీర్ నుండి 08 సెల్ ఫోన్లు,రెండు ల్యాప్ ట్యాప్ లు రికవరీ చేసారు.అదేవిధంగా విక్కి దొంగతనం చేసిన 04 సెల్ ఫోన్స్ లను కొనుగోలు చేసిన ఫరూఖ్ నుంచి కూడా వాటిని రికవరీ చేశారు.అనంతపురం టూ టౌన్ ఇన్స్పెక్టర్,ఎస్. ఐ. సిబ్బంది మంగళవారం మధ్యాహ్నం ప్రసన్నాయ పల్లి రైల్వే గేటు వద్ద ముద్దాయి విక్కి అలియాస్ శామీర్, ఫరూఖ్ లను అరెస్ట్ చేసి ఆరు తులాల బంగారు గాజులు, 12 సెల్ ఫోన్లు, రెండు ల్యాప్ టాప్ లు, ఒక స్కూటీని స్వాధీనం చేసుకున్నారు.ప్రశంసలు.. ముదాయిని అరెస్ట్ చేయడం లో కీలక పాత్ర పోషించిన సీసీఎస్ పోలీస్ స్టేషన్ సీఐలు వలి భాష , జయపాల్ రెడ్డి అనంతపురం 2 టౌన్ సీఐ శ్రీకాంత్ , ఎస్.ఐ ఋషేంద్ర బాబు, సీ.సీ.ఎస్ సిబ్బంది, హెచ్.సి మల్లికార్జున, పీసీ బాలకృష్ణ, అనంతపురం 2 టౌన్ సిబ్బంది రాజశేఖర్ అమర్ లను జిల్లా ఎస్.పి. జగదీశ్ అభినందించారు.

## మడకశిరలో బాబు షూరిటి మోసం గ్యారెంటీ క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరణ

**మడకశిర,జులై 08,మనంన్యూస్:** ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ 6 పథకాలు ఏ ఒక్కటి అమలు చేయని తీరుకు నిరసనగా వైఎస్ ఆర్సీపీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న రీకాలింగ్ బాబు క్యూర్ కోడ్ పోస్టర్ల ను మడక శిర పట్టణంలో మంగళవారం హిందూపురం పార్లమెంట్ ఇంచార్జ్ రమేష్ రెడ్డి, వజ్రభాస్కర్ రెడ్డి, ఇంచార్జి ఈరలక్కప్ప తదితరులు కలసి ఆవిష్క రించారు.ఈ కార్యక్రమంలో మాజీ మంత్రి ఎచ్.బి.నరసేగౌడ్, వైసీపీ రాష్ట్ర వక్కలిగా అనుబంధ విభాగం అధ్యక్షులు జి.రంగే గౌడ్,రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలుకురు కాంతారాజు.జిల్లా అధికార ప్రతినిధి ఆనందరంగా రెడ్డి,రాష్ట్ర కార్యదర్శి వైసి గోవర్ధన్ రెడ్డి,పట్టణ అధ్యక్షులు బోయ సతీష్ కుమార్,నియోజక వర్గం సోషల్ మీడియా కన్వీనర్ గౌడనహల్లి మాలే గౌడ్,రొళ్ల జడ్పీటీసీ బి.అనంతరాజు,జిల్లా ప్రధాన కార్యదర్శి జిబి శివకుమార్, తదితరులు నాయకులు,కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.



## మర్తాడులో ఘనంగా మోహర్రం వేడుకలు

గట్టి బందోబస్తు నిర్వహించిన పోలీసులు



**గార్లదిన్నె జులై 8 మనంన్యూస్ :** గార్లదిన్నె మండల పరిధిలోని మర్తాడు గ్రామంలో మంగళవారం మోహర్రం వేడుకలు ఘనంగా జరిగాయి. కుల, మతాలకు అతీతంగా నిర్వహించే ఈ మోహర్రం ను గ్రామ ప్రజలు ఎంతో భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. మండలంలోని అతి పెద్ద గ్రామమైన మర్తాడులో ఇలాంటి వేడుకలు నిర్వహించడం పోలీసులకు కత్తి మీద సామ లాంటిది.అయితేగార్లదిన్నెఎస్సై తన సిబ్బందితో గట్టి బందోబస్తు నిర్వహించి, ఎటువంటి సంఘటనలు జరగకుండా ముందు జాగ్రత్తలు తీసుకున్నాడు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాజీ ఎంపీటీసీ రాజు, గ్రామ సర్పంచ్, ఓబుళపతి తదితరులు ముందుండి కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## సుపరిపాలనతో తొలి అడుగు కార్యక్రమంలో ప్రభుత్వ విప్ కాలవ



**డి హిరేహల్ జులై 8 మనం న్యూస్** : మండల పరిధిలోని కదులూరు గ్రామం నందు సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ కాలవ శ్రీనివాసులు హాజరై టిడిపి నాయకులతో కలిసి కూటమి ప్రభుత్వం సంవత్సరం కాలవ్యవధిలో ఎంత అభివృద్ధి, సంక్షేమ పథకాలు, పెన్షన్లు, రేషన్ కార్డులు ఇలా అందించిన పలు అభివృద్ధి పనులపై అందించిన సంక్షేమల గురించి ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను అందించి వారికి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు. తల్లికి వందనం,దీపం పథకం,రైతు సంక్షేమం, అన్న క్యాంటీన్ల పునరుద్ధరణ, యువతకు ఉద్యోగాలు కల్పించడం వంటి కార్యక్రమాలను నిర్వహించిందని పేర్కొన్నారు. నియోజకవర్గంలోఅర్హులైన ప్రతి ఒక్క లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందించ దిశగా కృషి చేస్తామని నియోజకవర్గాన్ని మంచి అభివృద్ధి పథంలో తీసుకొస్తామని ఎల్లవేళలా నియోజకవర్గ ప్రజలకు అండగా ఉండి నియోజకవర్గ అభివృద్ధి దిశగా అడుగులు వేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంత్ రెడ్డి మండల కన్వీనర్ కాదలూరు మోహన్ రెడ్డి ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగలి రాజు ఎంపీటీసీ గంగాధర ఎంపిటిసి మొండి మల్లికార్జున మల్లి గౌడ వేమిరెడ్డి భీమ లింగకళ్యా%శీ% తిప్పేస్వామి ఓబులాపురం గ్రామ అధ్యక్షుడుతాయప్ప లాయర్ రామకృష్ణ సర్పంచ్ దొనప్ప బించే బసప్ప సోమును గౌడ శ్రీరాములు కాడ సిద్ధ మరి స్వామి నాయకులు ప్రజలు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## అనంతపురంలోని అల్ట్రాటెక్ సున్నపురాయి గనికి..

### గనుల మంత్రిత్వ శాఖ ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్ నుంచి 5-స్టార్ రేటింగ్



**అనంతపురం, జులై 8 మనంన్యూస్ :** సుస్థిర మైనింగ్లో అత్యుత్తమ ప్రతిభకనబరిచినందుకుగాను అల్ట్రాటెక్ సిమెంట్ లిమిటెడ్కు చెందిన పదమూడుసున్నపురాయిగనులు 2023-24 ఆర్థిక సంవత్సరానికి ఇండియన్ బ్యూరో ఆఫ్ మైన్స్, గనుల మంత్రిత్వ శాఖ ద్వారా గుర్తింపు పొందాయి. రాజస్థాన్లోని జైపుర్లో జులై 7, 2025న జరిగిన అవార్డు ప్రదానోత్సవంలో ఈ గుర్తింపులను ప్రకటించారు.ప్రతిష్టాత్మకమైన 5-స్టార్ గుర్తింపును గెలుచుకున్న గనులలో ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్ భాగమైన తుమ్మలపెంట సున్నపురాయి గని ఒకటి. ఆంధ్రప్రదేశ్లోని అనంతపురం జిల్లాలో ఉన్న అల్ట్రాటెక్ ఇంటిగ్రే టెడ్ మాన్యుఫ్యాక్చరింగ్ యూనిట్ ఇది. ఈ యూనిట్ ప్రతిష్టాత్మకమైన 5-స్టార్ గుర్తింపును గెలుచుకోవడం ఇది వరుసగా మూడవ సంవత్సరం. ఆంధ్రప్రదేశ్ సిమెంట్ వర్క్స్ తన మైనింగ్ ప్రాంతంలో నీటి సంరక్షణ, గ్రీన్ బెల్ట్ అభివృద్ధి, కమ్యూనిటీ నిమగ్నత, సమీపంలోని అనేక గ్రామాలను దత్తత తీసుకోవడం వంటి వాటి ద్వారా ఈ యూనిట్ ఇతర వాటి నుండి ప్రత్యేకంగా నిలిచింది.

## మాజీ ఎమ్మెల్యే ప్రసన్న వ్యాఖ్యలను ఖండిరచిన సిమెంట్ పోలన్న

బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్

**అనంతపురం, జులై 8 మనంన్యూస్** : కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డిపై వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపరెడ్డి ప్రసన్న కుమార్‌రెడ్డి వ్యాఖ్యలను తీవ్రంగా టీడీపీ నాయకులు వడ్డే సిమెంట్ పోలన్న ఖండిరచారు. మహిళ అని కూడా చూడకుండా సంస్కార రహితంగా మాట్లాడడం దారుణమన్నారు. ప్రశాంతి రెడ్డి ఒక ప్రజాప్రతినిధిగా, ప్రజల మనోభావాలకు ప్రతినిధిగా పనిచేస్తున్న సందర్భంలో వ్యక్తిగత విమర్శలు చేయడం హేయమైన చర్య అన్నారు. తక్షణం ప్రసన్న కుమార్‌రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మహిళలపై నోరు పారేసుకోవడం వైసీపీ నేతలకు కొత్తేమి కాదని, గతంలో ఆ పార్టీ అధినేత సొంత చెల్లెలిపైనే దుర్భాషలాడిన ఉదంతాన్ని ఈ సందర్భంగా సిమెంట్ పోలన్న గుర్తు చేశారు. పసుపు చీర కట్టుకుని చంద్రబాబుని కలిసేందుకు వెళ్లారని షర్మిలపై అసభ్యంగా మాట్లాడిన వైసిపి నేతలకు సభ్యతాసంస్కారాలులేవనిఆగ్రహం వ్యక్తం చేశారు. ఆ పార్టీ అధినేత బాటలోనే మిగిలిన నేతలూ నడుస్తున్నారన్నారు. మహిళల పట్ల వైసీపీ నేతలకి ఎలాంటి అభిప్రాయంఉందోమరోసారిబయటపడిరదన్నారు.మహిళల పట్ల అగౌరవంగా మాట్లాడే వైసీపీ నేతలను ప్రజా జీవితం నుంచి బహిష్కరించాలన్నారు.



## పాలచెర్ల లో 'పొలం పిలుస్తోంది'



**రాప్తాడు, జూలై 8, మనంన్యూస్:** రాప్తాడు మండలం పాలచెర్ల, ప్రసన్నాయపల్లిలో రైతు సేవ కేంద్రం ఆధ్వర్యంలో 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని వ్యవసాయ అధికారులు నిర్వహించారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి కృష్ణ చైతన్య మాట్లాడుతూ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం పంపిణీ చేస్తున్న రాయితీ విత్తన కాయలతో పంటలు సాగు చేయాలన్నారు. అన్నదాత సుఖీభవ లో సమస్యలు ఉంటే పరిష్కరించుకోవాలన్నారు.పంటల బీమాలో పేర్లు నమోదు చేసుకోవాలన్నారు. కౌలు రైతులకు కార్డులు పంపిణ చేశారు. సమావేశంలో ఏఈఓ రంజిత, పట్టు శాఖ సాంకేతిక అధికారి అంజన్ రెడ్డి, విఎఎ మణి, ఎంపీఈఓ శివమ్మ , పద్మ, రైతులు రాము పాల్గొన్నారు.

# 10న పేరెంట్స్ డే సందర్భంగా విద్యార్థులకు ఆటల పోటీలు

## మాజీ తెలుగుదేశం పార్టీ మండల కన్వీనర్ కర్తనపర్తి రామాంజనేయులు



**కుందుర్పి,జూలై 08,మనంన్యూస్ :** మండల పరిధిలోని అపిలేపల్లి గ్రామంలో ఈనెల10నజిల్లాపరిషత్ ఉన్నత పాఠశాల లో పేరెంట్స్ డే సందర్భంగా విద్యార్థుల తల్లితండ్రుల సమావేశం నిర్వహిస్తారు.ఈ సమావేశంకు గ్రామ పెద్దలు, మేధావులను, పూర్వ విద్యార్థులను ఆహ్వానిస్తున్నట్టు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయు బృందం మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాఠశాలలో ముగ్గులు పోటీ, మ్యూజికల్ చైర్స్, పురుషులకు టాగ్గాఫ్ వార్ కార్యక్రమాలు చేపట్టుతారు. ఈపోటిలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించడం కోసం కర్తనపర్తి, రామాంజినేయులు ఆర్థిక సహాయంతో రు. 3,000 రూపాయలు బహుమతిగా అందించితారు. తద్వారా పొఠశాల ఉపాధ్యాయులు వితరణ దాత వారికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.



# ఎంజెపి పాఠశాలలో తల్లిదండ్రులు సమావేశం

## ఎంజెపి పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ




**చెన్నేకొత్తపల్లి జూలై 8 మనంన్యూస్:** కూటమి ప్రభుత్వం ప్రతి పాంశాలలోనూ విద్యార్థులు, ఉపాధ్యాయులుతో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశం ఏర్పాటు చేసి విద్యార్థుల విద్యాబుద్ధులను గురించి చర్చించాలనే సదుద్దేశంతో ఈ సమావేశం నిర్వహించనుంది. రామగిరి మండలం పేరూరు డ్యామ్ నందు ఉన్న మహాత్మ జ్యోతి బాపూలే వెనకబడిన తరగతుల బాలుర గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రామకృష్ణ మాట్లాడుతూ ఈ నెల 10వ తేదీన ప్రభుత్వం నిర్వహిస్తున్న మన ప్రభుత్వం తల్లిదండ్రుల సమావేశం కార్యక్రమానికి ఎంజెపి పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల తల్లితండ్రులు ప్రతి ఒక్కరూ విచ్చేసి ఈ సమావేశం జయప్రదం చేయాలని తెలిపారు.

# న్యూఢిల్లీలో డిఎంఎఫ్ వర్క్ షాప్‌కు వెళ్లిన జిల్లా కలెక్టర్

## – ఈనెల 9వతేదీన న్యూఢిల్లీలో నిర్వహించే జాతీయ డిఎంఎఫ్ వర్క్‌షాప్‌నకు హాజరు కానున్న అనంతపురం జిల్లా కలెక్టర్



**అనంతపురం, కలెక్టరేట్ జులై 08 మనంన్యూస్ :** అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.న్యూఢిల్లీలో నిర్వహించే జాతీయ డిఎంఎఫ్ వర్క్‌షాప్‌నకు అనంతపురం జిల్లా కలెక్టర్ హాజరు కానున్నారు. జూలై 9న న్యూఢిల్లీ నందు జరిగే జాతీయ డిఎంఎఫ్ (డిఎంఎఫ్)వర్క్‌షాప్‌కుహాజరుకావడానికి రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్యం (గనులు) శాఖ ప్రభుత్వ కార్యదర్శి ప్రవీణ్ కుమార్, వైయస్సార్ కడప జిల్లా కలెక్టర్ డా.శ్రీధర్ చెరుకూరి, కర్నూలు జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా, ప్రకాశం జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా, కృష్ణా జిల్లా కలెక్టర్ బాలాజీ డి.కె., అనంతపురం జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ లకు ప్రభుత్వం నుంచి అనుమతి ఇవ్వనున్నారు.ఈ మేరకు జాతీయ డిఎంఎఫ్ వర్క్‌షాప్‌నకు హాజరయ్యేందుకు మంగళవారం జిల్లా కలెక్టర్ న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్లారు.

# ఘనంగా దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు


- అభివృద్ధి, సంక్షేమ పథకాల ప్రదాత వైయస్ఆర్
- అభివృద్ధికి నడకలు నేర్పిన నేత
- మీ బాటలోనే నడచి మీ ఆశయాలను నెరవేరుస్తాం
- మహానేత వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలు



**కుందుర్పి,జూలై 08,మనంన్యూస్ :** మండల పరిధిలోని బసాపురం గ్రామంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి దివాంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జన్మదిన వేడుకలను నిర్వహించారు.ఈ సందర్భంగా మండల కార్యదర్శి వీరన్న మాట్లాడుతూవైఎస్ఆర్ హయాంలో అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు. ఆరోగ్యశ్రీ, 108, 104, అర్హులందరికీ ఇళ్ళు, ఉచిత విద్యుత్, రుణ మాఫీ, ఫీజు రీయంబర్స్మెంట్ తదితర ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. పేదలకు దేవదులాగా నిలిచి, అపర భగీరథుడుగా మహానేత వైఎస్ఆర్ పేరొందారన్నారు. ప్రతి ఒక్కరు స్మరించుకుంటున్న మహానాయకుడు వైయస్సార్ అని తెలిపారు. సంక్షేమానికిపేట్టిన పేరు వైఎస్ఆర్ అని, రైతుల, విద్యార్థుల, బడుగు బలహీన వర్గాల,మైనారిటీలసంక్షేమంకోసంఆలోచించిప్రతిఒక్కరికిఅండగా నిలిచారన్నారు.రైతును రాజు చేసింది వైఎస్ఆర్ అని అన్నారు. మహా నేత ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. వైఎస్ఆర్ పాలన స్వర్ణయుగంగాసాగిందన్నారు.వారి హయాంలో రాష్ట్రంలో ఎక్కడా పూరిగుడిసె లేకుండా అర్హులందరికీ పక్కా భవనాలు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. వైఎస్ఆర్ బాటలోనే పయనించి వారి ఆశయాలను సాధిస్తామన్నారు. వైఎస్ఆర్జోహార్అంటూపెద్దఎత్తునకార్యకర్తలునినదించారు.కార్యక్రమంలో సర్పంచ్‌బొమ్మయ్య,నాగభూషణ,వీరేష్,వలస మూర్తి,నగేష్,శివారెడ్డి పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు రాజకీయ పార్టీల నుండి సంపూర్ణ మద్దతు

## – సమ్మెను జయప్రదం చేయండి – ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి



**అనంతపురం జూలై 08 మనం న్యూస్ ప్రతినిధి :** కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా దేశ వ్యాప్తంగా జరిగే సమ్మెకు రాజకీయ పార్టీలతో పాటు వివిధ కార్మిక సంఘాల నుండి పెద్ద ఎత్తున మద్దతు లభిస్తుందని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి రాజారెడ్డి పేర్కొన్నారు. సమ్మె విజయవంతానికి ప్రభుత్వంలోని అన్ని రంగాలకు చెందిన ఉద్యోగులు సహకరించాలని మంగళ వారం ఒక ప్రకటనలో ఆయన కోరారు. ఈ సందర్భంగా రాజారెడ్డి మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా ఈ నెల 9న జరుగనున్న సార్వత్రిక సమ్మెను అనంతపురం జిల్లాలోని కార్మిక వర్గమంతా పాల్గొనాలని కోరారు. కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందన్నారు. దీని కారణంగా ఎన్నో త్యాగాలు చేసి, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు రద్దయి వాటి స్థానంలో కార్మిక వర్గానికి కీడు చేసే లేబర్ కోడ్ లు ప్రవేశ పెట్టబడ్డాయన్నారు. ఈ కారణంగా కార్మిక రంగం హక్కులను కోల్పోవలసి వస్తుందని రాజారెడ్డి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ లో కూడా కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రధాని మోదీ విధానాలను సమర్థిస్తూ ఎనిమిది గంటల పనిని రద్దుచేసి దాని స్థానంలో పది గంటల పనిని ప్రవేశ పెట్టడం కారణంగా కార్మిక వర్గం తీవ్రంగా నష్టపోవడం జరుగు తుందన్నారు. బుధవారం చేపట్టె సమ్మె విజయవంతానికి ప్రతి ఒక్కరు సహకరించాలని ఆయన కోరారు.

# మీ ఇంట్లో ఆడవాళ్లను ఇలాగే మాట్లాడుతావా నల్లపురెడ్డి..

## ప్రశాంతిరెడ్డిపై చేసిన వ్యాఖ్యలపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం – మహిళా లోకం ప్రసన్నకుమార్ రెడ్డికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపు



**అనంతపురం జులై 08 మనం న్యూస్ ప్రతినిధి :** కోవూరు ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డిపై మాజీ ఎమ్మెల్యే, వైసీపీ కీలక నేత నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం ఆమె విలేకర్లతో మాట్లాడుతూ మహిళలపై అభ్యంతరకర వ్యాఖ్యలు చేస్తే తమ ప్రభుత్వం చూస్తూ ఊరుకోదన్నారు. ప్రసన్న మాటలకి సభ్యసమాజం సిగ్గుపడుతోందన్నారు. వ్యక్తిగత జీవితాలను లక్ష్యంగా చేసుకొని వ్యాఖ్యలు చేయడం, మహిళలని కించపరచడం మొదటి నుంచి వైసీపీ నాయకులకు అలవాటుగా మారిందన్నారు. వారు అధికారంలో ఉండగా ఇలాగే మహిళల్ని అవమాన పరిచారన్నారు.ఇప్పుడు కూడా ఆ పద్ధతి పోలేదన్నారు. ప్రసన్నకుమార్ రెడ్డి వారి ఇంట్లో ఆడవాళ్లను కూడా ఇలాగే మాట్లాడితే ఊరుకుంటారా అని ఆమె నిలదీశారు. మహిళలు ఎన్నో అవరోధాలు, కష్టాలు, అవమానాలు ఎదుర్కొని రాజకీయాల్లో రాణిస్తుంటారన్నారు. అలాంటి వారిని వీలైతే ప్రోత్సహించాలి కానీ.. ఇలా కించపరచడం సరైంది కాదన్నారు. ఒక మహిళా వ్యక్తిగత జీవితం గురించి మాట్లాడే హక్కు ఎవరిచ్చారో చెప్పాలన్నారు. ఇటీవల అమరావతిలో మహిళా లోకాన్ని కించపరిచేలా ఓ ఛానల్ లో ప్రసరాలు చేశారన్నారు. అవి మర్చిపోక ముందే ఏకంగా మహిళా ఎమ్మెల్యేను ఇలా మాట్లాడుతున్నారంటే.. ఇదంతా ఆ పార్టీ అధినేత జగన్ రెడ్డి ఇచ్చిన అలుసని అన్నారు. దీనికి కచ్చితంగా మహిళా లోకం బుద్ధి చెప్పాలని ఆమె పిలుపునిచ్చారు. ప్రసన్నకుమార్ రెడ్డిని వైసీపీ నుంచి సస్పెండ్ చేయాలని ఆమె డిమాండ్ చేశారు.. అలాంటి వ్యక్తులు రాజకీయాలకు అర్హులు కాదని ఎమ్మెల్యే సునీత అన్నారు.

# ప్రభుత్వ, ప్రైవేటు అన్ని పాఠశాలలో 2.0 నిర్వహించాలి

- మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలి
- ఈ కార్యక్రమంలో పాల్గొనాలని తల్లిదండ్రులకు ఆహ్వానం అందించాలి
- వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**అనంతపురం, కలెక్టరేట్ జులై 08 మనం న్యూస్ :** మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ ఆదేశించారు. మంగళవారం అనంతపురం నగరంలోని జిల్లా కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుంచి మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 (మెగా పీటీమ్ 2.0) కార్యక్రమం నిర్వహణపై డీఈవో ప్రసాద్ బాబు, డివిఈఓ వెంకటరమణ నాయక్, సమగ్ర శిక్ష ఏపీసీ శైలజ, డిటిడబ్ల్యుఓ రామాంజనేయులు, బిసి వెల్ఫేర్ డిడ్ ఖుష్బూ కొఠారి, జిల్లా స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి, డిఎండబ్ల్యుఈ, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్, జిల్లా ఎంప్లాయిమెంట్ అధికారి, ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యం, తదితరులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 10వ తేదీన మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని, ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలతో పాటు ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల్లో కూడా ఈ కార్యక్రమాన్ని పక్కాగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో తప్పకుండా పాల్గొనాలని తల్లిదండ్రులకు ఆహ్వానం అందజేయాలని, ఆహ్వానాల అందజేతను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఇందుకు సంబంధించి ఎంఈఓలు, నియోజకవర్గ ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు యాదృచ్ఛికంగా తల్లిదండ్రులకు ఫోన్ చేసి ఆహ్వానాలు అందాయా లేదా అనేది తెలుసుకోవాలని, అందకపోతే ఆ విషయం ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలల యాజమాన్యాలకు తెలియజేయాలని, వారు అందరికీ ఆహ్వానాలు అందించేలా మానిటర్ చేయాలన్నారు. అన్ని ప్రైవేట్ పాఠశాలలు, కళాశాలలకు మొక్కలు వెళ్లాయా లేదా అనేది తనిఖీ చేయాలన్నారు. అన్ని ప్రైవేట్ సంస్థల్లో కూడా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఖచ్చితంగాచేపట్టాలనిఆదేశించారు.ఈ కార్యక్రమం నిర్వహించేందు కోసం అవసరమైన బడ్జెట్ ను ఆయా పాఠశాలలకు అందించాలన్నారు. అధికారులంతా ఆచరణాత్మకంగా పనిచేసి మెగా పీటీఎం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించాలన్నారు. ఈనెల 10వ తేదీన నిర్వహించే మెగా పేరంట్ టీచర్స్ మీటింగ్ 2.0 కార్యక్రమాన్ని ఎలాంటి లోటుపాట్లు లేకుండా జయప్రదం చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు.

# మా దేవాలయాల ధర్మ పీఠల ఆస్తులు భూములు కాపాడండి



**గుత్తి రూరల్ జులై 08 మనం న్యూస్ :** గుత్తి, మండలంలో జరుగుతున్న భూఅక్రమాలపైవ్యాసరాయపీఠంసంబంధించినభూములను ఆక్రమించుకుంటున్నారని సీఈవో మంగళవారం బెంగళూరు ప్రధాన కేంద్రం నుండి పీఠానికి సంబంధించిన వారితో తహసిల్దార్ పుణ్యవతి కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా గుత్తి మండల పరిధిలో అనేక మఠాలు,పీఠాలు సంబంధించిన భూములు ఉన్నాయని వాటిని కొందరు కబ్జాకు పాల్పడుతున్నారని వారు తెలియజేశారు. అంతే కాకుండా గుత్తి నుండి అనంతపురం పోవు రోడ్డులో గల 327 సర్వేనెంబర్ లో వ్యాసరాయ పీఠం కి సంబంధించిన భూమి కలదని దాంట్లో కొందరు గుడిసెలు వేసి ఆక్రమించుకోవడానికి పాల్పడుతున్నారని ఇలాగైతే దేవాదాయ భూములు మొత్తం కబ్జాకు పాల్పడతారని తక్షణమే కబ్జాకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు. సంబంధిత అధికారులు దేవాదాయ భూములను పరిరక్షించాలని వారు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో వ్యాసరాయ పీఠం సభ్యులు పాల్గొన్నారు.



# ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుక



**చిలమత్తూరు, జులై 8, మనంన్యూస్:** మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను వైయ్యస్సార్ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు మండల కేంద్రంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ ఇన్చార్జ్ దీపికమ్మ భర్త వేణురెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. బస్టాండ్ లో గల మాజీ దివంగత సీఎం డాక్టర్ వైఎస్ఆర్ విగ్రహానికిగజమాలువేసిఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి అందరికీ పంచిపెట్టారు.అనంతరంఅన్నదానకార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో చిలమత్తూరు మండల వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, వైయస్సార్ అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆమిద్యాలలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



**ఉరవకొండ జూలై 8 మనంన్యూస్ :** అమిద్యాల గ్రామంలో వైసీపీ ప్రియతమా నేత వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. అందులో ముఖ్య నాయకులు సమర అండ్ అమిద్యాల యువ నాయకులు సంఘమేష్ మఠం శివ కుమార్ ఏటి ఎర్రిస్వామి అల్లబకాష్ వన్నూరుస్వామి ప్రకాష్ నాగరాజు మారుతి హరీష ఎస్సీ కాలనీ యూత్ ఎస్.మారుతి ఎన్. నవీన్ పాల్గొనడం జరిగింది.

# ఏపి బ్రాండ్ ను దెబ్బతీయడానికి మాజీ సీఎం జగన్ కుట్రలు చేస్తున్నారు

## రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్



**అనంతపురం జులై 08 మనం బ్యూరో :** ఏ.పి బ్రాండ్‌ను దెబ్బతీయడానికి మాజీ సీఎం వై. ఎస్. జగన్, మాజీ ఆర్థిక శాఖ మంత్రి రాజేంద్ర నాథ్ రెడ్డిలు కుట్రలు చేస్తున్నారని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి ఉరవకొండ ఎమ్మెల్యే పయ్యావుల కేశవ్ ఆరోపించారు. గురువారం రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడుతూఏపీ బ్రాండ్ ను దెబ్బతీసేందుకై మాజీ ముఖ్యమంత్రి, మాజీ ఆర్థిక శాఖ మంత్రి కుట్రలు చేస్తూరాష్ట్రంలో ఏదో జరిగిపోతున్నదంటూ గగ్గోలు పెడుతున్నారన్నారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు, ప్రభుత్వ ఖజానా, ప్రజలపై అవ్యాజమైన ప్రేమను చూపిస్తున్నట్లు నటిస్తూ రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేందుకు వారు ప్రయత్నిస్తున్నారన్నారు.ప్రజలు తమకు ఓట్లు వేయలేదన్న అక్కసుతో ప్రజల సంక్షేమాన్ని, అభివృద్ధిని అడ్డుకునేందుకు పరోక్షంగా ప్రయత్నిస్తున్నారన్నారు. రాష్ట్రాభివృద్ధికై ఏపి.ఎం.డి.సి ద్వారా రూ.9 వేల కోట్ల మేర ఋణాలు తెచ్చేందుకు ప్రభుత్వం జి.ఓ. నెం.32 ను ఈ ఏడాది మార్చిలో జారీ చేసినప్పటి నుండి ఆ ఋణం రాకుండా అడ్డు పడేందుకు విఫలయత్నం చేశారన్నారు.జర్మనీలో పనిచేస్తున్న విప్రో ఉద్యోగి ఉదయభాస్కర్‌తో బాంబే మార్కెట్లోని పెట్టుబడిదారులు అందరికీ పెట్టుబడులు పెట్టవద్దంటూ దాదాపు 200 మెయిల్స్ పంపించారన్నారు. వారి పార్టీకి చెందిన రాజ్య సభ సభ్యులు, ఫైనాన్సు స్టాండింగ్ కమిటీ సభ్యులతో కేంద్ర ప్రభుత్వానికి, ఆర్.బి.ఐ.కిసెబీకి పిటిషన్లు పెట్టించారన్నారు.వారి పార్టీ సభ్యులు లేళ్ల అప్పిరెడ్డితో హైకోర్టులో పిల్ వేయించారన్నారు.గతంలో వారు ప్రవేశ పెట్టిన డైరెక్టు డెబిట్ మెకానిజమ్ తప్పని, గగ్గోలు పెడుతూ ఎంతో రాద్ధాంతం చేయడం జరిగిందన్నారు. కానీ ఈ విధానాన్నే దేశ వ్యాప్తంగా అనుసరిస్తున్నారన్నారు.ఇన్ని చేసినప్పటికీ ఆర్.బి.ఐ., సెబీ వారు క్లియరెన్సు ఇవ్వడంతో పెట్టుబడిదారులుఓవర్‌గాసబ్ స్క్రైబ్ చేయడం జరిగిందన్నారు. అయినా వారు దుష్ప్రచారం ఆపలేదన్నారు.వారి ప్రభుత్వహయాంలోఎన్నోతాకట్టు పెట్టారన్నారు. ఏపిఎండిసి ద్వారా రూ.7 వేల కోట్ల మేర ఋణాన్ని పొందేందుకు జి.ఓ.నెం.35 ను 2024 మార్చిలోజారీచేశారన్నారు.ఈవిధంగాఎన్ని కుట్రలు చేసినా ఏపీ బ్రాండ్ ఎక్కడా తగ్గలేద న్నారు. రాష్ట్రాభివృద్ధిని అడ్డుకునేలా వారు చేసిన తప్పుడు ప్రచారానికి, రాద్ధాంతానికి దేశ ద్రోహం కేసులు వారిపై పెట్టాలని పయ్యావుల కేశవ్ అన్నారు.

# అనాధ వృద్ధుల కన్నా చెత్త సంపద తయారీ కేంద్రం ఎక్కువ?

## జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త. రామప్ప నాయక్



**కూడేరు జూలై 8 మనంన్యూస్ :**కూడేరు మండల కేంద్రంలోని గొట్టుకూరు గ్రామపంచాయతీ నందు ఉన్న బెరకా వృద్ధుల ఆశ్రమంలో వున్నా 50 మంది వృద్ధుల కన్నా అధికారులు కు చెత్త సంపద పరిశ్రమ కేంద్రం ఎక్కువైంది అని. ఉరవకొండ నియోజకవర్గం సమన్వయకర్త రామప్ప నాయక్ మండల అధికారులు ను ప్రశ్నించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గత 16 సంవత్సరాల నుంచి బెరాక వృద్ధ ఆశ్రమంలో అనాధలు. వృద్ధులను, భర్త వదిలేసిన వాళ్లని కన్నకొడుకులు వదిలేసిన తల్లిదండ్రులని అలాంటి వాళ్లను, అనాధ పిల్లలను బెకర ఆశ్రమం కల్పించింది. అని తెలిపారు. కానీ ఈరోజు కూటమి ప్రభుత్వం అధికారంలో వచ్చిన తర్వాత ప్రభుత్వ అధికారులు ఇక్కడ చెత్త సంపద తయారీ కేంద్రం ఏర్పాటు చేశామని, ఇది ప్రభుత్వ భూమి అని వెంటనే ఆశ్రమాన్ని తొలగించాలి. అని. అనాధ వృద్ధులపై జులుం ప్రదర్శించడం హేయమైన చర్య అని తెలిపారు. ఆశ్రమం వారు అనాథులకు ఆశ్రయమిచ్చి బాగోగులు చూస్తుంటే. అధికారులు సహాయం చేయడం పోయి. తొలగిస్తామంటూ చెప్పడం ఎంతవరకు సామాన్య న్యాయమని ఈ అధికారులకు ప్రశ్నించారు. ఆశ్రమం తొలగిస్తే ఆ అనాధ వృద్ధులు ఎక్కడికి పోవాలి. ఈ బేరక వృద్ధ ఆశ్రమం జోలికి అధికారులు ఎవరైనా వస్తే. జైభీమ్ రావ్ భారత్ పార్టీ ఆధ్వర్యంలో వృద్ధులను తీసుకుని జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిరాహారదీక్షకూర్చుంటామనిఈసందర్భంగాహెచ్చరించారు.జైభీమ్‌రావ్ భారత్ పార్టీ అనంతపురం అర్బన్ ఇంచార్జ్ నరేష్ కొడవండ్ల జైభీమ్ రావ్ భారత్ పార్టీ రాప్తాడు నారాయణబెరాక వృద్ధాశ్రమంలోని వృద్ధులు నాయకులు పాల్గొన్నారు

# అధైర్యపడవద్దు అన్ని విధాలుగా అండగా ఉంటా

## – ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**ఓడి చెరువు, జులై 08,మనం న్యూస్:** అధైర్య పడొద్దు అండగా ఉంటానని అస్వస్థకు గురి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధిత కుటుంబ సభ్యులకు మంగళవారం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి భరోసా కల్పించారు. ఆకుతోటపల్లి గ్రామానికి చెందిన 15 మంది ఫుడ్ పాయిజన్ తో అస్వస్థతకు గురై ఓడి చెరువు ప్రభుత్వ ఆసుపత్రిలో చేరి వైద్య చికిత్సలు పొందుతున్న పలు కుటుంబాలను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పరామర్శించారు. వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య అధికారి భాను ప్రకాష్ కు సూచించారు. అస్వస్థతకు గురైన వారిని స్వయంగా పలకరించి ధైర్యంగా ఉండాలని అన్ని విధాలుగా అండగా ఉంటామని ఎమ్మెల్యే వారి భుజం తట్టారు. ఏ అవసరం వచ్చిన తన దృష్టికి తీసుకురావాలని స్థానిక వైద్యాధికారికి ఎమ్మెల్యే సూచించారు. వారికి మెరుగైన వైద్యం అందించి వారు కోలు కున్న తర్వాతే ఇంటికి పంపించాలని ఎమ్మెల్యే వైద్యులకు సూచించారు. అస్వస్థకు గురై ఆందోళన చెందుతున్న వారిని ఎమ్మెల్యే పలకరించి భయ పడవద్దని మీకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. అనంతరం శిథిలావస్థకు చేరుకున్న ఆసుపత్రి భవనాలను ఎమ్మెల్యే పరిశీలించారు తక్షణం నూతన భవన నిర్మాణానికి సంబంధించి చర్యలు తీసుకుంటానని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. నూతన భవనం మంజూరు తో పాటు ఆసుపత్రిలో మెరుగైన వసతులు కల్పించేలాచర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తెలిపారు. ఎమ్మెల్యే వెంట ఓడి చెరువు మండల కన్వీనర్ జయచంద్ర మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి టిడిపి సీనియర్ నాయకులు తుమ్మల మహబూబ్ బాషా, సామకోటి ఆదినారాయణ, అంజనప్ప ,నిజాం వలి, అరిఫ్,,షాను , జౌలీ బాబా, అంజి , సోము, ఓబుల రెడ్డి , కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రైతులు మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలి : ఏవో కె.సి చందన



**పెనుకొండ జులై 8 మనం న్యూస్ :** రైతులు మొక్కజొన్న పంటలో సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఏవో చందన తెలిపారు. మండల పరిధిలోని కోనాపురం మరియు ఇస్లాపురం గ్రామాలలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు ఆశించకుండా నేఫియర్ రకం గడ్డిని మొక్కజొన్న పంట చుట్టూ రెండు లేదా మూడు వరస లలో నాటుకోవడం మంచిదని లేదా కత్తెర పురుగు నివారణకు ఒక లీటర్ నీటికి 0.5 గ్రాముల ఇమామెక్టిన్ బెంజోయేట్ కలిపి పిచికారి చేయాలని,ప్రస్తుతం సాగు చేస్తున్న పంటలకు బీమా చేయించడం వలన పంట నష్టపోయిన రైతులు పరిహారం పొందగలరని తెలిపారు. అనంతరం భూ పరీక్ష ఫలితాల పత్రాలను రైతులకు పంపిణీ చేశారు. అదేవిధంగా పట్టు పరిశ్రమ శాఖ టెక్నికల్ అసిస్టెంట్ టాల్ స్టాయ్ ప్రస్తుతం పట్టు పరిశ్రమ శాఖ అమలులో ఉన్న పథకాల గురించి కులంకుశంగా రైతులకు వివరించారు. కౌన్సిలర్ హనుమంతు, ఏఈఓ అశోక్, పశు సంవర్ధక శాఖ, రైతు సేవా కేంద్రం సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.



## ఘనంగా డా. వై ఎస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలు

పాల్గొన్న మండల వైసీపీ నేతలు, కార్యకర్తలు, అభిమానులు



**తనకళ్ళు,జులై 8(మనం న్యూస్):** కదిరి నియోజకవర్గ సమన్వయకర్త బియస్ మక్బూల్ అహ్మద్ ఆదేశాల మేరకు మంగళవారం తనకల్లు మండల వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మబ్బు అశోక్ వర్ధన్ రెడ్డి ఆధ్వర్యంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్సార్ 76 వ జయంతి వేడుక ఘనంగా జరిగింది. అనంతరం కేక్ కట్ చేసి ఒకరి ఒకరికి తినిపించుకుని ఆనందం వ్యక్తం చేసారు.కన్వీనర్ అశోక్ వర్ధన్ రెడ్డి మాట్లాడుతూ వైయస్సార్ పేదలకు చేసిన కార్యక్రమలు రెండు రూపాయలకే బియ్యం,రైతులకు ఉచిత కరెంటు, పేదలకు ఇల్లు, ఆరోగ్యశ్రీ మొదలైన కార్యక్రమాలు ప్రజలకు అందించారని, ఈసందర్భంగా తెలిపారు. తనకల్లు మండల ఎంపీటీసీలు, సర్పంచులు , మండల కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు.

## జాతీయ అవార్డు అందుకున్న డిజైనర్ నాగరాజు



**ధర్మవరం జులై 08 మనం న్యూస్ :** ధర్మవరం పట్టణానికి చెందిన చీరల డిజైనర్ జుజారే నాగరాజుకు డిజైన్ డెవలప్మెంట్ లో జాతీయ అవార్డు లభించింది.న్యూ ఢిల్లీకి చెందిన డెవలప్మెంట్ కమీషనర్, హ్యాండ్లూమ్ విభాగం వారు, చేనేత, డిజైన్ డెవలప్మెంట్, మార్కెటింగ్ లో జాతీయ అవార్డు లను ప్రకటించారు. ఇందులో ధర్మవరం పట్టణానికి చెందిన జూజారె నాగరాజుకు డిజైన్ డెవలప్మెంట్ లో జాతీయ అవార్డు వరించింది. దేశ వ్యాప్తంగా 19 అవార్డులను ప్రకటించగా ఆంధ్రప్రదేశ్ కు మూడు అవార్డులు వరించాయి. గతంలో రాష్ట్ర స్థాయి అవార్డులను ఎన్నో అందుకొని, గవర్నర్, రాష్ట్రపతి ప్రశంసలు అందుకున్న శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం పట్టణానికి చెందిన జూజారె నాగరాజుకు జాతీయ అవార్డును సోమవారం జరిగిన జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా అవార్డును ప్రకటించారు. న్యూఢిల్లీలో ప్రధాని నరేంద్ర మోదీ చేతుల మీదుగా నాగరాజు అవార్డును అందుకోనున్నారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో మొదటి సారి జాతీయ అవార్డురావటం,అదేవిదంగాడిజైన్డెవలప్మెంట్ లో మొదటి సారి ఆంధ్రప్రదేశ్ కు ఈ అవార్డు దక్కడంతో ధర్మవరం చేనేత కార్మికులు హర్షం వ్యక్తం చేసారు.

## ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు

**పెనుకొండ జులై 8 మనంన్యూస్ :** మండల పరిధిలోని చంద్రగిరి గ్రామంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూల మాలలు వేసి కేకును కట్ చేసి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ జనహృదయనేత, సంక్షేమ ప్రదాత, రైతు బాంధవుడు, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్రెడ్డి,పేదప్రజల కోసం ఆరోగ్యశ్రీ, 108, 104 ఫీజు రియంబర్స్మెంట్ మొదలగు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిన మహెూన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో దుద్దేబండ పంచాయతీ సర్పంచ్ గౌతమి శ్రీకాంత్ రెడ్డి, మాజీ సింగల్ విండో అధ్యక్షులు సల్లా సూర్య ప్రకాశ్ రెడ్డి, వైయస్సార్సీపి ఐటి ఫోరం సభ్యులు ముకుంద రెడ్డి, వీరనారాయణరెడ్డి, ఓబిరెడ్డి,నాగార్జున, బాబ్జి రెడ్డి, ప్రసాద్ రెడ్డి, రామంజి, రవీంద్రారెడ్డి, దినేష్,నరేష్,అనీల్ తదితరులు పాల్గొన్నారు.




# జన హృదయ నేత.. డాక్టర్ వైఎస్ఆర్

- వైఎస్ చలవతోనే రాయలసీమకు కృష్ణా జలాలు..రైతులకు ఉచిత విద్యుత్
- వైఎస్ఆర్ స్ఫూర్తితోనే వైఎస్ జగన్ ఐదేళ్ల పాలన
- వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి
- అనంతలో మహానేత వైఎస్ఆర్‌కు ఘన నివాళి
- సేవా కార్యక్రమాలు చేపట్టిన వైసీపీ శ్రేణులు
- రక్తదానం చేసిన 130 మంది నాయకులు, కార్యకర్తలు





**అనంతపురం, జూలై 08 మనం న్యూస్ ప్రతినిధి :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి జన హృదయ నేత అని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి కొనియాడారు. వైఎస్ఆర్ భౌతికంగా లేకపోయినా అందరి హృదయాల్లో బతికే ఉన్నారని తెలిపారు. మంగళవారం అనంతపురంలో డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వైసీపీ జిల్లా కార్యాలయం వద్ద వైఎస్ విగ్రహానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ప్రజాప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. అనంతరం వైసీపీ యువ జన విభాగం అనంతపురం జిల్లా అధ్యక్షుడు సాకే చంద్రశేఖర్ ఆధ్వర్యంలో రక్తదానశిబిరాన్నిఅనంత వెంకటరామిరెడ్డి ప్రారంభించారు. 130 మంది రక్త దానంచేశారు.అనంతరంవైసీపీఇంటెలెక్చువల్ వింగ్ విభాగం రాష్ట్ర కార్యదర్శి కట్టుబడితానీషా,రాష్ట్ర అధికార ప్రతినిధి శంకరయ్య, జిల్లా అధ్యక్షుడు రమేష్, నగరఅధ్యక్షుడుజయప్రకాష్‌రెడ్డి,దాసిరెడ్డిఆధ్వర్యంలో డెయిరీ ఆవిష్కరిం చారు. కమలానగర్‌లోఉన్న'నిరాశ్రయ'వృద్ధాశ్రమంలోఅన్నదానం నిర్వహించారు.

వై.ఎస్.ఆర్ విగ్రహానికి నివాళి..వైఎస్ఆర్ జయంతి సందర్భంగా నగరంలోని జిల్లా పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న వైఎస్. రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి వైసీపీ శ్రేణులతో కలిసి అనంత వెంకటరామిరెడ్డి నివాళి అర్పించారు. అనంతరం ప్రభుత్వ సర్వజనాస్పత్రి వద్ద అన్నదానం నిర్వహించారు. వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బీసీ రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో సర్వజనాస్పత్రిలో 108 వాహన సిబ్బందికి దుస్తులు పంపిణీ చేశారు. ఆ తర్వాత వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి మదన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో రాజీవ్ కాలనీ సమీపంలోని నేషనల్ పార్క్ వద్ద ఉన్న రాకేష్ వృద్ధాశ్రమంలో నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేశారు. ఆశ్రమంలో వృద్ధులతో కలిసి అనంత వెంకటరామిరెడ్డి కేక్ కట్ చేశారు. అనంతరం లక్ష్మీనగర్‌లో ఉన్న రెయిన్‌బో అనాథా శ్రమంలో బీసీ సెల్ నియోజకవర్గ అధ్యక్షుడు లక్ష్మన్న ఆధ్వర్యంలో అన్నదానం చేపట్టారు.

వైఎస్ స్ఫూర్తితో వైఎస్ జగన్ పాలన : వైఎస్. రాజశేఖరరెడ్డి స్ఫూర్తితోనే వైఎస్ జగన్ ఐదేళ్ల పాలన సాగిందని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. వైఎస్ఆర్ ముఖ్యమంత్రి అయ్యాక పేదరికాన్ని పోగొట్టడానికి అనేక చర్యలు తీసుకున్నారన్నారు. రాయలసీమ, ఉత్తరాంధ్రలో కరువును పారదోలడానికి జలయజ్ఞం ద్వారా 86 ప్రాజెక్టులకు రూపకల్పన చేశారన్నారు.నేడు రాయలసీమకు కృష్ణా జలాలు వస్తున్నాయంటే అది వైఎస్ రాజశేఖరరెడ్డి చలవతోనేనని అన్నారు. పోలవరం ప్రాజెక్టుకు అన్ని అనుమతులు తీసుకొచ్చి పనులు ప్రారంభించిన ఘనత కూడా వైఎస్ఆర్‌దేనని ఆయన తెలిపారు. పేదలకు విద్యను చేరువ చేయడానికి ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకాన్ని తెచ్చారని ఆయన గుర్తు చేశారు. దీని వల్ల వేలాది మంది ఉన్నత విద్యను అభ్యసించారన్నారు. అదేవిధంగా పేదలకు ఆరోగ్యశ్రీ పథకం ద్వారా కార్పొరేట్ వైద్యాన్ని అందించారని తెలిపారు. 108.. 104 వాహనాలను తెచ్చిన ఘనత కూడా వైఎస్ఆర్ దేనని అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్ అందించారన్నారు. వడ్డీ వ్యాపారస్తులు పీల్చిపిప్పి చేస్తుంటే మహిళా సంఘాలకు పావలా వడ్డీ రుణాలు అందించిన ఘనత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డిదని తెలిపారు. పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టించి వారి సొంతింటి కలను సాకారం చేశారన్నారు. పరిపాలకుడు అంటే ఎలా ఉండాలో తెలియజేసిన నాయకుడు వై.ఎస్.రాజశేఖరరెడ్డి అని కీర్తించారు. తండ్రి ఒక అడుగు ముందుకు వేస్తే ఆయన తనయుడిగా వై.ఎస్. జగన్‌మోహన్‌రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రెండు అడుగులు ముందుకు వేసి సంక్షేమ పథకాలు అందించినట్లు ఆయన చెప్పారు. వైఎస్ స్ఫూర్తితో ఆయన ఆశయ సాధన కోసం తాము పని చేస్తామని అనంత వెంకటరామిరెడ్డి స్పష్టం చేశారు.

# బాల్య వివాహ నిరోధకంపై అవగాహన కార్యక్రమం



**అగళి,జులై 08 మనంన్యూస్ :** మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయపు సమావేశ భవనంలో జిల్లా కలెక్టర్ మేజిస్ట్రేట్ శ్రీ సత్య సాయి జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీమతి శ్రీదేవి, ఆదేశాల మేరకు జిల్లా బాలల పరిరక్షణ విభాగం నుండి డిసిపిఓ మహేష్ ఆధ్వర్యంలో స్థానిక ఐసిడిఎస్ సిడిపిఓ నాగమల్లేశ్వరి సహకారంతో మంగళవారం అగలి మండల ప్రజా పరిషత్ అధికారి రాజేంద్రప్రసాద్, మండల తాసిల్దార్ సుబ్బారావు, ఆధ్వర్యంలో బాల్య వివాహ నిరోధకంపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. కర్ణాటక సరిహద్దున ఉన్న అగలి మండలం నందు మండల స్థాయిలో గ్రామస్థాయి బాల్య వివాహ నిరోధక కమిటీలు బాలల హక్కుల పరిరక్షణ కమిటీ సభ్యులు చైర్పర్సన్ అయినా 11 సచివాలయాల కమిటీలకు బాల్య వివాహ నిషేధ చట్టం 2006,బాలల పై లైంగిక వేధింపుల నిషేధ చట్టం 2012, ఏపీ మోడల్ రూల్స్ జీవో ఎంఎస్ నెంబర్ 31%డ%39 గ్రామస్థాయి బాల్య వివాహ నిరోధక కమిటీ యొక్క బాధ్యతల గురించి డిసిపిఓ మహేష్ అవగాహన కల్పించటం జరిగినది. సిడిపిఓ నాగమల్లేశ్వరి బాల్య వివాహ నిరోధకతపై కమిటీ బాధ్యతలను తెలియపరిచారు ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా హాజరైన జడ్పిటిసి ఉమేష్ బాల్యవివాహాల నిరోధన అందరి యొక్క బాధ్యత అని తెలియపరిచారు. కన్వీనర్ తిప్పే స్వామి బాల్యవివాహాల నిర్మూలనలో ప్రతి ఒక్కరూ బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. మండల స్థాయి అధికారులు తహసిల్దార్ సుబ్బారావు ఎంపీడీవో రాజేంద్రప్రసాద్ ఏపిఎం సురేష్ బాల్య



వివాహం జరుగుచున్నట్లు తెలిసిన వెంటనే నిలుపుదలకిబాధ్యత తీసుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, విఆర్వోలు,సచివాలయసిబ్బంది పోలీసులు, పాఠశాలఉపాధ్యాయులు, అంగన్వాడీ కార్యకర్తలు, స్వచ్ఛందసంస్థలు పాల్గొనడం జరిగింది.ఈ శిక్షణా కార్యక్రమం నకు స్థానిక ఐసిడిఎస్ సూపర్వైజర్ లీలావతి,ప్రొటెక్షన్ ఆఫీసర్ నాగలక్ష్మి,వనజాక్షి, తేజస్విని,ప్రసన్నలక్ష్మి,ఏఎస్సై శ్రీరాములు,ఆర్ డి టి ఏటీఎల్ ఓబులేష్ తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ఆర్ ఆశయాలకోసం కలసికట్టుగా పాటు పాడుదాం : చెన్నకేశవ రెడ్డి

**పామిడి,జులై 08,మనంన్యూస్ :** స్థానిక మండల పరిధిలోని వైఎస్ఆర్సీపీ నాయకులుదివంగత మహనేత,అపర భగీరథుడు మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాల కోసం మనమందరం కలసికట్టుగా పాటుపడుదామని వైఎస్ఆర్సీపీ జిల్లా ఆర్గనైజేషన్ సెక్రటరీ పెమ్మక చెన్నకేశవ రెడ్డి పట్టణ అధ్యక్షుడు నాగుర్ ఈశ్వర్ రెడ్డి తెలిపారు.మండల కేంద్రమైన పట్టణంలో వైసీపీ ఆధ్వర్యంలో వైఎస్ఆర్ 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.పార్టీ శ్రేణులు వైఎస్ఆర్ సర్కిల్ చేరుకుని వైఎస్ఆర్ విగ్రహంనకు పూలహారంవేసి ఘన నివాళులు అర్పించారు.అనంతరం కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు.ఈ సందర్బంగా చెన్నకేశవ రెడ్డి మాట్లాడుతూ రాజన్న రాజ్యంలో రైతులు,మహిళలు,విద్యార్థులు,యువకులు,కార్మికులు,అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కోసం ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తూ ప్రతి ఒక్కరి గుండెలో రాజన్న గూడుకట్టుకుని మరణంలేని మహానేత గా చరిత్రలో పదిలంగా వైఎస్ఆర్ మిగిలిపోయారని రాజన్న సేవలను ఆయన కొనియాడారు.మండలంలోని వైఎస్ఆర్సీపి ప్రజా ప్రతినిదులు,పార్టీ ప్రతినిధులు, నాయకులు,కార్యకర్తలు,అభిమానులు,అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.



## జర్నలిస్టు పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ..

- ట్రస్ట్ వ్యవస్థాపక అధ్యక్షులు దొడ్డప్ప ఎంఈఓ లు ముఖ్య అతిథులుగా హాజరు..
- భవిష్యత్తులో జర్నలిస్టులకు మరిన్ని సంక్షేమాలు అందిస్తాం..



**అనంతపురం జూలై 08, మనం న్యూస్:** అమ్మ దీవెన ట్రస్ట్ సౌజన్యంతో జర్నలిస్ట్ పిల్లలకు నోట్ పుస్తకాలు పంపిణీ కార్యక్రమం ఏపీయూడబ్ల్యూజే ఆధ్వర్యంలో చేపట్టారు. మంగళవారం స్థానిక ఏపీయూడబ్ల్యూజే కార్యాలయంలో యూనియన్ సభ్యుల నోట్ పుస్తకాల పంపిణీ కార్యక్రమాని నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ప్రింట్ మీడియా పట్టణ ప్రధాన కార్యదర్శి బి.వెంకటరాముడు అధ్యక్షతన వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు అమ్మదీవెనట్రస్ట్ వ్యవస్థాపకులు మేస్త్రి దొడ్డప్ప,గుంతకల్లు మండల విద్యాశాఖ అధికారులు మస్తాన్ రావు, సుబ్బరాయుడు, ఏపీయూడబ్ల్యూజే నియోజకవర్గం అధ్యక్షులు జిఎం రఫీ, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు శ్రీనివాసులు, ఎలక్ట్రానిక్ మీడియా కార్యదర్శి శివారెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అమ్మ దీవెన ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్డప్ప జర్నలిస్టులను గుర్తించి జర్నలిస్టు పిల్లలకు పుస్తకాలు ఇవ్వడం గొప్ప విషయం అన్నారు. ఎందుకంటే జర్నలిస్టు పిల్లలు భవిష్యత్తులో ఉన్నత స్థాయిలో ఉండాలని ఒక ఆలోచనతో నోట్ పుస్తకాలు ఇవ్వడం ఒక చిన్న గిఫ్ట్ అయినప్పటికీ పిల్లల చదువులకు ఉపయోగపడుతుందని తన వంతు ఇవ్వడం ఇది గొప్ప విషయం అన్నారు. అలాగే ఇలాంటి కార్యక్రమాలు ఏపీయూ డబ్ల్యూజే ఆధ్వర్యంలో మరిన్ని సంక్షేమాలు అందిస్తామని తెలియజేశారు అదేవిధంగా అమ్మ దీవెన ట్రస్ట్ వ్యవస్థాపకులు దొడ్డప్ప జర్నలిస్టులకు అండగా ఉంటానని ముందుకు రావడం ఆయనకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ పాత్రికేయులు హరిగోపాలరావు, జన విజ్ఞాన వేదిక హరి ప్రసాద్, గుంతకల్లు ఏపీయూడబ్ల్యూజే జర్నలిస్ట్ యూనియన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోండి

**పామిడి జూలై 8 మనం న్యూస్ :** స్థానిక మండలంలో గల మెట్ట భూముల్లోపండ్లతోటల పెంపకాన్ని పేద రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఎంపిడిఓ తేజోష్న సూచించారు. మండల పరిధిలోని నెమళ్లపల్లి గ్రామంలో మంగళవారం జాతీయ ఉపాధి హామీ పథకం కింద పండ్ల తోటల పెంపకం కార్యక్రమాన్ని లాంచనంగా ఆమె ప్రారంభించారు.మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ వైకాపా పాలనలో ఆగిపోయిన పండ్ల మొక్కల పెంపకాన్ని చంద్రబాబు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వం తిరిగి ప్రారంభించిందన్నారు. కేంద్ర ప్రాయోజిత కార్యక్రమాల అమలుపై వైకాపా శ్రద్ధ పెట్టకుండా పక్కదారి పట్టించిన ఫలితంగా అనేక పథకాలు పడకేసాయని ఆరోపించారు. చంద్రబాబు చతురతతో 18శాఖలను అనుసంధానం చేసి వేలకోట్ల నిధులు తెచ్చి అభివృద్ధి చేపట్టారన్నారు. చంద్రబాబు నాయకత్వంలో పవన్ కళ్యాణ్ గ్రామాభివృద్ధి శాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాక గ్రామీణ ప్రాంతాల్లో ప్రగతి పనులు వేగం పుంజుకున్నాయన్నారు. ఉపాధి నిధులద్వారాగోకులం షెడ్లు నిర్మాణం, సిమెంట్ రహదారులు నిర్మించుకొన్నామన్నారు. ఇదే విధంగా ప్రస్తుతం మెట్ట భూముల్లో పండ్ల తోటల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.పేద రైతులకు ఉచితంగా పండ్ల మొక్కలతో పాటు నిర్వహణ ఖర్చుల కింద ఎకరాలు మూడు సంవత్సరాలకు రూ.లక్ష చొప్పున మంజూరు చేస్తున్నట్లు వివరించారు. రాయదుర్గం నియోజకవర్గంలో 500 ఎకరాల్లో వివిధ రకాల పండ్ల తోటలు పెంచాలని నిర్ణయించగా, ఇప్పటికే 200 ఎకరాల్లో రైతులు ముందుకు వచ్చారన్నారు. అర్హులైన పేద రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగ చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఎంపిడిఓ తేజోష్న, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ ప్రభాకర్‌చౌదరి,ఏపిఓ ,బొల్లు శ్రీనివాసరెడ్డి, సంజీవ,తదితరులు పాల్గొన్నారు.



# మూసేసిన ప్రభుత్వ పాఠశాలలను తెరిపించాలి

- పెండింగ్లో ఉన్న 4200 కోట్ల ఫీజు బకాయిలను విడుదల చేయాలి
- ఉన్నత చదువులు చదువుకోడానికి అడ్డుగా ఉన్న జీవో నెంబర్ 77 రద్దు చేయాలి
- పిడిఎస్యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్
- పిడిఎస్‌యు విద్యార్థి సంఘం ఆధ్వర్యంలో అనంతపురం జిల్లా కలెక్టర్ కార్యాలయం దగ్గర ధర్నా, డిఆర్ఓ మలాలాకి వినతి

**అనంతపురం జూలై 8 మనం న్యూస్ :** అనంతపురం కలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం పి.డి.ఎస్.యు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ధర్నా కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి జి వీరేంద్ర ప్రసాద్, జిల్లా కోశాధికారి బందారు శంకర్ మాట్లాడుతూ పెండింగ్లోఉన్న 4200 కోట్లు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలనుప్రభుత్వం వెంటనే చెల్లించాలిషరతులు లేకుండా తల్లికి వందన పథకాన్ని అందరికీ అమలు చేయాలి ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులను కల్పించాలి. మెడికల్ కళాశాలలో ప్రైవేటీకరణ ఆపాలి పెండింగ్‌లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు 4200 కోట్లు వెంటనే విడుదల చేయాలని అంటూ ఉన్నత చదువులుచదువుకోవడానికి అడ్డుగా ఉన్నటువంటి జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేయడం జరుగుతా ఉంది. గత సంవత్సరం నుంచి ఈ సంవత్సరం వరకు ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు పెండింగ్లో ఉండడం వల్ల బీటెక్ కళాశాలలో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులుపడ్డారు.బీటెక్ కంప్లీట్ అయినటువంటి విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా ఫీజు నెంబర్స్ మెంట్ బకాయిలు ప్రభుత్వం నుంచి రానందున ఆ ఫీజు మీరు చెల్లించాలని విద్యార్థులను కాలేజ్ యాజమాన్యం తీవ్ర ఇబ్బందులకు గురి చేయడం జరిగింది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో 2400 కోట్ల మేర ఫీజు నెంబర్స్మెంట్ బకాయిలు ప్రవేశపెట్టిన, ఇంతవరకు కళాశాల ఖాతాలో పడక పోవడం వల్ల రాబోయే రోజుల్లో ఎంసెట్, డిగ్రీ , పీజీ కౌన్సిలింగ్ లు ఉన్న నేపథ్యంలో విద్యా ర్థులపై చదువులు చదవాల లేదా అనే సందిగ్ధంలో ఉన్న పరిస్థితి ఈ పరిస్థితిపై ఆరా తీసి కనీసం కూటమి ప్రభుత్వం విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని బకాయిలపై స్పష్టత నివ్వాలి. అలాగే జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని కోరడం జరుగుతోంది. రాష్ట్ర వ్యాప్తంగా 40 వేలకు పైగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు సరిగా లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. గత ప్రభుత్వం నాడు నేడు కింద చేసిన పనులు నిలిచిపోవడం, తరగతి గదులు, సరైన బాత్రూం, మినరల్ వాటర్ సదుపాయాలు పోవడం వలన తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారు. అలాగే తల్లికి వందనం పథకాన్ని 15 వేల రూపాయలు ప్రతి తల్లికి అందజేస్తామని, చెప్పి ఇంట్లో ఎంతమంది చదివితే అంతమందికి ఈ పథకాన్ని అమలు చేస్తామనిచెప్పిఈరోజుషరతులపేరుతో అనేకమందికి తల్లికి వందనం అమలు చేయని పరిస్థితి మీరు చెప్పిన విధంగానే 13000 కాకుండా 15 వేల రూపాయలు ఇవ్వాలని కోరడం జరుగుతా ఉంది.ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులు మెడికల్ విద్య చదువుకోడానికి అడ్డుగా ఉన్న 107 108 జీవోను రద్దు చేయాలని రాష్ట్రంలో 17 నూతన వైద్య కళాశాలలో 80 శాతం పూర్తి అయ్యి ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయి వాటిని పి4 విధానం తెచ్చి 66 సంవత్సరాలు కార్పొరేట్ ప్రైవేట్ వ్యక్తులకి లీజుకి ఇవ్వాలని నిర్ణయించుకొని 1800 మెడికల్ సీట్లను రద్దు చేయాలని కూటమి ప్రభుత్వం జాతీయ మెడికల్ కౌన్సిల్ కి లేక రాయడం ఒక రకంగా మెడికల్ విద్యని విద్యార్థులకు దూరం చేయడమే అవుతుంది దీనిపై కూటమి ప్రభుత్వం ఆలోచించి మెడికల్ విద్యనుఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ విద్యార్థులకు చేరువ చేసేలాగా నిర్ణయం తీసుకొని రాష్ట్రవ్యాప్తంగా 17 మెడికల్ కళాశాలలో ప్రభుత్వమే రన్ చేయాలని ,107,108 జీవోను రద్దు చేయాలనీ, అలాగే సాంఘిక సంక్షేమ హాస్టల్లలలో ప్రస్తుత ధరలకు అనుగుణంగా మెస్ కాస్మోటిక్ చార్జీలను పెంచాలని పిడిఎస్యు విద్యార్థి సంఘం డిమాండ్ చేస్తా ఉంది. రాష్ట్ర వ్యాప్తంగా జీవో నెంబర్ 117 ద్వారా మూసివేసిన ప్రభుత్వ పాఠశాలలను తెరిపించాలి.పెండింగ్లో ఉన్నటువంటి 4200 కోట్ల ఫీజు రివర్స్మెంట్ బకాయిలను విడుదల చేయాలి. ఉన్నత చదువులు చదువుకోడానికి అడ్డుగా ఉన్న జీవో నెంబర్ 77ను తక్షణమే రద్దు చేయాలి. మెడికల్ కళాశాల మెడికల్ కళాశాల ప్రైవేటీకరణ ఆపాలి. 107 108 జీవోను రద్దు చేయాలి. తల్లికి వందన పథకాన్ని షరతులు లేకుండా అమలు చేయాలి.నిరుద్యోగ భృతి అమలు చేయాలి. ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలి. రాష్ట్రవ్యాప్తంగా గుర్తింపు లేకుండా నడుస్తున్న కార్పొరేట్ ప్రైవేట్ విద్యాసంస్థలను రద్దు చేయాలని ఫీజుల నియంత్రణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలనీ లేకపోతే పెద్ద ఎత్తున ఉద్యమాలకు శ్రీకారంచుడతామనితెలియజేస్తూ ఈ కార్యక్రమంలో పిడిఎస్యు జిల్లా నాయకులు తేజ, మహేంద్ర, ఉత్తేజ్, ధనుంజయ, పాల్గొనడం జరిగింది.

## అప్పు తీర్చమని గట్టిగా అడిగినందుకు మహిళ హత్య... నిందితుడు అరెస్ట్



డిఎస్‌పి హేమంత్ కుమార్

**ధర్మవరం జూలై 08 మనం న్యూస్ :** అప్పు తీసుకొని ఎంతకాలమైన తీర్చక పోవడంతో గట్టిగా అడగడంతో కోపంతో రెచ్చిపోయి మహిళ యని కూడా చూడకుండా హత్య చేసాడో ప్రబుద్ధుడు. పట్టణంలోని గీతా నగర్ కు చెందిన రమాదేవి వద్ద పదివేల రూపాయలను అదే వీధికి చెందిన యలమల రాజశేఖర్ (చాకలి శేఖర్) అప్పు తీసుకున్నాడు. అయితే ఎంతకాలమైన బాకీ చెల్లించకపోవడంతో రమాదేవి చాకలి శేఖర్‌ను అందరి ముందు గట్టిగా అడిగింది. దీన్ని అవమానంగా భావించిన రాజశేఖర్ అలియాస్ చాకలి శేఖర్ రమాదేవిని విచక్షణా రహితంగా కొట్టాడు. తీవ్రంగా గాయపడిన రమాదేవి ఆస్పత్రిలో వైద్య చికిత్సలు పొందుతూ మృతి చెందడం జరిగింది. ఈ హత్య కేసులోని నిందితుడు రాజశేఖర్ అలియాస్ చాకలి శేఖర్ ను మంగళవారం పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా డిఎస్పి హేమంత్ కుమార్ వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రెండేళ్ల క్రితం రాజశేఖర్ అలియాస్ చాకలి శేఖర్ రమాదేవి వద్ద రు. 10వేలు అప్పుగా తీసుకోవడం జరిగిందన్నారు. ఎంతకాలమైన తీసుకున్న అప్పు చెల్లించక పోవడంతో రమాదేవి పదేపదే అప్పు విషయాన్ని అడిగినప్పటికీ అతడు ఇవ్వలేదన్నారు. జూన్ 29 వ తేదీ సాయంత్రం ముద్దాయి రాజశేఖర్ రమాదేవి ఇంటికివెళ్లి,తనవద్ద ఉన్నప్పుడు బాకీ తీరుస్తానని, కనుక పదే పదే అడుగవద్దని అనడంతో ఈ విషయంలో వారిరువురి మధ్య గొడవ జరిగిందన్నారు. రెచ్చిపోయిన చాకలి శేఖర్ రమాదేవి చెంపలకు కొట్టి, ఆమె అరవకుండా నోరు మూసి పెట్టి రెండు చేతులతో క్రిందకు తోసాడన్నారు. రమాదేవి కింద పడిపోగానే, అక్కడే ఉన్న టెంకాయ తాడు తీసుకొని రమాదేవి గొంతుకు గట్టిగా తాడుతో బిగించాడన్నారు. తదుపరి రాజశేఖర్ పరారీ కావడం జరిగిందన్నారు. రమాదేవి ప్రాణాలతో బయటపడి ఆ రోజే ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొంది, మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రిలో చేరడం జరిగిందన్నారు. అక్కడ చికిత్స పొందుతూ ఈనెల నాలుగవ తేదీన మృతి చెందిందన్నారు. ఆమె హత్య కేసులోని నిందితుడి కోసం పట్టణ సిఐ నాగేంద్ర ప్రసాద్, సిబ్బంది శివకుమార్, నాగాంజనేయులు, రాజప్ప,షాకీర్, బయన్న, సుధీర్ కుమార్, రాజన్నలు మంగళవారం అరెస్టు చేయడం జరిగిందని డి.ఎస్.పి. తెలిపారు. ఈ కేసును త్వరితగతిన ఛేదించి నిందితుడిని అరెస్టు చేసిన సిఐ,అతడి సిబ్బందిని డి.ఎస్.పి అభినందించారు.

## కూటమి ప్రభుత్వంతోనే రాష్ట్ర సంక్షేమం సాధ్యం



పథకాలపై ప్రజలను అడిగి తెలుసుకుంటున్న ఎమ్మెల్యే

**కదిరిరూరల్,జులై07(మనం న్యూస్):** 6వ రోజు సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలోపాల్గొన్నకదిరి నియోజకవర్గ శాసనసభ్యులు కందికుంట వెంకటప్రసాద్ మంగళవారం పాల్గొన్నారు.కూటమి ప్రభుత్వ ఏడాది పాలనను పురస్కరించుకుని కదిరి రూరల్ కొండమనాయుని పాల్యం గ్రామంలో నిర్వహిం చిన సుపరిపాలన లో– తొలి అడుగు కార్యక్రమంలో పాల్గొని. ఇంటింటికీ తిరిగి కరపత్రాల ద్వారా కూటమి ప్రభుత్వం ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించారు. ప్రభుత్వ పథకాలు అందుతున్న తీరుపై ఆరా తీశారు. ఈ సందర్భంగా తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను స్థానికులు శాసనసభ్యులు దృష్టికి తీసుకువచ్చారు. ఆయా సమస్యల పరిష్కారానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో గ్రామ టీడీపీ నేతలు ప్రజలు పాల్గొన్నారు.



## నిత్యవసర సరుకులు పంపిణీ చేసిన దాతలు



**అమడగూరు జూలై 8 మనంన్యూస్ :** శ్రీ సత్య సాయి జిల్లా అమడగూరు మండల పరిధిలోని గాజులపల్లి కూడలి నందు ఉన్నటువంటి శ్రీ మాతృశ్రీ వృద్ధాశ్రమం నందు కదిరి పట్టణ వాస్తవ్యులు స్వరాజ్యలక్ష్మి మరియు రమేష్ రెడ్డి ఇరువురు కలిసి ఆశ్రమానికి నిత్యావసర సరుకులను పంపిణీ చేయడం జరిగినది. అలాగే వారు మాట్లాడుతూ ఆశ్రమానికి ఎల్లవేళలా మా సహాయ సహకారాలు ఉంటాయని, తెలియజేయడం జరిగినది. వృద్ధాశ్రమ నిర్వాహకురాలు అరుణ్ జ్యోతి మాట్లాడుతూ మా ఆశ్రమానికి వచ్చినటువంటి రమేష్ రెడ్డి వారి బృందానికి ధన్యవాదములు అంటూ తెలియజేస్తూ మా వృద్ధాశ్రమానికి ఇలాంటి వారు ముందుకు వచ్చి నడిపించాలని తెలియజేస్తూ వారికి ధన్యవాదములు తెలపడం జరిగింది.

## మొక్కజొన్న సాగులో సస్యరక్షణ, ఎరువుల యాజమాన్యం గురించి అవగాహన



**హిందూపురం జూలై 08 (మనంన్యూస్):** సంతే బిదనూరు మరియు బెవనహల్లి గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి, హిందూపురంసురేంద్ర నాయక్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా మొక్కజొన్న సాగులో సస్య రక్షణ ఎరువులయాజమాన్యం గురించి తెలియచేయడం జరిగింది. అలాగే అన్నదాత సుఖీభవ పథకంలో పట్టాదారు పాస్బుక్ కి ఆధార్ లింక్ లేని కారణంగా కొంత మంది లబ్ధిదారుల జాబితాలో పేర్లు లేవని వాటికొరకు లింక్ చేయించుకొన్న యడల వారికి పథకం వర్తిస్తున్నది రైతులకు తెలియచేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది సిబ్బంది రవీంద్ర, చంద్ర శేఖర్, దిల్షాద్ గ్రామ పెద్దలు, రైతు సోదరులు పాల్గొన్నారు.

## ధర్మవరంలో వైఎస్ఆర్ జయంతి వేడుకలు



**ధర్మవరం జులై 08 మనం న్యూస్ :** దివంగతముఖ్యమంత్రి వై. ఎస్. రాజశేఖర్ రెడ్డి జయంతిని పురస్కరించుకొని వైసిపి శ్రేణులు మంగళవారం పట్టణ శివార్లలోని రేగాటిపల్లి సర్కిల్ లో గల వై.యస్.ఆర్ విగ్రహనికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కేక్ కట్ చేసి పుట్టిన రోజును ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో వైకాపా నాయకులు దేవర పల్లి అశోక్ కుమార్ రెడ్డి, దేవర పల్లి ఓబుళ రెడ్డి, మట్టెద్దుల పవన్ కుమార్ రెడ్డి, ప్రశాంత్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## బండమీదపల్లిలో భక్తి శ్రద్ధలతో మొహరం

**రాప్తాడు, జూలై 8,మనంన్యూస్:** రాప్తాడు మండలం బండమీదపల్లిలో గ్రామ పెద్దలు, ప్రజలు ఆధ్వర్యంలో భక్తి శ్రద్ధలతో మొహరం వేడుకలు నిర్వహిం చారు. వారం రోజులుగా గ్రామంలోని పీర్ల సావిడిలో పీర్ల స్వాములను నగలు, పూల మాలలతో అలంకరించి పూజలు నిర్వహించారు. పీర్ల పండగ వేడుకలకు స్థానికులు,మహిళలు పెద్ద ఎత్తున హాజరయ్యారు.





**ఆత్మకూరు .మనం న్యూస్ :** రాప్తాడు నియోజకవర్గం ఆత్మకూరు మండలం ఆత్మకూరు గ్రామ పంచాయితీ నందు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా చిన్న సన్నకారు రైతులకు పండ్ల మొక్కల పెంపకం కార్యక్రమానికి సంబంధించి అర్హులైన రైతులకు పండ్ల మొక్కలను అందించి వారి పొలాల నందు ప్లాంటేషన్ చేయడం జరిగింది ఈ కార్యక్రమానికి మండల కన్వీనర్ బోయ గంతి శ్రీనివాసులు డ్వామా పిడి సలీం భాష ఎంపీడీవో బిల్లే విజయలక్ష్మి ఏపీవో వెంకటనారాయణ ఈసీ సయ్యద్ బబ్లు టి ఏ రామ్మోహన మరియు ఇతర ఉపాధి హామీ సిబ్బంది మరియు కూటమి ప్రభుత్వ నాయకులు హాజరై పండ్ల మొక్కలను ప్లాంటేషన్ చేయడం జరిగింది కార్యక్రమంలో పాల్గొన్న ఆత్మకూరు మండల కన్వీనర్ బోయ శ్రీనివాసులు రాష్ట్ర తెలుగు నారాయణస్వామి మాజీ కన్వీనర్ హనుమప్ప చౌదరి రైతు సంఘం అధ్యక్షుడు రవీంద్ర రెడ్డి ప్రధాన కార్యదర్శి నరసింహ చౌదరి సాధికార చదివే వాల్మీకి కందల ఓబుల పతి క్లస్టర్ ఇంచార్జ్ వెంకటనారాయణ గ్రామ కమిటీ అధ్యక్షుడు బొమ్మయ్య రామకృష్ణ రామదాసు హక్కుల అన్న ఉమాపతి కురుబ ఆదినారాయణ కొత్తపల్లి ఆనందుపాల్గొన్నారు

## పొలం పిలుస్తోంది కార్యక్రమం




**బొమ్మనహాల్ జూలై 8 మనంన్యూస్ :** ఖరీఫ్ 2025 సీజన్ కు సంబంధించి రైతులకు వ్యవసాయపరంగా అవగాహన కార్యక్రమాల్లో భాగంగా మంగళవారం మండలం లోని గోవిందవాడ, డీ.హొన్నూరు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ నేపథ్యంలో వేరుశనగ సాగు చేస్తున్న రైతులకు విత్తన శుద్ధి ద్వారా పంట ఎదుగుదల బాగుంటుందని కావున ప్రతి ఒక్క రైతు వేరుశనగ విత్తడానికి ముందే ట్రైకోడెర్మా విరిడి తో విత్తన శుద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ మేరకు పొలంలో అక్కడక్కడ ఆముదం పంటను ఎర్ర పంటగా సాగు చేస్తే లద్దె పురుగు ఉధృతిని తగ్గించవచ్చునని అవగాహనా కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా జొన్న లేదా సజ్జ పంటలను పొలం చుట్టూ మూడు నుంచి నాలుగు వరుసలు కంచపంటగా వేయాలి,వేరుశనగ పంట 35 నుంచి 40 రోజుల కాలవ్యవధిలో ఉన్నప్పుడు ఎకరాకి 200 కేజీల జిప్సం వేయాలని తెలిపారు. అలాగే వ్యవసాయ భూమి ఉన్న ప్రతి ఒక్క రైతు ఆయా రైతు సేవ కేంద్రం సిబ్బందిని సంప్రదించి విశిష్ట సంఖ్యను పొందవలెనని తెలిపారు. భవిష్యత్తులో ప్రభుత్వం నుంచి అందే ప్రతి పథకానికి గుర్తింపు సంఖ్య తప్పనిసరిగా ప్రామాణికం అవుతుంది. అర్హత పొంది కూడా అన్నదాత సుఖీభవ కు అర్హత లేదు అని స్టేటస్ లో వస్తే సంబంధించిన డాక్యుమెంట్స్ తీసుకొని రైతు సేవ కేంద్రానికి వెళ్లి గ్రీవెన్స్ చేయించాలి. రైతులు సబ్సిడీపై డ్రిప్పు , స్ప్రింక్లర్ ఇరిగేషన్ పైపులు పొందాలని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సాయి కుమార్, రైతు సేవ కేంద్రం సిబ్బంది మరియు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది, రైతులు మరియు ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## గుత్తిలో వైయస్సార్ 76వ జయంతి కార్యక్రమం



**గుత్తి రూరల్ జులై 08 మనం న్యూస్ :** గుత్తి పట్టణంలో మంగళవారం పట్టణ మరియు మండల కన్వీనర్ మధుసూదన్ రెడ్డి,గంగరాజు ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువ నాయకుడు మంజునాథరెడ్డి హాజరయ్యారు. ముందుగా పట్టణంలోని గాంధీ సర్కిల్ లో గల వైఎస్ఆర్ విగ్రహానికి అలాగే గుత్తి ఆర్ఎస్లో గల వైయస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి ఒకరినొకరు తినిపించుకొని జోహార్ వైయస్ఆర్ అంటూ నినాదాలు చేశారు. అనంతరం వైయస్సార్ జయంతి సందర్భంగా నియోజకవర్గ సమన్వయకర్త వై వెంకట్రామిరెడ్డి ఆదేశాల మేరకు జిల్లా నాయకులు బళ్ళారి రాజకుమార్ రెడ్డి ప్రభుత్వ వైద్య శాలకు దాదాపుగా 30 వేల రుపాయులు విలువ చేసే స్వయంగా ఆక్సిజన్ ను ఉత్పత్తి చేసుకునే (ఆక్సిజన్ కాన్సన్ట్రేటర్) పరికరాన్ని వితరణ చేశారు. ఈ పరికరాన్ని నాయకులు మంజునాథ్ రెడ్డి చేతులమీదుగా వైద్యశాల డాక్టర్ ఎల్లప్పకి అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎల్లప్ప మాట్లాడుతూ..ఈ ఆక్సిజన్ కాన్సన్ ట్రేటర్ పరికరం ప్రజలకు ఎంతో ఉపయోగ^పడుతుందని ఈ పరికరాన్ని వైద్యశాలకు వితరణ చేసిన బళ్ళారి రాజకుమార్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం వైసిపి నాయకులు వైఎస్ఆర్ జయంతి సందర్భంగా వైద్యానికి వచ్చిన వారికి పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. అనంతరం వైసిపి నాయకులు మాట్లాడుతూ..డా. వైయస్ రాజశేఖరరెడ్డి సంక్షేమ పాలనలో రైతులు, ప్రజలు ఎంతో సంతోషంగా ఉండాలని అనేక పథకాలను అమలు చేశారని,వారు రాష్ట్రానికి చేసిన సేవలు ఎనలేనివని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కన్వీనర్ మధుసూదన్ రెడ్డి,యువ నాయకుడు మంజునాథ రెడ్డి,ఎంపీపీ విశాలాక్షి,చైర్మన్ వన్నూరు బి,నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు బిందె వరలక్ష్మి,పట్టణ అధ్యక్షురాలు హేమ,జిల్లా మైనార్టీ సెల్ అధ్యక్షుడు వైపి బాబు,మాజీ పట్టణ మండల కన్వీనర్లు హుస్సేన్ పీరా,గోవర్ధన్ రెడ్డి, రాష్ట్ర నాయకులు మల్లయ్యయాదవ్, సి.వి.రంగారెడ్డి,జిల్లా నాయకులు మైనుద్దీన్,ప్రవీణ్ కుమార్ యాదవ్,గురు ప్రసాద్ యాదవ్,బేడల వెంకట్రాముడు,హరీ జిరాక్స్ అధినేత రామ సుబ్బారెడ్డి,సుభాష్ రెడ్డి, రంగస్వామి,భీమ లింగప్ప,మున్సిపల్ మైనార్టీ అధ్యక్షుడు కటిక అన్వర్, మర్తాడు అన్సర్,డిష్ అన్వర్,బళ్లారి హరినాథ్ రెడ్డి,మున్సిపాలిటీ అధ్యక్షుడు మహమ్మద్ షఫీ,మున్సిపల్ మైనార్టీ సెల్ అధ్యక్షుడు నాగేంద్ర,మున్సిపల్ కౌన్సిలర్లు,గ్రామ సర్పంచులు,వైఎస్ఆర్సిపి అన్ని విభాగాల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ఘనంగా దివంగత మహానేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలు



**కళ్యాణదుర్గం జులై 8 మనం న్యూస్ :** అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రదాత వైయస్ఆర్ అభివృద్ధికి నడకలు నేర్పిన నేత మీ బాటలోనే నడచి మీ ఆశయాలను నెరవేరుస్తాం మహానేత వైఎస్ఆర్ 75వ జయంతి వేడుకలలో తలారి రంగయ్య అభివృద్ధి సంక్షేమ పథకాల ప్రధాత దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి అని కళ్యాణదుర్గం వైస్సార్సీపీ సమన్వయకర్త తలారి రంగయ్య వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణంలో నిర్వహించిన వైఎస్ఆర్ జయంతి వేడుకలలో ఎం.ఎల్.సి మంగమ్మ వైసీపీ రాష్ట్ర కార్యదర్శి బి తిప్పేస్వామి వైసీపీ ముఖ్య నాయకులు మాదినేని ఉమామహేశ్వర నాయుడు మున్సిపల్ చైర్మన్ తలారి రాజ్ కుమార్ కౌన్సిలర్లు నాయకులతో కలసి తలారి రంగయ్య పాల్గొన్నారు. కళ్యాణదుర్గం పట్టణంలోని అనంతపురం రోడ్డులో ఉన్న వైస్సార్ మెమోరియల్ పార్క్ లో వైఎస్ఆర్ విగ్రహానికి తలారి రంగయ్య పూలమాలలు వేసి నివాళు లర్పించారు. పట్టణంలోని వైఎస్ఆర్ సిపి కార్యాలయంలో రక్తదాన శిబిరాన్ని చేశారు. ఈ సందర్భంగా తలారి రంగయ్య మాట్లాడుతూ వైఎస్ఆర్ హయాంలో అభివృద్ధి పరుగులు పెట్టిందన్నారు ఆరోగ్య శ్రీ 108 104 అర్హులందరికీ ఇళ్ళు ఉచిత విద్యుత్ రుణ మాఫీ ఫీజు రీయంబర్స్మెంట్ తదితర ఎన్నో పథకాలను ప్రవేశ పెట్టి ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయార న్నారు. పేదలకు దేవడులాగా నిలిచి అపర భగీరథుడుగా మహానేత వైఎస్ఆర్ పేరొందారన్నారు ప్రతి ఒక్కరు స్మరించుకుంటున్న మహానాయకుడు వైయస్సార్ అని తెలిపారు. సంక్షేమానికి పేట్టిన పేరు వైఎస్ఆర్ అని రైతుల విద్యార్థుల బడుగు బలహీన వర్గాల మైనారిటీల సంక్షేమం కోసం ఆలోచించి ప్రతి ఒక్కరికి అండగా నిలిచారన్నారు రైతును రాజు చేసింది వైఎస్ఆర్ అని అన్నారు. మహా నేత ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు వైఎస్ఆర్ పాలన స్వర్ణయుగంగా సాగిందన్నారు వారి హయాంలో రాష్ట్రంలో ఎక్కడా పూరిగుడిసె లేకుండా అర్హులందరికీ పక్కా భవనాలు ఇచ్చి దేశానికే ఆదర్శంగా నిలిచారన్నారు. వైఎస్ఆర్ బాటలోనే పయనించి వారి ఆశయాలను సాధిస్తామన్నారు. జోహార్ వైఎస్ఆర్వైఎస్ఆర్ జోహార్ అంటూ పెద్దఎత్తున కార్యకర్తలు నినదించారు

## బాబు షూరిటీ మోసం గ్యారెంటీ క్యూ ఆర్ కోడ్ ఆవిష్కరణ



**హిందూపురం జూలై 08 (మనంన్యూస్):** ఎన్నికల్లో కూటమి ప్రభుత్వం ఇచ్చిన సూపర్ -6 పథకాలు ఏ ఒక్కటి అమలు చేయని తీరుకు నిరసనగా పార్టీ అధ్యక్షులు,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న రీకాలింగ్ బాబు క్యూర్ కోడ్ పోస్టర్ ను పట్టణంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మంగళ వారం హిందూపురం నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీమతి " దీపిక వేణు రెడ్డి పార్లమెంట్ ఇంచార్జ్ రమేష్ రెడ్డి, మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చౌలూరు మధుమతి రెడ్డి ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో మునిసిపల్ వైస్ చైర్మన్ లు పియస్.జబివుల్లా, బలరాం రెడ్డి, పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు తది తరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## "బాబు షూరిటీ-మోసం గ్యారంటీ" కరపత్రాలు విడుదల

- మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి

**ఓడి చెరువు, జూలై 08, మనం న్యూస్:** మాజీ ఎమ్మెల్యే దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారంబాబు షూరిటీ-మోసం గ్యారంటీ కరపత్రాలు విడుదల చేశారు. అంతకుముందు దివంగత మహనేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యకర్తలు నాయకులు సమావేశంలోచంద్రబాబు మేనిఫెస్టో ను గుర్తుకు తెస్తూ ఓడి చెరువు మండలం లోని వైస్సార్ సర్కిల్ నందు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి ఆధ్వర్యంలో 2024 ఎన్నికల మేనిఫెస్టో లో చంద్రబాబు ఇచ్చినటువంటి హామీలను గుర్తు చేస్తూ ప్రజలను వంచిస్తున్న తీరును వివరిస్తూ పార్టీ రూపొందించిన బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ క్యూఆర్ కోడ్ స్కాన్ ను ఆవిష్కరించారు. చంద్రబాబు ప్రజలకు హామీలు ఇచ్చి మోసంచేస్తున్నతీరును ప్రతి ఇంటికి తీసుకెళ్లాలని పార్టీ శ్రేణులకు దుద్దుకుంట శ్రీధర్ రెడ్డి పిలుపు నిచ్చారు. మండల కన్వీనర్ లక్ష్మిరెడ్డి, కోళ్ల కృష్ణారెడ్డి,రాజు నాయుడు,మండలప్రజాప్రతినిధులు,పార్టీనాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్షయ వ్యాధిపట్ల ఎవరూ నిర్లక్ష్యం వహించరాదు

**పుట్టపర్తి జూలై 8 మనంన్యూస్ :** క్షయ వ్యాధి పట్ల ఎవరు నిర్లక్ష్యము వహించరాదని ప్రతిఒక్కరు అవగాహన కలిగి ఉండాలని, డిటిపి సూపర్వైజర్ ఆబిద్ భాషా ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పుట్టపర్తి మండల పరిధిలోని వెంకట గారి పల్లి గ్రామంలో మంగళవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రెండు వారాలకు మించి దగ్గు తో పాటు గళ్ళ పడడము, ఛాతిలో నొప్పి ఉండడము, ఉదయము సాయంత్రము జ్వరము రావడము, బరువు తగ్గడము, ఆకలి మందగించడము మొదలగు లక్షణములు ఉన్న వెంటనే వైద్యులను సంప్రదించవలెనని, క్షయ వ్యాధి ఉన్న వారికి ఉచిత వైద్య సదుపాయము , పౌష్టికారము కొరకు రూ 6000 ఇచ్చెదరని, క్షయ వ్యాధి వారితో పాటు సన్నిహితంగా ఉన్న వారికి సివైటి బి పరీక్షలు నిర్వహించి వ్యాధి నిర్ధారణ చేస్తారని తెలిపారు. వ్యక్తి గత శుభ్రత పరిసరాల పరిశుభ్రత పాటించి ప్రజలు ఆరోగ్య వంతమైన జీవనం సాగించాలని తెలిపారు ఈ కార్యక్రమములో ఎం పి హెచ్ ఎ లక్ష్మీనారాయణమ్మ ,రాజశేఖర్ ఆశలు రామకృష్ణమ్మ, లక్ష్మీదేవి 104 సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## రైతు సోదరులకు పనిముట్లు, ప్రతిఒక్కరికీ 20 లీటర్ల వాటర్ క్యాన్లు పంపిణీ





**హిందూపురం జూలై 08 (మనం న్యూస్) :** దివంగత మహానేత మాజీ ముఖ్యమంత్రి డా. వై.యస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతిని పురస్కరించు కుని హిందూపురం పట్టణంలోని బైపాస్ రోడ్డు రిలయన్స్ పెట్రోల్ బంక్ వద్ద ఉన్న స్థలంలో రాజన్న జయంతిని మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హిందూపురం నియోజకవర్గ వైసిపి నేత కొండూరు వేణుగోపాల్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు అబ్దుల్ ఘని, వైస్ చైర్మన్ బలరామి రెడ్డి, డా. అశ్వర్థ రెడ్డి, రాష్ట్ర సహాయ కార్యదర్శి కోటిపి హనుమంత రెడ్డి, సీనియర్ నాయకులు కొల్లకుంట ఆనంద రెడ్డి, పట్టణ కన్వీనర్ నాగరాజు, లేపాక్షి మండల అధ్యక్షుడు నారాయణ స్వామి, జెడ్పిటిసి బాణాల శ్రీనివాస్ రెడ్డి, చిలమత్తూరు మండల పార్టీ సీనియర్ నాయకులు శెట్టిపల్లి జగన్మోహన్ రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా వేణుగోపాల్ రెడ్డి పార్టీ శ్రేణులతో కలిసి మొదట వై.యస్.ఆర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి రైతు సోదరులకు సన్మానం చేశారు రైతు సోదరులకుపనిముట్లువిచ్చేసిన ప్రతిఒక్కరికీ 20 లీటర్ల వాటర్ క్యాన్లు పంపిణీ చేశారు. అదేవిధంగా కార్యక్రమానికి పెద్ద ఎత్తున హాజరైన రైతుసోదరులకు, పార్టీశ్రేణులకు,అభిమానులుఏర్పాటుచేసిన భోజన సదుపా యాన్ని ఏర్పాటు చేశారు.కార్యక్రమంలో కౌన్సిలర్లు మద్దన జయప్ప, అబిబుల్లా, మాజీ కౌన్సిలర్ డి.నాగభూషణ్‌రెడ్డి,బెస్తామాజీకార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనారాయణ, రవీంద్రుడు, సిపిసి సాదిక్, కట్ల భాషా, ఆర్ కె కలీల్, ఇలియాజ్, రియాజ్, రైతు సంఘం నాయకులు వెంకట్రామి రెడ్డి, గంగి రెడ్డి, విజయభాస్కర్‌రెడ్డి, మాజీ మండల కన్వీనర్‌బసిరెడ్డి,రూరల్‌జెడ్పిటిసి నాగభూ షణప్ప, కడపల పురుషోత్తం రెడ్డి, బసనపల్లి సుధాకర్ రెడ్డి, సోమశేఖర్ రెడ్డి, లేపాక్షి సర్పంచ్ ఆదినారాయణ, మాజీ సర్పంచ్ తిప్పన్న, మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు నరసింహా రెడ్డి, రమేష్ రెడ్డి, నవీన్ రావణ్, బెవనహళ్లి రామాంజన రెడ్డి,మల్లేష్, కొత్తపల్లిప్రభాకర్‌రెడ్డి, నలుగురు భాను పార్టీ సీనియర్ నాయకులు, రైతులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# విద్యార్థినులు సేవాగుణం అలవర్చుకోవాలి

**పుట్టపర్తి జూలై 8 మనం న్యూస్ :** విద్యార్థినులు, విద్యలోనే కాక సేవా గుణాలు కూడా కలిగి ఉండాలని ప్రముఖ పర్యావరణ వేత్త భాస్కర్ నాయుడు తెలిపారు.పుట్టపర్తి మండల పరిధిలోని జగరాజు పల్లి విజ్ఞాన్ నర్సింగ్ అకాడమీ ఇంచార్జ్ నారాయణరెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులతో ప్రముఖ పర్యావరణవేత్త విద్యార్థినులకు ప్రకృతి శక్తులను వినియోగించుకొని సమాజంలో శక్తివంతంగా ఉండడం ఎలా అన్న విషయాలను తెలియజేశారు. ఎంతోమంది రోగులకు సేవ చేసే మీకు మానసికంగా శారీరకంగా ఎక్కువ శక్తి అవసరమని ఆ శక్తిని తప్పక పొందాలని, సూర్య నాడి, చంద్ర నాడి సుసున్న నాడి ద్వారా ప్రత్యేకమైన శక్తులను పొంది శరీరంలో ఎలా పొందుపరచుకోవాలన్న యోగ విద్యలను నేర్పించారు. మండల కాలం లోపల మీరు ఉన్న స్థితి నుండి ఉన్నత స్థితికి తప్పక వెళ్తారని, ఇప్పుడున్న మానసిక శక్తి శారీరక శక్తి విశ్వాసం నాలుగు రెట్లు అధికంగా పెరుగుతాయని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో యోగా ఫిలాసఫర్ రాఘవేంద్ర రాజు మాట్లాడుతూ సేవ చేసే భాగ్యం అందరికీ రాదని మీకు అలాంటి అవకాశం దొరకడం పూర్వజన్మ పుణ్యమని సత్యసాయి అనుగ్రహంతో శ్రద్ధగా సేవ చేసి అందరి చేత నమస్కరించబడాలని తెలియజేశారు.ఆంధ్ర రాష్ట్రంలోని లక్షమంది యువతను శక్తివంతంగా జ్ఞానవంతంగా బాధ్యత గల ధీర యువతగా మార్చడానికి, ఏదైనా ప్రకృతి విపత్తులు జరిగినప్పుడు తక్షణమే ముందుకు వచ్చి సహాయ సహకారాలు అందించే విధంగా వారిని



చైతన్యపరిచి. శక్తివంచన లేకుండా కృషి చేస్తామని యువతను చెడు దారులు పట్టకుండా గంజాయి డ్రగ్స్ ,తదితర చెడ్డ అలవాట్లనుండి దూరం చేసి పర్యావరణ, పరిరక్షణ, ప్రాణాయామంతో ధ్యానం ఆసనాల నేర్పించి సమాజానికి తన వంతు బాధ్యతగా సేవలందించే విధంగా యువతను మార్చాలని భాస్కర్ నాయుడు ఆధ్వర్యంలో ముందుకు వెళ్తామని తెలియజేశారు.ఈ యోగ విద్యలు తెలుసుకున్న అనంతరం విద్యార్థినిలు అందరూ నేర్చుకున్న యోగాను 40 రోజులలో వాటిశక్తిని పొందుతామని నిరూపించి చూపిస్తామని ప్రమాణం చేశారు. ఈ కార్యక్రమంలో నేషనల్ హ్యూమన్ రైట్స్ కల్చర్ అండ్ నేచర్ డెవలప్మెంట్ ఆర్గనైజేషన్ స్టేట్ యూత్ ప్రెసిడెంట్ నితిష్ చౌదరి రంగస్వామి రెడ్డి కళాశాల సిబ్బంది నరేష్ తదితరులు పాల్గొన్నారు

# రెవెన్యూ లీలలు - తల్లికి వందనానికి నామాలు

**చిలమత్తూరు, జులై 8, మనం న్యూస్:** సత్యసాయి జిల్లా చిలమత్తూరు మండల పరిధిలో రెవెన్యూ అధికారుల నిర్వాకం బయటపడింది. రెక్కాడితే గాని డొక్కాడని ఓ నిరుపేద రైతుకూలీ ఆధార్ కార్డుకు వందల ఎకరాల భూమిని రెవెన్యూ అధికారులుఅనుసంధానించారు.మండల పరిధి లోని చాగలేరు రెవెన్యూ పరిధిలోని శానగానపల్లి చెందిన మాల చంద్ర పేరిట రెవెన్యూ పొలంలోని అన్ సెటిల్డ్ మొత్తం భూమి చేర్చారు. దీంతో కుటుంబ సభ్యులు ఆశ్చర్యపోయారు. తమకు తెలియకుండా అంతభూమి ఎలా వచ్చిందోనని అతడు భయపడిపోయారు. స్థానిక కేజీబీవీలో పదో తరగతి చదువుతున్న తమ కూతురు యశ్వితకు, సేవామందిర్ లో ఇంటర్ చదువుతున్న తన కుమారుడు విష్ణుకు ఇటీవల తల్లికి వందనం పథకం నిధులు ప్రభుత్వం నుంచి జమ కాలేదు. తమకు అన్ని అర్హతలున్నా డబ్బులు జమ కాకపోవడంతో తండ్రి చంద్ర ఆవేదన చెందుతూ గ్రామ సచివాలయానికి వెళ్లారు. తన బిడ్డలకు అన్నిఅర్హతలున్నాఎందుకు తల్లికి వందనం నిధులు జమ కాలేదని చంద్ర ప్రశ్నించారు. ఫిర్యాదును పరిశీలించిన సచివాలయం సిబ్బంది "మీ పేరిట వందల ఎకరాల భూమి ఉంది" అనీ, అందుకే తల్లికి వందనం నిధులు పడలేదనీ చెప్పడంతో



చంద్రభయభ్రాంతులకుగురయ్యారు. నిరక్షరాస్యు డు కావడంతో ఏమి జరుగుతుందోనని ఆందోళన తో పాటు తన బిడ్డలకు తల్లికి వందనం డబ్బులు పడకపోవడంతో ఆవేదన చెందారు. తనకు సెంటు భూమి కూడా లేదని సిబ్బందికి చెప్పాడు. అయితే తాము ఏమీ చేయలేమనీ, రెవెన్యూ అధికారులను సంప్రదించాలనీసలహాఇచ్చారు.దీంతో మంగళవా రం స్థానిక తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశారు. జరిగిన పొరపాటును గ్రహించిన తహసీల్దార్ ఉన్నతాధికారులను సంప్రదించి, వెంటనే తొలగించడానికి రెవెన్యూ సిబ్బందికి ఆదేశించారు. రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమే..!ఈ తతంగానికి రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యమే కారణమనే విమర్శలువెల్లువెత్తుతున్నాయి. రెవెన్యూ అధికారుల తప్పిదంతోనే వందల ఎకరాలు పేద రైతు కూలీ ఆధార్ కార్డుకు అనుసంధానించారని ఆరోపణలు వస్తున్నాయి.రెవెన్యూఅధికారులనిర్లక్ష్యానికి పేదల బిడ్డలుబలివుతున్నారనేవిమర్శలు వస్తున్నా యి. ఎకరం, పది, వంద ఎకరాలు కాకుండా రెవెన్యూ పొలంలోని మొత్తం అన్ సెటిల్డ్ భూమి ఆధార్ కార్డుఎలాజమచేస్తారనిమండలప్రజలు ప్రశ్నిస్తు న్నారు. అయితే అన్ని సర్వే నెంబర్లూ అన్ సెటిల్డ్ లో భూమి కావడంతో స్థానిక రైతులు ఊపిరి పీల్చుకున్నారు. తమ భూములు ఇలా బదలా యింపు జరిగి ఉంటే వందల మంది రైతులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సి ఉండేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల్లో కోత పెట్టడానికే ఈ జిమ్మిక్కులు చేస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. ఇలాంటి సిత్రాలు ఇక ఎన్ని ఉన్నాయో? రెవెన్యూ అధికారుల లీలలు ఏ మాత్రం ఉన్నాయోనన్న అనుమానం మండల ప్రజలకు కలుగుతోంది. మొత్తం మీద తల్లికి వందనం నిధులు వందల ఎకరాల భూమి ఉందనే సాకుతో తిరిగి ప్రభుత్వ పరం అయ్యాయని చెప్పాలి. ఇప్పటికైనా తల్లికి వందనం పథకానికి సంబంధించిన అధికారులు సమన్వయం చేసుకుని బాధితుని బిడ్డలకు డబ్బులు అందేవిధంగా చూడాలని అందరూ కాంక్షిస్తున్నారు.

# ఘనంగా మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ 76వ జయంతి వేడుకలు



**అగళి,జూలై 08 మనంన్యూస్:** మండల కేంద్రంలో గల బస్టాండ్ ఆవరణంలో మంగళవారం మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి వేడుకలను ఘనంగా జరుపుకొన్నారు. జయంతి వేడుక లను పురస్కరించుకొని మండల వైఎస్సార్ సీపీ నాయకులు ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తూ వైయస్సార్ అమర్ రహే అంటూ నినాదా లు చేస్తూ ఆయన ఆంధ్రప్రదేశ్ ప్రజల ఆరాధ్య దైవం అని కొనియాడారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వైకాపా రాష్ట్ర బీసీ సెల్ ఉపాధ్యక్షులు హలుకూరు కాంతరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల నాయకులు కేక్ కట్ చేసి సంబరాలతో టపాసులు పేల్చి వేడుకలను ఘనంగా జరుపుకు న్నారు.ఈ సందర్భంగా హల్కూరు కాంత రాజు మాట్లాడుతూ దివంగత నేత ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి రెండు పర్యాయాలు ముఖ్యమంత్రిగా పదవీ బాధ్యతలు స్వీకరించి అనేక సంక్షేమ పథకాలతో తెలుగు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి పోయార న్నారు.ఆయన సుధీర్ఘ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకుని ఎంతో మంది పేద ప్రజల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి అభిమానాన్ని చూరగొని పేద ప్రజల గుండె చప్పుడు అయ్యారని ఎందరో పేద ప్రజల జీవితా లలో వెలుగు నింపాడన్నారు. అనంతరం పలుకూరు కాంతరాజు మండల నాయకులతోసమావేశంఏర్పాటు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజర్ సెక్రెటరీ విజయకుమార్, మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్,మాజీ మండల కన్వీనర్ మహేంద్ర,మాజీ కురుబ కార్పొరేషన్ డైరెక్టర్ బిధురమ్మ చంద్రప్ప తనయుడు వినయ్, పంచాయతీ సర్పంచులు, లక్ష్మమ్మ హనుమంత్రాయప్ప, సరస్వతి వెంకటస్వామి, మంజుల నటరాజ్, శివకుమార్, ముద్దరాజు, రామకృష్ణప్ప,కృష్ణప్ప, ఎంపీటీసీలు విమల సదానందారాధ్య, మంజుల సతీష్, సీనియర్ నాయకులు, నాయకులు, వైయస్సార్ అభిమానులు,కార్యకర్తలు, తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# అంగన్వాడీ బాట... బాలల బంగారు భవితకు పూదోట



**కొత్తచెరువు, జూలై 8 మనం న్యూస్ :** అంగన్వాడీ బాట.. చిన్నారుల భవితకు పూదోటగా ఐసీడీఎస్ పీడీ శ్రీదేవి అన్నారు. పుట్టపర్తి ప్రాజెక్ట్ పరిధిలోని కొత్తచెరువులో మంగళవారం ఏర్పాటు చేసిన అంగన్వాడీ బాట మండల స్థాయి కార్యక్రమానికి పీడీ శ్రీదేవి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగాఆమెమాట్లాడుతూమూడేళ్లవయస్సునిండినపిల్లలను అంగన్వాడీ లోచేర్పించాలనితల్లిదండ్రులను కోరారు. అంగన్వాడీ కేంద్రాల్లో ఆటపాటలతో కూడినవిద్యలభిస్తుందనితెలిపారు.ఎటువంటి ఒత్తిడి లేని విద్య అంగన్వాడీల్లోనే సాధ్యమనిపేర్కొన్నారు.ఇంకాఅంగన్వాడీ కేంద్రాల్లో లభించే ఇతర సౌకర్యాలు, పౌష్టిక ఆహారం, ఇతర సేవల గురించి పీడీ వివరించారు. కార్యక్రమంలో సీడీపీఓ జయంతి, సూపర్ వైజర్లు భారతీ దేవి, కొండసాని రజిత, బ్లాక్ కోఆర్డినేటర్ లక్ష్మీ, మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు హాజరయ్యారు.

# నీటితొట్టెలో పడి ఇద్దరి మృతి

## మృతులు రాజస్థాన్ వాసులు

**కళ్యాణదుర్గం,జూలై 08,మనంన్యూస్ :** జీవనోపాధి కోసం పట్టణానికి వచ్చినరాజస్థాన్‌కి చెందిన ఇద్దరు యువకులు నీటి సంపులో పడి మృత్యువాత పడ్డారు. మంగళవారం మధ్యాహ్నం మండల పరిధిలో ని పాపంపల్లి లోని వెంకటేష్‌బాబువ్యవసాయతోటలోని నీటి సంపులో పడిన ఇద్దరు యువకులను గుర్తించిన స్థానిక రైతులు పోలీసులకు సమాచారం అందించారు. రాజస్థాన్ కు చెందిన జుట్టూ (22), భగత్ సింగ్ (25) మరొక యువకుడు కలిసి పాపం పల్లి సమీపంలోని వ్యవసాయ తోటకు వెళ్లారు. అక్కడ బొప్పాయి, మామిడి చెట్ల లోని కాయలను కోసుకొని తిన్నారు. చెట్టు నుంచి కాయలను వేరు చేసే సమయంలో చేతికి అయిన జీడి, పాలను కడుక్కోవడానికి నీటి సంపు దగ్గరికి వెళ్లారు. సంపుకు చుట్టూ టార్పాలిన్ పరిచారు. ఈత రాని యువకులు ఒకరి తర్వాత ఒకరు నీటి సంపులో దిగే సమయంలో ప్లాస్టిక్ టార్పాలిన్‌పైనడటంతో కాలు జారి ప్రమాదానికి గురయ్యారు. నీటి సంపులో పడిన జుట్టూ ను రక్షించేందుకు భగత్ సింగ్ సంపులోకి దిగాడు. ఇద్దరు ఊపిరాడక ఈత రాకపోవడంతో మృత్యువాత పడ్డారు. మరో యువకుడు కూడాఇద్దరినిరక్షించబోయినా ఫలితం లేకపోవడంతో డ్రిప్ పైపు సహాయంతో బయటపడినట్లు సమాచారం. ప్రాణాలతో బయటపడిన యువకుడు సమాచారం ఇవ్వడంతో తోట యజమాని రూరల్ పోలీసులకు సమాచారం చేరవేశారు. సీఐ , ఎస్ఐ లతోపాటు పోలీసు సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి మృతి చెందిన ఇద్దరు యువకులలో పోస్టుర్టం నిమిత్తం కళ్యాణదుర్గం ప్రభుత్వఆసుపత్రికి తరలించారు.కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.







# గోరంట్లలో ఘనంగా వైయస్సార్ జయంతి వేడుకలు



**గోరంట్ల జూలై 8 మనంన్యూస్ :** దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా వైఎస్సార్సీపీ ఘనంగా నిర్వహిస్తోంది. వైఎస్సార్ విగ్రహాలకు, పార్టీ కార్యాలయాల్లో చిత్రపటాలకు పార్టీ నేతలు నివాళులర్పించారు. మరపురాని మహానేతను స్మరించుకుంటూ.. రాష్ట్రవ్యాప్తంగా పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా జయంతి వేడుకలు నిర్వహిస్తున్నారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా గోరంట్ల మండలం వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆధ్వర్యంలో గుమ్మయ్య గారి పల్లి కూడలిలో ఉన్న డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు అనంతరం కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వైయస్సార్ ఒక వైద్యుడిగా తన ప్రయాణాన్ని ప్రారంభించారని, క్రింది స్థాయి నుండి అంచలంచెలుగా ఎదిగిన మహానేత ఆయనఅని,రెండు సార్లు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా ఎన్నికయ్యారని,. ఆయన అందరి లాంటి ముఖ్యమంత్రి కాదు. స్వయంగా ప్రజాబలం కలిగిన నాయకుడు. వైఎస్సార్ ప్రవేశపెట్టిన సంక్షేమ కార్యక్రమాలు వైఎస్సార్ అంటే నచ్చని ప్రభుత్వం వచ్చినా వాటిని పక్కన పెట్టలేకపోయారు. సుదీర్ఘమైన దూర దృష్టితో వైయస్సార్ సంక్షేమ పథకాలు అమలు చేశారని,పేదరికం వలన విద్య మధ్యలో ఆగకూడదని ఫీజు రియంబర్స్మెంట్ తీసుకొచ్చారని, పేదవాడు కూడా ఉన్నత హాస్పిటల్ వెళ్లి వైద్య సేవలు పొందాలని ఉద్దేశంతో ఆరోగ్యశ్రీ ప్రవేశపెట్టారని,కాంగ్రెస్ పార్టీ అధిష్టానం అంగీకరించకపోయినా రైతులకు ఉచిత విద్యుత్ అందించారని, నేడు ఎక్కడ రోడ్డు ప్రమాదం జరిగిన నిమిషాల వ్యవధిలో అంబులెన్స్ వస్తుందంటే అది వైయస్సార్ కృషి. ప్రజలకు ఏది అవసరమో అది గుర్తించి వాగ్దానం చేసి, అమలు చేసిన నాయకుడు వైయస్సార్..అని,ఒక సంతకం ఆటోగ్రాఫ్గా మారిందంటే అది వైయస్సార్ వలనేనని, వైయస్సార్ భౌతికంగా దూరమై మనకు దూరమైన ఆయన ప్రజల గుండెల్లో సజీవంగా బతికే ఉన్నారని, రాజశేఖర్ రెడ్డి మరణం లేని మహానేతఅని, రాజశేఖర్ రెడ్డి పుట్టింది ఆయన కుటుంబం కోసం కాదు, పేద బడుగు బలహీనవర్గాల కోసమని, 2029లో వైఎస్ జగనన్ను మళ్లీ ముఖ్యమంత్రిని చేసుకోవడం ద్వారానే వైఎస్సార్ పాలన సాధ్యమవుతుందని వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో మండల వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

# వైయస్ఆర్ కు ఘన నివాళి అర్పించిన చౌళూరు మధుమతి రెడ్డి

**హిందూపురం జులై 08 (మనం న్యూస్):** ప్రజానేత డా.వై యస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సంధర్భంగా వైస్సార్సీపీ రాష్ట్ర మహిళా విభాగ ప్రధాన కార్యదర్శి - నియోజకవర్గ నాయకురాలు చౌళూరు మధుమతి రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం మిట్టమీదపల్లి నందు వై. యస్. ఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు.అనంతరం వైస్సార్సీపీ కుటుంబ సభ్యులతో కలిసి కేక్ కట్ చేసి అన్నదానం కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా మధుమతి రెడ్డి మాట్లాడుతూ మరపురాని మహానేత మా అందరి పెద్దాయన డా వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి ప్రతి రాజకీయ నాయకుడికి ఆదర్శం పేదప్రజలకి అనేక పథకాల ద్వారా మంచి చేసి వారి గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న గోప్ప నాయకుడు అటువంటి నాయకుడి బిడ్డ వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి కూడా ప్రజల సంక్షేమ%శీ% కోసం అహర్నిశలు పని చేసారు. అనేక మార్పులు తీసుకుని వచ్చారని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ రత్నమ్మ, ఎంపీటీసీ కృష్ణ వేణి ,కృష్ణ రెడ్డి,మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు రంగనాథ్ గ,సర్పంచ్‌లునంజప్ప,సౌభాగ్యమ్మ,దేవరాజు,మాజీ సర్పంచ్ రాజు, బసవనపల్లి సుధాకర్ రెడ్డి,సుబ్బి రెడ్డి,ఓబుల్ రెడ్డి, సద్లపల్లి తిమ్మా రెడ్డి, సుధాకర్ రెడ్డి, బాబు రెడ్డి,అజయ్ రెడ్డి,నారాయణ రెడ్డి, గోపాల్ రెడ్డి,మండల కన్వీనర్ రాము, శ్రీరామ్ రెడ్డి,మల్లురు సుధాకర్ రెడ్డి, లోకేష్ రెడ్డి,రమేష్, బాలాజీ,తుమకుంట



చంద్ర, తిమ్మి రెడ్డి,చెలివెందుల రామకృష్ణ రెడ్డి, బాబుల్లి, మనేసముద్రం గిరి, శోముశేఖర్‌రెడ్డి,ప్రకాష్,సురేష్,జులప్ప,పెద్దసంఖ్యలోరాము అన్న అభిమానులు వైయస్ఆర్సిపినాయకులు కార్యకర్తలు పెద్దసంఖ్యలో యువకులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించాలంటూ : ఇంజనీరింగ్ కార్మికుల అర్ధనగ్న ప్రదర్శన

**అనంతపురం జులై 08 మనం న్యూస్ ప్రతినిధి :** మున్సిపల్ ఇంజనీరింగ్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న ఆందోళన భాగంగా మంగళవారం అనంతపురం నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట ఏర్పాటు చేసిన శిబిరంలో సిఐటియు ఆధ్వర్యంలో మునిసిపల్ ఇంజనీరింగ్ కార్మికులుఅర్ధనగ్న ప్రదర్శన జరిపారు. ఈ సందర్భంగా మునిసిపల్ కార్మికుల యూనియన్‌జిల్లా అధ్యక్షులు మల్లికార్జున మాట్లాడుతూ అనేక సంవత్సరాలుగా నగరపాలక సంస్థలను, మున్సిపాలిటీలను నమ్ముకొని పనిచేస్తున్న, వేలాది మంది ఇంజనీరింగ్ కార్మికులకు అన్యాయం జరుగుతోందన్నారు. పాలకులు మారుతున్నప్పటికీ తమ తలరాతలు మారడం లేదని కార్మికులు వాపోతున్నార న్నారు.. పెరుగుతున్న ధరలకు, అనుగుణంగా కార్మికుల వేతనాలు మాత్రం పెరగడం లేదన్నారు. తమతో వెట్టి చాకిరి చేయించు కుంటున్నారని కార్మి కులు ఆవేదన చెందుతున్నారన్నారు. ప్రభుత్వం విడుదల చేసిన 11వ పిఆర్సి ప్రకారం, కనీస బేసిక్ రు.20వేలు ఉందని, దాని ప్రకారం కూడా కార్మికులకు వేతనాలు ఇవ్వడం లేదన్నారు.జీవో నెంబర్ 36 ప్రకారం రు. 21,000, 24,500 వేతనం ఇవ్వాల్సి ఉన్నప్పటికీ, ఇవేవీ అమలు చేయకుండా కేవలం 15 వేల రూపాయలు ఇస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన



చెందారు. ఎంతోమంది రిటైర్డు అవుతున్నప్పటికీ చిల్లి గవ్వ కూడా ఇవ్వడం లేదన్నారు. తోటి కార్మికులు ఎంతోమంది చనిపోతున్న వారి కుటుంబాలకు ఉద్యోగాలు ఇవ్వకుండా, వారిని వీధుల పాలు చేస్తున్నారన్నారు. అత్యున్నత న్యాయ స్థానాలు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని తీర్పులు చెబుతున్న వాటినిఅమలుచేయడంలోపాలకులువిఫలంఅవుతున్నారన్నారు.తమ సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు పోరాడుతూనే ఉంటామని కార్మిక సంఘం నాయకులుతెలియజేశారు.కార్యక్రమంలోయూనియన్‌నగరఅధ్యక్ష, కార్య దర్శులు ఓబులపతి, మురళి, కోశాధికారి పోతలయ్య, నాయకులు శివన్న, సుబ్బిరెడ్డి, లక్ష్మి రవికిరణ్, మురళి, సలీం, దాదు, వన్నప్ప, పాల్గొన్నారు..

## మండలంలో ఉపాధిహామీ పథకం ద్వారా పండ్లతోటలు పెంపకానికి శ్రీకారం

ఏపీవో మంజునాథ్



**అగళి,జులై 8,మనంన్యూస్:** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం ద్వారా మంజూరైన ఉద్యానవన పండ్ల తోటలు పెంపకం పనులకు మండలంలోని రైతులు మంగళవారం శ్రీకారం చుట్టారు. ఇందులో భాగంగా హళ్ళికెరపంచాయతీహళ్ళికెరగ్రామరైతుస్కూల్‌కమిటీ చైర్మన్ మహాలింగప్ప, పొలంలో మంగళవారం స్థానిక సీనియర్ నాయకులు గురునాథ్ మండల బీసీ సెల్ అధ్యక్షుడు రాజగోపాల్, డీలర్ రామన్న,ఏపిఓ మంజునాథ్, టెక్నికల్ అసిస్టెంట్ లు రమేష్, దేవగిరి,తదితరులతో కలసి పూజా కార్యక్రమాలు నిర్వహించి పండ్ల తోటలు పెంపకంలో భాగంగా దానిమ్మ మొక్కలు పెట్టి నీరుపోసి మొక్కలు పెట్టేందుకు పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తున్న విషయం తెల్సిందేనన్నారు. ఏపీవో మంజునాథ్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం ద్వారా హార్టికల్చర్ వివిధ పండ్లతోటలు పెంపకానికి ప్రభుత్వం 5 ఎకరాల లోపు భూములు ఉన్న రైతులకు అవకాశం కల్పించిందని అన్నారు. ఈ పథకం చిన్న సన్న కారు రైతులకు ఎంతగానో దోహద పడుతుందని అన్నారు.కావున రైతులు ఇలాంటి సదావకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలపడాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్లు జగదీష్ మధుసూదన్ తదితరులు పాల్గొన్నారు.

## హిందూపురం కాంగ్రెస్ కార్యాలయంలో ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

**హిందూపురం జులై 08 (మనం న్యూస్)** : మన ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రము మాజీ ముఖ్యమంత్రి దివంగత డా.వైఎస్ రాజశేఖరరెడ్డి జయంతి వేడుకలు శ్రీ సత్య సాయి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం.యచ్. ఇనాయతుల్లా ఆధ్వర్యంలో మంగళవారం హిందూపురం కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా వైయస్ఆర్ 76వ జయంతి వేడుకలు జరుపుకొన్నారు. వైఎస్ఆర్ చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం కేక్ కటింగ్ చేసి మిఠాయిలు పంచుకున్నారు.వైయస్ ఆర్ అమరహే అంటూ నినాదాలు చేశారు.ఈ కార్యక్రమంలో హిందూపురం కాంగ్రెస్ పార్టీ కోఆర్డినేటర్ ఎం.ఈ.కిఫాయతుల్లా , కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితర పాల్గొన్నారు.



# సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

కార్మిక వర్గానికి సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ పిలుపు




**అనంతపురం క్రైమ్ జూన్ 8 మనం న్యూస్ :** కేంద్ర కార్మిక సంఘాల పిలుపులో భాగంగా దేశవ్యాప్తంగా జూలై 9వ తేదీన బుధవారం నాడు జరుగుతున్న సార్వత్రిక సమ్మెను అనంతపురం జిల్లాలోని యావత్ ప్రజానీకం బలపరచాలని, కార్మిక వర్గం పాల్గొనాలని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ నాగేంద్ర కుమార్ పిలుపునిచ్చారు. మంగళవారం గణే నాయక్ భవన్ నందు పత్రిక విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కేంద్రంలోని మోడీ ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చిందని దీని కారణంగా ఎన్నో త్యాగాలు చేసి, పోరాడి సాధించుకున్న కార్మిక చట్టాలు రద్దయి వాటి స్థానంలో కార్మిక వర్గానికి కీడు చేసే లేబర్ కోడ్‌లు ప్రవేశపెట్టబడ్డాయని ఎస్ నాగేంద్ర కుమార్ గుర్తు చేశారు.దీని కారణంగా కార్మిక వర్గం సంఘం పెట్టుకునే హక్కును, యజమానులతో బేరమాడే హక్కును కోల్పోతున్నారని ఇది దేశంలోని సంఘటిత, అసంఘటితరంగ కార్మికులపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తుందని అన్నారు. దేశంలోని కోట్లాదిమంది కార్మికులు వారికి మద్దతుగా రైతాంగం సమ్మెకు పిలుపునిచ్చాయని గ్రామీణ ప్రాంతాలతో సహా దేశంలోని అన్ని ప్రాంతాలలో సమ్మె ప్రభావం కనబడుతుందని ఈ సమ్మెకుమద్దతుగావామపక్షపార్టీలు,వివిధ రాజకీయ పక్షాలు కార్యక్రమాలకు పిలుపునిచ్చాయని తెలిపారు. రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం, మోడీ విధానాలను సమర్థిస్తూ ఎనిమిది గంటల పనిని రద్దుచేసి దాని స్థానంలో 10 గంటల పనిని ప్రవేశపెట్టిందని విమర్శించారు. వేతనాలు పెంచకపోగా పోటీపడి పని భారాన్ని పెంచడంలో అటు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, ఇటు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం అత్యుత్సాహాన్ని చూపుతున్నాయని అన్నారు. జిల్లాలోని సంఘటిత, అసంఘటిత రంగ కార్మికులు సమ్మెకు మద్దతుగా జూలై 9వ తేదీన అంటే రేపు ప్రదర్శనలు నిర్వహించాలని నిరసన తెలపాలని ఆయన విజ్ఞప్తి చేశారు. పారిశ్రామిక వాడల్లోని కార్మికులు, తాడిపత్రి బొమ్మనహాల్‌డి హిరేహాళ్ ప్రాంతంలోని కార్మికులు సమ్మెను జయప్రదం చేయాలని ఇప్పటికే జిల్లాలోని అన్ని పరిశ్రమలకు చట్టపరిధిలో సమ్మె నోటీసులు పంపామని తెలిపారు. పారిశ్రామిక కార్మికులతో పాటు, స్కీమ్ వర్కర్లైన అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్న భోజనం తదితరులతో పాటు కేంద్ర ప్రభుత్వ పరిధిలోని పోస్టల్, ఎల్ఐసి, బ్యాంకింగ్, ఫైనాన్స్ సెక్టార్లలో పనిచేస్తున్న ఉద్యోగులు సమ్మెలో పాల్గొంటారని, ఎలక్ట్రిసిటీ పర్మినెంట్ ఉద్యోగులు, కాంట్రాక్టు కార్మి కులు నిరసనలు తెలియజేస్తారని, తోపుడుబండ్ల వ్యాపారులు, ఆటోలు బిల్డింగ్ కార్మికులు, ఆసు పత్రులలో పని చేసే కార్మికులు, యూనివర్సిటీలు, మున్సిపాలిటీలు, పంచాయతీలు, వీఎవోలు, సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు, రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోని కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులు సమ్మెలో పెద్ద ఎత్తున పాల్గొంటారని తెలిపారు. సమ్మె కారణంగా రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు యంత్రాంగం ఆటంకాలు కల్పించవద్దని, బెదిరింపులకుదిగవద్దనిన్యాయమైనసమస్యల పరిష్కారంకోసంచేస్తున్నసమ్మె పట్ల సానుకూల వైఖరి అవలంబించాలనికోరారుఈసమావేశంలో సిఐటియుజిల్లాఅధ్యక్షురాలుఎంనాగమణి జిల్లా ఉపాధ్యక్షులుమన్నెలరామాంజనేయులు పాల్గొన్నారు.

## వైసిపి నేతలు మహిళలను టార్గెట్ చేస్తూ కించపరిచే వ్యాఖ్యలు చేయడం సరికాదు...

- మహిళలను గౌరవించే సంస్కృతిని వైసీపీ నేతలు అలవర్చుకోవాలి
- రాష్ట్ర మహిళలంతా వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి అండగా నిలుస్తాం
- టీడీపీ ఎమ్మెల్యేవేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డిపై వైసిపి మాజీ ఎమ్మెల్యే పసన్నకుమార్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండించిన పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి



**కొత్త చెరువు జూలై 8 మనం న్యూస్ :** నెల్లూరు జిల్లా కొవ్వూరు టిడిపి మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి పై వైసీపీ మాజీ ఎమ్మెల్యే నల్లపురెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలు సరి కాదని పుట్టపర్తి నియోజకవర్గం ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి తీవ్రంగా ఖండిస్తూ వైసిపి నేతలపై మండిపడ్డారు. మహిళలను లక్ష్యంగా చేస్తూ కొంత మంది వైసిపి నాయకులు అనుచిత వ్యాఖ్యలు చేయడం మంచిది కాదని ఎమ్మెల్యే హితవు పలికారు.ఈనెల10న పుట్టపర్తి నియోజక వర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పర్యటన సందర్భంగా కొత్తచెరువులో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రతి కుటుంబంలో మహిళలు ఉన్నారనే విషయాన్ని వైసిపి ముఖ్య నేతలు దృష్టిలో పెట్టుకోవాలని సూచించారు. ఎక్కడైతే మహిళలను గౌరవిస్తారో ఆ దేశం ,ఆ రాష్ట్రం ఆ కుటుంబం సుభిక్షంగా ఉంటుందని మన పూర్వికులు చెప్పిన అక్షర సత్యాలను వైసీపీ పెద్దలు గ్రహించాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి హితవు పలికారు. మహిళలంటే వైసిపి నాయకులకు ఎందుకంత చులకనగా కనబడుతున్నారో మాకు అర్థం కావడం లేదన్నారు. వైసీపీ అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నీ ఒకటే అడుగుతున్నాం. ప్రతి ఇంట్లో ఒక భార్య, అమ్మ ,చెల్లి ,కూతురు ,అడ బిడ్డలు ఉంటారనే విషయాన్ని వైసిపి అధినాయకత్వం గుర్తుపెట్టుకోవాలని సూచిస్తున్నాం. ఏ మహిళల గురించైనా మాట్లాడేటప్పుడు వారిని కుటుంబంలో ఒక మహిళగా గుర్తుపెట్టుకొని మసులుకుంటారనే విషయాన్ని వైసీపీ నాయకులకు ఆ పార్టీ అధినేత జగన్మోహన్ రెడ్డి ఇప్పటికైనా హితబోధ చేస్తారని భావిస్తున్నామని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ఆ పార్టీ నేతలకు హితవు పలికారు. నెల్లూరు జిల్లా కొవ్వూరు టిడిపి మహిళా ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంత్ రెడ్డికి టిడిపి ఎమ్మెల్యేలతో పాటు రాష్ట్ర మహిళలందరూ అండగా ఉంటామని ఎమ్మెల్యే సింధూర రెడ్డి పేర్కొన్నారు. మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి మాట్లాడుతూ మహిళలంటే వైసిపి నేతలకు పడదని అన్నారు. ముఖ్యంగా వైసిపి అధినేత మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన తల్లి విజయమ్మను ,చెల్లెలు షర్మిలమ్మను, సొంత బాబాయి కూతురైన సునితాను కన్నతల్లిని సొంత ఆడబిడ్డలను అని చూడకుండా ఎంతో హీనాతి హీనంగా మహి ళలలు అని చూడకుండా స్వంత ఇంటి నుంచి వెళ్లగొట్టిన మహా ప్రబుద్ధుడు జగన్మోహన్‌రెడ్డి అని పేర్కొన్నారు. జగన్ పాలనలో ఎంతోమంది మహిళలను ప్రజలను అనేక రకాలుగా హింసిం చారని గుర్తు చేశారు. దీంతో 2024 ఎన్నికల్లో వైసీపీ పార్టీకి, ఆ పార్టీ అధినేత జగన్ మోహన్ రెడ్డికి దేవుడు తగిన శాస్తి చేసి కేవలం 11 సీట్లకు పరిమితం చేశాడని తెలిపారు. ఎప్పటికైనావైసీపీనాయకులుమహిళలను గౌరవించే సంస్కృతిని అలవాటు చేసుకోవాలని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి హితవు పలికారు.

# ప్రజలకిచ్చిన ఇంటి స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారు

– కచ్చితంగా దీన్ని అడ్డుకుంటాం.. అర్హులకు న్యాయం చేస్తాం – సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ధర్మవరం టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్



**ధర్మవరం జులై 08 మనంన్యూస్ :** ఇళ్లు లేని నిరుపేదలకు ఇచ్చిన స్థలాలతో కొందరు వ్యక్తులు రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్చార్జి పరిటాల శ్రీరామ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో భాగంగా మంగళవారం సాయంత్రం ఆయన ధర్మవరంలోని పలు కాలనీల్లో పర్యటించారు. ధర్మవరం పట్టణంలోని 21, 22వ వార్డుల్లో ఆయన పర్యటించారు. ఎల్పీ సర్కిల్ లోని అన్న క్యాంటీన్ వద్ద నుంచి సిద్దయ్యగుట్ట, సాయి నగర్‌లలో ఇంటింటికి వెళుతూ ఏడాది కాలంలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను వివరించారు. చాలా చోట్ల ప్రజలు ప్రభుత్వ పనితీరుపై హర్షం వ్యక్తం చేశారు. అదే సమయంలో కొన్ని సమస్యలు కూడా శ్రీరామ్ దృష్టికి తీసుకొచ్చారు. డ్రైనేజీలు, రోడ్లు, ఇళ్ల స్థలాల గురించి ఆయనకు విజ్ఞప్తులు చేశారు. స్థానికంగా ఉన్న సచివాలయ సిబ్బందిని కూడా ఈ కార్యక్రమంలో భాగస్వామ్యం చేసి ప్రజల సమస్యలు పరిష్కారం చేసే విధంగా శ్రీరామ్ చొరవ చూపారు. కొన్ని సమస్యలకు ఎక్కడికక్కడే పరిష్కారం చూపారు మరికొన్నింటిని నిర్దేశిత సమయంలోపు పరిష్కరించే విధంగా చూడాలని సచివాలయ సిబ్బందికి సూచించారు. గత ప్రభుత్వంలో ఇచ్చిన ఇంటి స్థలాల్లో చాలామంది అనర్హులకు దక్కాయని కొందరు ఫిర్యాదు చేశారు. అదే సమయంలో పేదల ఇంటి స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారన్నారు. దీనిపై శ్రీరామ్ మాట్లాడుతూ పేదలకు ఇచ్చిన స్థలాలతో ఇలా రియల్ ఎస్టేట్ వ్యాపారం చేయడం సరైంది కాదన్నారు. గత ప్రభుత్వంలో చాలామంది అనర్హులు ఇళ్ల పట్టాలు తీసుకున్నారన్నారు. అలాగే పేదలకు ఎక్కడ స్థలం ఇచ్చారో చెప్పక పోవడం వల్ల వారు ఇళ్లు నిర్మించుకోలేక పోయారన్నారు. ప్రస్తుతం ఆ స్థలాలతో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తున్నారని ఆయన అన్నారు. దీనిని వెంటనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇంటి స్థలంతో పాటు ఇల్లు నిర్మించే ఇచ్చే బాధ్యత తమ ప్రభుత్వం తీసుకుం టుందన్నారు. తాము ఏడాది పాలన గురించి ప్రజలకు వివరించడమే కాకుండా.. వారిని నేరుగా కలుసుకునే అవకాశం ఈ కార్యక్రమం ద్వారా వచ్చిందన్నారు. ప్రజలు చెప్పిన సమస్యలు కూడా పరిష్కరించేలా చూస్తున్నామని శ్రీరామ్ స్పష్టం చేశారు.